ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, డిసెంబరు 04, 2008

ఆరవ సమావేశము, సంపుటము VII, నంబరు 4

సర్వధారి నామ సంవత్సర మార్గశిర శు. 6.

**THURSDAY, THE 4th DECEMBER, 2008**

**SIXTH SESSION, VOLUME VII, NO.4**

**13 AGRAHAYAN, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## గురువారం, డిసెంబరు 04, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :

2. ప్రకటన :

విషయం: తేదీ 3.12.2008 న అంధ్రప్రదేశ్ శాసనసభచే ఆమోదించబడిన బిల్లులు, వాటి సవరణల గురించి.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

4. సభాసమక్షంలో ఉంచిన పత్రములు :

5. ప్రకటనలు :

విషయం: i) కార్మిక శాఖమంత్రి కార్యక్రమ ప్రదానము గురించి.

ii) 3.12.2008 న జరిగిన కొందరు గౌరవ సభ్యుల అరెస్టు మరియు విడుదల గురించి.

6. ప్రత్యేక ప్రస్తావనలు :

7. అర్జీల సమర్పణ :

8. కమిటీ నివేదిక సమర్పణ :

9. ప్రభుత్వ బిల్లులు :

విషయం: i) 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య బాధ్యత బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా.)

ii) 2008, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా.)

10. అనధికార కార్యక్రమం :

11. లఘు చర్చ :

విషయం: విద్యార్థులకు ఉపకారవేతనాల బట్వాడా, ఫీజు, మెస్‌చార్జీల మారు చెల్లింపు గురించి.

(కొనసాగింపు)

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్**
**గురువారం, డిసెంబర్ 04, 2008**

**ఆరవ సమావేశపు నాలుగవ రోజు**
* * *
(సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమైనది, గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**సభా కార్యక్రమము**

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా, సంతోష్‌నగర్‌లో పోలీసుల మీద జరిగిన కాల్పుల మీద ఒక అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం. లా అండ్ ఆర్డర్ బ్రేక్ అవుతోంది, కొద్దిగా ఆలోచన చేయమని, చర్చ చేద్దామని మీకు అప్లై చేస్తున్నాం. హైదరాబాదులో జరిగిన మక్కా మసీదు, లుంబినీ పార్కు, గోకుల్ ఛాట్ ఘటనలు జరిగినందువలన మరింత జాగ్రత్తగా ప్రభుత్వం ఉండవలసింది పోయి, పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి కాల్పులకు గురికావడం జరిగింది, ఎవర్నీ పట్టుకోలేకపోయారు, పోలీసులు విఫలం అయినట్లే కదండి?

MR.CHAIRMAN:- Tomorrow we are taking it up. Now I am to announce to the House..................

**ప్రకటన**
**తేది 3.12.2008 న ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన బిల్లులు, వాటికి సవరణల గురించి**

I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 3rd of December, 2008.

1. The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 (L.A. Bill No. 33 of 2008).

2. The Andhra Pradesh Farmer's Management of Irrigation Systems (Amendment) Bill, 2008 (L.A. Bill No. 32 of 2008).

The above Bills will be taken up today and the Amendments to the above BIlls will be received before 11.20 A.M. today.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు**

**రంపచోడవరం ఐ.టి.డి..ఏ. లోని విద్యా సంస్థలలో సౌకర్యాలు**

ప్రశ్న నెం . 31(2162)

శ్రీ కచ్చా జార్జి విక్టర్
శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ ) రంపచోడవరం, ఐ.టి.డి.ఏ.లోని విద్యా సంస్థలో సదుపాయాలు తగినంతగా లేని విషయం వాస్తవమేనా ;

ఆ ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి ;

సి ) రంపచోడవరం, ఐ.టి.డి.ఏ ద్వారా గిరిజన విద్యార్థులకు అన్ని రకాల విద్యాభ్యాసానికి మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ యివ్వడం లేదన్న విషయం వాస్తవమేనా ;

డి ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.యస్. రెడ్యా నాయక్)

అ ) లేదండీ

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ ) లేదండీ

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ కచ్చా జార్జి విక్టర్ః అధ్యక్షా, మంత్రిగారు లేదండి, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండి అని చెప్పారు. ఇది సత్యదూరం. ఇప్పుడు దీంట్లో నేను స్టాటస్టిక్స్ ఇవ్వబోతున్నాను. దీని ప్రకారం చెప్పమనండి, సత్యదూరం అని అంటే చూద్దాం. ఎ.పి రెసిడెన్షియల్ స్కూల్ రంపచోడవరంలో 800 మంది విద్యార్థులు ఉన్నారు. మూడే బోర్లు ఉన్నాయి. నీళ్లు సరిపోవడం లేదు. బోర్లు వేయమంటే బోర్లు రిపేర్ చేయడానికి మా దగ్గర ఆరు వందలే ఉన్నాయి అంతకంటే ఎక్కువ డబ్బులు లేవు అని పి.ఓ గారు చెబుతున్నారు. ఇప్పుడు నేను చెప్పేవన్ని కూడా దాదాపుగా మండల్ హెడ్‌క్వార్టర్స్. 790 మంది విద్యార్థులు ఉన్న దగ్గర ఒకే బోర్ ఉన్నది. అలాగే గొడ్లంగి హైస్కూల్‌లో అసలు బోరే లేదు. ఎక్కడో చలములకు వెళ్లి అక్కడి నుంచి నీరు తెచ్చుకుని వాళ్లు వాడుకునే పరిస్థితి ఉన్నది. ఇవి ఉదాహరణలకు మాత్రమే నేను చెబుతున్నాను. ఇంకొకటేమిటంటే సత్యసాయి ప్లాన్ వాళ్లు మండల్ హెడ్‌క్వార్టర్స్‌లో అన్నింటిలో మంచి నీళ్లు ఇస్తామని అన్నారు. కాని మనకు అక్కడ ట్యాంకులు కట్టుకునే పరిస్థితి లేదు. ఇప్పటి వరకు రెండు సంవత్సరాలైనా ట్యాంకర్లు కట్టలేదు, నీళ్లు నిలువ ఉండటం లేదు. మంచి వాటర్ వచ్చేది. రంపచోడవరం ఏజెన్సీలో జరుగుతున్న మరణాలన్ని కూడా మంచి నీళ్లు సక్రమంగా లేక రక్తహీనతతో జరుగుతున్నవనేది వాస్తవమైన విషయం. కాని ఇప్పటి వరకు మంచి నీళ్లు గురించి శ్రద్ధ పెట్టే పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. ఇకపోతే మెనూ దగ్గరికి రాబోయే సరికి గతంలో బియ్యం అయిదు వందల గ్రాములు ఇచ్చేవారు. ఇప్పుడు దాన్ని నాలుగు వందల ఇరవై అయిదు గ్రాములకు తగ్గించారు. పప్పు ముప్పై గ్రాములు ఇచ్చేవారు. ఇప్పుడు దాన్ని ఇరవై గ్రాములకు తగ్గించారు. ఏజెన్సీలలో ఉండే ప్రజలు జనరల్‌గా ఉండే ప్రజల కంటే కాస్త ఎక్కువ ఆహారం తీసుకునే అవకాశాలు ఉంటాయి మరి ఎలా సరిపోతుంది అధ్యక్షా? ఇకపోతే బిల్డింగ్స్ లేనివి చాలా ఉన్నాయి. మీకు లెక్కలు కావాలంటే మొత్తం ఐ.టి.డి.ఏ లో 1195 టాయిలెట్స్ ఉన్నాయి. అందులో పని చేసేది 695 మాత్రమే. కిటికీలు లేనివి, తలుపులు లేనివి 175 ఉన్నాయి. ట్యాప్స్ లేనివి 594 ఉన్నాయి.

MR.CHAIRMAN:- You are giving the reply. You come with the supplementary. What do you want to elicit from the Minister?

శ్రీ కచ్చా జార్జి విక్టర్ : రిప్లై కాదు సార్ నేను వాస్తవ పరిస్థితులు చెబుతున్నాను. నేను మంత్రి గారిని ఏం కోరుతున్నానంటే వీటిని ఫుల్‌ఫిల్ చేయడానికి అదనపు కేటాయింపులు ఏమైనా చేస్తారా? ఎప్పటిలోగా వీటిని ఫుల్‌ఫిల్ చేసి పిల్లలకు అందుబాటులోకి తీసుకువస్తారు?

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు: అధ్యక్షా, జి.ఓ.నెం. 90, 276 ప్రకారం గిరిజన విద్యార్థుల ఫీజులు రీయింబర్స్‌మెంట్ చేయాల్సిన బాధ్యత కూడా ఆ శాఖ మీద ఉంది. కాని ఐ.టి.డి.ఎ ఉన్న ప్రాంతాలలో కూడా విద్యార్థుల ఫీజులను డబ్బు లేదనే పేరుతో పూర్తిగా రీయింబర్స్ చేయడం లేదు. అలాగే ఆ ప్రాంతంలో ఉన్న కొంత మంది గిరిజన విద్యార్థులను కార్పోరేట్ కళాశాలల్లో చేర్పించారు. వారి ఫీజులు కూడా పూర్తిగా రీయింబర్స్‌మెంట్ చేయకపోవడం వల్ల ఆ విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్న మాట వాస్తవం. ఈ విషయం మీద మంత్రిగారు గిరిజన విద్యార్థులకు సంబంధించిన ఫీజులు రీయింబర్స్ చేస్తున్నారా లేదా ఖచ్చితంగా చెప్పాలని కోరుతున్నాను. అలాగే గుంటూరు జిల్లాలో ట్రైబల్ వెల్‌ఫేర్ స్కూలు నాగార్జునసాగర్ ఒకచోట మాత్రమే ఉంది, అక్కడ నాలుగు వందల మంది చెంచుల పిల్లలు చదువుతున్నారు. అక్కడ కూడా తగిన మౌలిక వసతులు లేవు, ఈ విషయాలను కూడా మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు విక్టర్ గారు చెప్పిన విషయం వాస్తవం కాదు. నా దగ్గర డీటైల్డ్‌గా వివరాలు ఉన్నాయి. మీరు స్పెసిఫిక్‌గా ఏదో ఒక స్కూల్ తీసుకుని ఇన్‌ఫర్‌మేషన్ అడిగితే దానికి కూడా నేను సమాధానం చెబుతాను. మొత్తం రంపచోడవరం ఐ.టి.డి.ఏ. లో తొంబై విద్యా సంస్థలు ఉన్నాయి. అందులో 18,000 మంది పిల్లలు చదువుకుంటున్నారు. తొంబై విద్యా సంస్థలకు ఎనభై ఎనిమిదికి గవర్నమెంటు అకామడేషన్ ఉంది, భవనాలు ఉన్నాయి, రూమ్స్ మొదలైనవి అన్నీ ఉన్నాయి. ఒక్క రెండింటికి మాత్రం లేదు. ఒకటి కాకినాడలో సైట్ ప్రాబ్లమ్ వల్ల మేము మంజూరు ఇవ్వలేకపోయాము. అదే విధంగా గంగవరంలో కూడా లేదు. ఈ రెండూ తప్ప మిగతా ఎనభై ఎనిమిదికి కూడా గవర్నమెంటు బిల్డింగ్స్ ఉన్నాయి. తర్వాత మంచి నీటి గురించి చెప్పారు. మొత్తం తొంబై ఇన్‌స్టిట్యూషన్స్ ఉంటే 155 బోర్లు పని చేస్తున్నాయి. ఆ స్కూల్లో మూడు బోర్లు ఉన్నాయని వారే చెప్పారు.

ఉ. 10.10

ఆ విధంగా చూసినా వారు చెప్పిన సంఖ్యకు అది సరిపోతుంది. అయినా ఎక్కడన్న ఇబ్బందులు వుండి, బోర్లు తప్పని పరిస్థితుల్లో వేయాల్సి వస్తే, బోర్లు వేయడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం, ఇబ్బంది లేదు. అదే విధంగా ఇంకో 38 బోర్లు వేయడానికిగానూ నిధులు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే పనులు మొదలుపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని నేను మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇవే కాకుండా కొన్ని రెసిడెన్షియల్ స్కూల్స్‌కు వాటర్ స్కీమ్స్ వున్నాయి. మంచి నీటి కొళాయిలు వున్నాయి. వాటిని ఎక్కడ అవసరమో అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. అదే కాకుండా ట్రైబల్ విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంటు విషయమై సభ్యులు, శ్రీ కె.యస్. లక్ష్మణరావు గారు ప్రస్తావించారు, దానికి సమాధానంగా అసలు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ కల్పించే ప్రక్రియ లేనేలేదు. డిపార్టుమెంటు ద్వారా మెయింటెనెన్స్ గానీ, ఫీజులు గాని అన్నీ విద్యార్థులకు ఒకేసారి కల్పిస్తాం. నాకు తెలిసినంత వరకు రాష్ట్రంలో ఎక్కడ గానీ, లేకపోతే మీ రంపచోడవరం నందు గానీ ఏ ఒక్క విద్యార్థికికూడా ప్రభుత్వం ఫీజు ఇవ్వలేదనే మాట లేదు. వివరాలు కావాలంటే నేను చెప్పడానికి సిద్ధంగా వున్నాను. రంపచోడవరంలో ఎనిమిది, తొమ్మిదవ తరగతులు చదివే విద్యార్థులకు మొత్తం 4,236 మందికి ఇప్పటి వరకూ రూ.2.48 కోట్ల వరకు మరియు ట్యూషన్ ఫీజు రీ ఎంబర్స్‌మెంటు నిమిత్తం రూ.1.34 కోట్లు ఇచ్చాం. ఆన్‌లైన్ కూడా అక్కడ చేయడం జరిగింది. దాదాపు అక్కడ ఇస్తున్నారు. ఏవైనా లోపాలు డిస్‌పర్స్‌మెంట్ చేయడంలో కొంత ఆలస్యం వుండొచ్చు కానీ అక్కడ డబ్బులు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్రంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో విద్యార్థులకు సంబంధించి నిధుల కొరత లేదు. అదే విధంగా రాష్ట్రంలో మొత్తం మనకు మార్చి 31 వరకు రెన్యువల్స్ గానీ లేకపోతే ఫ్రెషర్స్‌కు గానీ కావాల్సిన బడ్జెట్ మొత్తం రూ.112.00 కోట్లు. ఇప్పటికే ప్రభుత్వం రూ.63.00కోట్లు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు కేటాయించడం జరిగింది. అదే విధంగా కేటాయించిన మొత్తంలో ఇప్పటికే రూ.48.00 కోట్లు విద్యార్థులందరికి పంచడం కూడా జరిగింది. ఈ సంవత్సరం ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టాం కాబట్టి అందులో వచ్చే ఇంప్లికేషన్స్ ముందుగా ఐడియా లేదు కాబట్టి వాటిని ఆన్‌లైన్ చేయడం వలన సర్వర్స్ అన్నీ

పనిచేయకపోవడం మూలాన కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. అంతేకాకుండా ప్రెషర్ విద్యార్థులకు సంబంధించి రాష్ట్రంలో మొత్తం 86,000 మంది విద్యార్థులకు సంబంధించిన టోటల్ వివరాలను కూడా ఆన్‌లైన్ చేసి వారికి స్కాలర్‌షిప్పు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే క్రొత్తగా వచ్చిన ప్రెషర్స్ విషయంలో సుమారు 4,000 మంది విద్యార్థులకు పైగా స్కాలర్‌షిప్పు పంపిణీ చేయడం జరిగింది. రెన్యువల్స్‌కు సంబంధించి దాదాపుగా అందరికి ఇవ్వడం జరిగిందని నేను ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంకా సభ్యులు చెప్పినట్టుగా భవననిర్మాణం విషయంలో గాని, ఇంకా ఇతర విషయాలపై ఏమైనా లిఖిత పూర్వకంగా వ్రాసినట్లైతే, ప్రభుత్వం తరుపున తప్పక పరిశీలించి చర్య తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను. భవన నిర్మాణంలోగానీ, కాంపౌండ్ వాల్ నిర్మాణంలో గానీ, టెండర్లు పిలిస్తే, స్పందించడంలో ఆలస్యం జరిగితే వెంటనే ప్రయత్నం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వరకు రాష్ట్రంలో ఎక్కడైనా భవన నిర్మాణంలో గానీ, ఇంకా ఏ ఇతర విషయాల్లో గానీ ఎక్కడ వెనుకంజవేసే ప్రసక్తే లేదు. నిధుల కొరత కూడా శాఖలో లేదు. తప్పనిసరిగా నిధులు అడిగినవెంటనే ఇవ్వడం జరుగుతుంది. సభ్యులు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లల్లో బాత్రూమ్స్ విషయం ప్రస్తావించారు. ఒక్క రంపచోడవరం వరకే ప్రభుత్వం 308 బాత్రూమ్స్, 284 టాయ్‌లెట్స్‌కు, ఇంతకు ముందు వున్న వాటికి అదనంగా నిర్మించే నిమిత్తమై ఇప్పటికే రూ. 1.61 కోట్లను సంక్షేమబాటలో నిధులు విడుదల చేయడమైనది. ఇప్పటికే పనులు చేపట్టడం జరుగుతోంది. డిసెంబర్ మాసాంతానికి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం కూడా జరిగింది. రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రాజెక్టు ఆఫీసర్లు కానివ్వండి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు కానివ్వండి వారిని హైదరాబాదుకు పిలిపించి వారితో రివ్యూ మీటింగ్ పెట్టి, వాళ్లకు టార్గెట్ పెట్టి, నెలకు ఖర్చు చేసే నిమిత్తం కూడా వారిని ఆదేశించడమే గాక, నేను స్వయంగా దాదాపు రాష్ట్రంలో వున్న అన్ని ఐ.టి.డి.ఏ.లను పర్యవేక్షించి అక్కడ విద్య మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాల మీద రివ్యూ చేస్తున్నాను. విద్య విషయంలో టీచర్స్ మంచి ఫలితాలు ఇవ్వకుంటే, లేకపోతే నిధులు సక్రమంగా నిర్వహించకపోయినట్లైతే వారికి ఇంక్రిమెంట్లు కట్ చేసే కార్యక్రమం గానీ, ఇంకా ఎక్కువ తప్పులు చేసిన అధికారులను విధుల నుండి తొలగించే కార్యక్రమం గానీ జరుగుతున్నది. ఆ విధంగా ప్రతి విషయంలో అధికారులపై ఒక బాధ్యతను వుంచి, ప్రభుత్వం కార్యక్రమాలను చేస్తుంది. అంతేగాకుండా సంక్షేమ బాటలో భాగంగా ఒక్క ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లోనే రూ.55.00 కోట్ల ను బాత్రూమ్‌లు, టాయ్‌లెట్స్ నిర్మాణానికి గానీ, ఎలక్ట్రిఫికేషన్ విషయంలో గానీ మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా రంపచోడవరంకు మాత్రమే రూ.1.60 కోట్లు ఇచ్చాం. భద్రాచలం లాంటి ఐ.టి.డి.ఏ.లకు రూ. 11.50 కోట్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఆదిలాబాద్ జిల్లాకు సుమారు రూ.13.00 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించిన భవన నిర్మాణానికే రూ. 200.00 కోట్లు ఇవ్వడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూల్స్ భవనాలకుగానీ, హాస్టల్స్ భవనాలకు గానీ, ఇంటర్మీడియట్ కళాశాల భవనాలకు గానీ, డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి గాని అన్నింటికి నిధులు ఇవ్వడం జరిగిందని నేను ఈ సందర్భంగా మీద్వారా సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. కానీ కొన్ని చోట్ల కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రాకపోవడం వల్ల నిర్మాణ కార్యక్రమం ఆలస్యమవుతుంది తప్ప వేరే ఎటువంటి ఇబ్బందులు ప్రభుత్వానికి లేవనే విషయాన్ని నేను మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, నేను, మంత్రిగారు ఒకే జిల్లా, వరంగల్‌కు చెందిన వాళ్లమే. ప్రతి రోజు వారు చూస్తూనే వున్నారు. వారు స్పెసిఫిక్‌గా అడుగుతున్నారు కాబట్టి నేను చెప్పదలచాను. వరంగల్ జిల్లాలోని ములుగు దగ్గర ఏర్పాటు చేసిన ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను నేను సందర్శించాను, వారు కూడా సందర్శించడం జరిగింది. ఆ యొక్క ములుగు యస్.టి. స్కూల్ విద్యార్థులు మంచి నీటి కొరకు స్కూల్ నుండి రెండు మైళ్లు పోయి వారే స్వయంగా తెచ్చుకుంటున్న పరిస్థితిని చూడడం జరిగింది. దీన్ని నేను ఒక స్పెసిఫిక్ ఉదాహరణగా చూపించాను. వర్షా కాలంలో బావిలోని నీటితో వరద నీరు కలిసి పోవడం వల్ల ఎన్నో స్కూల్స్, కాలేజీల యొక్క నీరు అపరిశుభ్రంగా మారి కలుషితమైపోతున్నాయి. దీన్ని కూడా నేను మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాను. కనీసం ప్రభుత్వం ఇప్పటి నుండైనా నివారణ చర్యలకు ఉపక్రమిస్తే, వచ్చే వర్షా కాలంలోపల

విద్యార్థులకు మంచి నీటి విషయంలో ఇబ్బందులు తొలుగుతాయి. దీనిపై ప్రభుత్వం నివారణ చర్యలు ఏమైనా చేపట్టుటకు వీలుందా అని నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి సమాధానానికి మేము ఇప్పుడు అడ్డు చెప్పి సభా సమయాన్ని వృథా చేయదలచుకోలేదు. కొంత మంది సభ్యులం కలిసి రంపచోడవరం సందర్శిద్దాం. మీరు గాని, మీ అధికారులు గానీ ఒక తేదీని నిర్ణయించండి. సందర్శించి వచ్చిన తరువాత దానిపై మాట్లాడుకుంటే బాగుంటుందని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని సోమశిల నందు వున్నటువంటి గురుకుల పాఠశాలకు సంబంధించి భవన నిర్మాణానికి గాను ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరిగింది. కేవలం స్థలం దొరకలేదనే కారణాన నిర్మాణపు పనులు జరగడం లేదు.

MR. CHAIRMAN: Sri V.Balasubrahmanyam Garu, the Question pertaines to Rampa Chodavaram School not Somasila Gurukula Patasala. Don't club it. The Hon'ble Minister for Tribal Welfare has agreed to visit it along with you. Please sit down. Please co operative with me. Next Question by Mr. B.Kamalaker Rao Garu.

## సహకార రుణాల తిరిగి చెల్లింపులో ప్రోత్సాహకం

ప్రశ్న నెం.32 (2144) శ్రీ బి.కమలాకర్ రావు.

గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని సహకార సంఘాలకు తమ రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించిన వారికి రూ.5,000/-ల ప్రోత్సాహకాన్ని చెల్లించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి;

ఇ) ఈ ప్రోత్సాహక పథకం క్రింద ప్రయోజనం చేకూరే వ్యక్తుల సంఖ్య ఎంత?
సహకార శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్).

అ ) అవునండి.

ఆ ) 2004, ఖరీఫ్ నుండి పంట రుణాలను తీసుకొని, 29-2-2008 కి ముందు తిరిగి చెల్లించి, కేంద్ర ప్రభుత్వ 2008, వ్యవసాయ రుణ మాఫీ, రుణ సహాయ పథకం క్రింద ప్రయోజనాన్ని పొందని ఒక్కో రైతుకు బ్యాంకుకు వాస్తవంగా తిరిగి చెల్లించిన మొత్తం లేదా రూ. 5000/- లు (ఐదు వేల రూపాయలు మాత్రమే ) ఈ రెండింటిలో ఏది తక్కువ అయితే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి 3-11-2008 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్. నెం. 291 ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది.

ఇ ) సహకార సంఘాలకు చెందిన 15,15,561 మంది రైతుల సభ్యులకు రూ. 713,29,46,871/- ల మేరకు ప్రయోజనం చేకూరుతుందని ఆశించడమయింది.

శ్రీ బి.కమలాకర్ రావు : అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.ఎం.ఎస్. నెం. 291, తేది : 3.11.2008 కు సంబంధించి క్లారిఫికేషన్ అవసరముందని చెప్పి ప్రభుత్వానికి కమర్షియల్ బ్యాంకులు తెలిపినవా? తరువాత ప్రభుత్వానికి క్లారిఫికేషన్కై కమర్షియల్ బ్యాంకులనుండి వచ్చిన ప్రతిపాదనపై ప్రభుత్వం క్లారిఫికేషన్ ఏమైనా ఇచ్చిందా. ఆ విధంగా జరిగిన తరువాత, కమర్షియల్ బ్యాంకుల ద్వారా ప్రభుత్వం అనుకున్న మొత్తాలు వచ్చాయా అనేది ఒకటి. రెండవది ఏమిటంటే ప్రభుత్వం నవంబర్ నెల 19 వ తేదీ నుండి మాసాంతం వరకు మండల వారిగా సదస్సులు నిర్వహించి రైతులకు ఋణాల మాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సంకల్పించింది. నవంబర్ 30 వ తేదీ ఆ ఋణ మాఫీ పథకం ద్వారా ఎంత మంది రైతులు రాష్ట్రంలో లబ్ధి పొందారు, ఇంకా ఆ మాఫీ పథకంలో లబ్ధి పొందక మిగిలిన వారు ఎవరన్నా వున్నారా, మిగిలిన వారి కోసం ఇంకా ఏమైనా తేదీని పొడిగించారా. ఇంకా ఎంత కాలం లోపల ఈ ఋణ మాఫీ కార్యక్రమం పూర్తవుతుందో తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్, మీ సప్లిమెంటరీ ఏమిటో తెలియజేయండి.

ఉ. 10.20

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, సహకార సంఘాలలో అప్పులు చెల్లించిన రైతులను ప్రభుత్వం రూ. 5,000/-లు ఇస్తుందనే నిర్ణయాన్ని ప్రకటించినందుకు నా సంతోషాన్ని వెలిబుచ్చుతున్నాను. కానీ గ్రామాలలో సహకార సంఘాలలో అప్పులు తీసుకున్న రైతులు వాస్తవానికి వాళ్లు తీర్చలేకపోయినా, అధికారులు, అక్కడ ఉన్నటువంటి ఆప్కాబ్ నాయకులు బుక్ ఎడ్జస్ట్‌మెంట్లు చేసి, వాళ్ళ చేత సుమారు 360 కోట్లు కట్టించివేయడం జరిగింది అధ్యక్షా. దీనివలన సహకార సంఘాలలో అప్పులు తీసుకున్నటువంటి రైతులు ఈ రాష్ట్రం మొత్తం మీద మూడువందల అరవై ఐదు కోట్లు నష్టపోయారు. ఆ విషయం మరి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, అలా నష్టపోయిన రైతులకి సహకార శాఖ అధికారులే తప్పు చేశారు కాబట్టి వాళ్ళు ఏమైనా ఆ కాంపన్‌సేషన్ని పెంచే అవకాశం ఉందా అని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ రైతుల రుణ మాఫీకి సంబంధించిన విషయంలో మాఫీ జరగడం మంచిది, కనీస మద్దతు ధర పెరిగింది కాబట్టి, ఉదాహరణకి మా నల్లగొండ జిల్లా గొల్లగూడెంలో ఒక సొసైటీ ఉంది, అక్కడ 5 కోట్ల 66 లక్షల రూపాయలు మాఫీ అయినాయి. కానీ మళ్ళీ గవర్నమెంట్ ద్వారా వచ్చిన డబ్బులు కేవలం ఐదు లక్షలే. అంటే రైతులకి మళ్ళీ అప్పులు చేసుకునేటటువంటి అవకాశం లేకుండా పోయింది. మరి రైతులకి అప్పులు సకాలంలో ఇస్తే, మధ్య దళారుల దగ్గరకి పోకుండా ఉపయోగ పడుతుంది. కానీ ఈ అప్పులు మాఫీ అయిన సంతోషంలో అసలు అప్పులు ఇవ్వడం, తెచ్చుకోవడం అనే సిస్టం దెబ్బతింటుంది. అందుకనే, ప్రభుత్వం ఇచ్చినటువంటి రాయితీ సొమ్ము, మళ్ళీ బ్యాంక్‌కి డిపాజిట్ చేసి, రైతులకి యథావిధిగా అప్పులు ఇచ్చేటటువంటి చర్యలు ప్రభుత్వం టేకప్ చేస్తుందా అని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి ప్రశ్నకు నేను కోపరేటివ్ సెక్టార్లకు పరిమితమై మాట్లాడినటువంటిది, కాకపోతే వారు కమర్షియల్ బ్యాంక్స్ గురించి కూడా ప్రస్తావించడం జరిగింది. కమర్షియల్ బ్యాంక్స్ చూసినట్లయితే టోటల్‌గా దాదాపు 35 లక్షల మంది రైతులకు 1600 కోట్ల రూపాయల మేరకు లాభం చేకూరుతుంది. ఎవరైతే సక్రమంగా చెల్లించినవారున్నారో వారికి రూ. 5 వేల వరకు ఏవిధంగా ప్రోత్సహకాలు ఇస్తున్నామో, ఆ విధంగా టోటల్‌గా 35 లక్షల రైతులకు దాదాపు 1600 కోట్ల రూపాయలు నెలకు లబ్ధి కలుగుతున్నది. ఇది కాకుండా రాజేంద్ర ప్రసాద్ గారు అన్నారు, సభ్యులకు తెలియకుండా బుక్ ఎడ్జస్ట్‌మెంట్ చేసినారు, వారు ఆ విధంగా నష్టపోయారన్నారు. 2004లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రానున్న మూడు సంవత్సరాలలో

2007 వరకు అగ్రికల్చరల్ లోన్స్ డబుల్ చెయ్యాలని, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే కో–ఆపరేటివ్ సెక్టార్‌లో బకాయిలు ఉన్నవాళ్ళకు తిరిగి అప్పు ఇవ్వాలంటే, డబుల్ ఫైనాన్స్ ఇవ్వాలంటే ఆస్కారం లేదు. కాబట్టి వారికి బుక్ ఎడ్జస్ట్‌మెంట్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. సభ్యుల అనుమతితోనే వారికి బుక్ ఎడ్జస్ట్‌మెంట్ చేసిన తరువాత వాళ్ళకు డబుల్ ఫైనాన్స్ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా వారికి నష్టం జరిగింది తప్ప, ప్రభుత్వం కావాలని బుక్ ఎడ్జస్ట్‌మెంట్ చేసిన పరిస్థితి లేదు. ఇది కాకుండా, అధ్యక్షా, సీతారాములు గారు అడిగిన ప్రశ్న కొంచెం నేను సరిగా వినలేదు. మళ్ళీ వారు ఒకసారి చెపితే బాగుంటుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రుణ మాఫీలు జరిగిన రైతులు అందరూ సంతోషపడుతున్నారు. కానీ పాయింట్ ఏమిటంటే, బ్యాంకులకు ఇవ్వవలసిన రుణ మాఫీ డబ్బులు గవర్నమెంట్ వారు ఇవ్వలేదు. ఇవ్వకపోవడం వలన రైతులు తిరిగి అప్పులు తెచ్చుకునే వ్యవస్థ రాబోయే పరిస్థితి ఉంది. నా పాయింట్ ఏమిటంటే, బ్యాంకులకు ఇచ్చినటువంటి డబ్బులు గవర్నమెంట్ పేమెంట్ చేయకపోవడం వల్ల, బ్యాంకులు తిరిగి రైతులకు అప్పులు ఇవ్వడం లేదు. మళ్ళీ రైతులు ప్రైవేటు అప్పులకు పోవలసిన పరిస్థితి వస్తున్నది. ఏదైతే మాఫీ చేశారో, ఆ మాఫీకి సంబంధించిన డబ్బులు మళ్ళీ బ్యాంకుకు జమ చేయవలసిన అవసరం ఉంది. లేదా బ్యాంకులు దివాళా తీశాయి. బ్యాంకులు రైతులకు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, ఏదైతే కేంద్రం రుణ మాఫీ పథకం అనౌన్స్ చేసిందో, అటువంటి డబ్బు టోటల్‌గా డీ.సి.సి. వీళ్ళకు జమ చేయడం జరిగింది. బ్యాంకులకు జమ చేయడం జరిగింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, బ్యాంకులకు జమ చేయలేదు.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బు మొత్తం ఆప్కాబ్ దగ్గర ఉండి, ఎక్కడైతే డ్రాయల్స్ చేసి, సొసైటీలకు పంపిస్తున్నారో, అటువంటి వాళ్ళకు మేము అప్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సంబంధిత సొసైటీలు డ్రాయల్స్ తయారు చేసుకుని, సొసైటీలకు పంపించినట్లైతే వాళ్ళకి రుణాలు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రైతులకు అప్పుల సీజన్ అయిపోయింది. ఇంతవరకూ డబ్బులు రాలేదు, ఎవరికీ ఇవ్వలేదు. నల్గొండలో ఒక సంఘానికి రూ. 5 కోట్ల 66 లక్షలు మాఫీ అయితే, రూ. 5 లక్షలు వచ్చాయి. 5 లక్షలు వస్తే 20 మందికి అప్పులు ఇచ్చేశారు. చేతులు దులుపుకున్నారు. డబ్బులు రాలేదు, ఎప్పుడు వస్తాయో తెలియదు.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, నేను చెప్పాను కదా. సొసైటీలు డ్రాయల్స్ తయారు చేసి పంపిస్తే, డబ్బు లేని పరిస్థితి లేదు. డ్రాయల్ తయారు చేసి ఇస్తే, ఆప్కాబ్ నుండి డబ్బులు రిలీజ్ చేసి, వాళ్ళకు రుణాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. కమలాకర్ రావు : ఎంతలోపల కంప్లీటవుతుందో చెప్పి, గవర్నమెంట్ కొద్దిగా టైం ఇస్తే రైతులకు తొందరగా అవుతుందని భావిస్తాను.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : ఇప్పుడు అనౌన్స్ చేసిన అమౌంట్ టోటల్‌గా కో-ఆపరేటివ్ సెక్టార్లకు సంబంధించిన అమౌంట్ డి.సి.సి.పి.లకు జమ చేయడం జరిగింది. రైతులకు ఒక అడ్వైజ్ ఇవ్వడం కూడా జరిగింది. రైతులు ఎప్పుడు వెళ్ళినా రూ.5,000 డ్రా చేసుకోవచ్చు.

<u>కర్ణాటక సరిహద్దు నుండి చిత్తూరు వరకు</u>
<u>నాలుగు వరుసల జాతీయ రహదారి</u>

ప్రశ్న నెం. 33 (2021)

శ్రీ రెడ్డివారి రెడ్డప రెడ్డి

రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్ణాటక – ఆంధ్రప్రదేశ్ బోర్డరు నుండి చిత్తూరు వరకు ఉన్న జాతీయ రహదారికి సంబంధించిన నాలుగు లైన్ల పని ప్రస్తుతం ఏ దశలో ఉన్నది?

(ఆ) ఈ ప్రతిపాదనను వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి)

(అ) 4వ నంబరు జాతీయ రహదారిపై కర్ణాటక ఆంధ్ర బోర్డరు నుండి చిత్తూరు వరకు నాలుగు లైన్ల పని సాధ్యాసాధ్యత అధ్యయన దశలో ఉన్నది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ బోర్డరు నుండి చిత్తూరు వరకు నాలుగు లైన్ల పనికి సంబంధించి రూ. 123.00 కోట్ల మొత్తంతో కూడిన నమూనా అంచనాను మంత్రిత్వ శాఖకు సమర్పించడమయింది. దరిమిలా, హైదరాబాదులోని షిప్పింగ్, రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు చెందిన రీజినల్ ఆఫీసరు సాధ్యాసాధ్యత నిర్వహణా పనికి సంబంధించిన బిడ్‌లను ఆహ్వానించడం జరిగింది. మెసర్స్ సాయి కన్సల్టింగ్ ఇంజనీర్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి అతి తక్కువ బిడ్‌ను ఆమోదం కోసం మంత్రిత్వ శాఖకుసమర్పించడమయింది. అయితే, సాంకేతిక కారణాలపై సదరు బిడ్‌ను రద్దు చేయడమయింది. ప్రస్తుతం, తాజాగా టెండర్లను ఆహ్వానించడం కోసం ప్రతిపాదనలను రూపొందించడమవుతున్నది.

(ఆ) డిబిఎఫ్ఓ – విధానంపై ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రంలోని కర్ణాటక – ఆంధ్రప్రదేశ్ బోర్డరు నుండి రాణిపట్టాయి వరకు గల నాలుగు లైన్ల పనిని షిప్పింగు, రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నేరుగా పర్యవేక్షిస్తున్నది.

శ్రీ రెడ్డివారి రెడ్డప రెడ్డి : బెంగుళూరు నుండి చిత్తూరుగానీ, నెల్లూరు గానీ సేమ్ రోడ్డు. రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. డెన్సిటీ ఆఫ్ ట్రాఫిక్ బాగా పెరిగిపోయింది. ఆంధ్రా బోర్డర్ నుంచి చిత్తూరు – తిరుపతి వరకు ముఖ్యంగా ఈ చెన్నై, ముంబై ట్రాఫిక్ ; తిరుపతి, ముంబై ట్రాఫిక్, ఆల్‌మోస్ట్ మన సిటీ ట్రాఫిక్ లాగా, ఎక్స్‌ప్రెస్ పార్కింగ్‌లో తప్ప,

అన్ని సిరీస్ ఆఫ్ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ముఖ్యంగా బంగారుపాలెం, పలమనేరుల వద్ద అయితే యాక్సిడెంట్ లేని రోజు లేదు. ఇది జిల్లా పరిషత్‌లోనూ, డి.డి.ఆర్.సి.లోనూ, అన్నింటిలో కూడా రిజుల్యూషన్స్ పాస్ చేసి, ఎం.పి.గారిని టేకప్ చేయమన్నాం. మంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే, ఇది ఏదో ఒక రీజన్ వల్ల డిలే కాకుండా, కర్ణాటక పార్ట్ స్టార్ట్ అయి ఒక సంవత్సరంన్నర అయింది కాబట్టి, ఇది సేమ్ స్ట్రెచ్ ఆఫ్ రోడ్ కాబట్టి, త్వరగా ఎం.ఓ.ఎస్.టి. దగ్గర నుంచి శాంక్షన్ అయ్యేటట్లు చూడమని కోరుతున్నాం.

శ్రీ టి. జీవన్ రెడ్డి : తప్పకుండా అధ్యక్షా. ఉన్నటువంటి నాలుగు లైన్ల రోడ్డును నాణ్యతతో మెయిన్‌టైన్ చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంది.

<u>హైదరాబాదు -విజయవాడ ఎన్.హెచ్. 9 ను నాలుగు వరుసల రోడ్డుగా మార్చుట</u>

ప్రశ్న నెం. 34 (2014)
శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా .

(అ) 4 లైన్లుగా మార్చటం ద్వారా హైదరాబాదు నుండి విజయవాడ వరకు గల జాతీయ రహదారి ప్రస్తుత స్థితి ఏమిటి ?

(ఆ) ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా మధుకాన్ కంపెనీ కోర్టుకు వెళ్ళిన విషయం వాస్తవమేనా ?

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి)

(అ), (ఆ) సదరు కంపెనీ, బిడ్డర్ల షార్ట్ లిస్టింగ్‌ను సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో ఒక కేసు దాఖలు చేసిన విషయం వాస్తవమే. బిడ్డర్ల షార్ట్ లిస్టింగ్ ప్రీ క్వాలిఫికేషన్ ప్రక్రియ పూర్తయింది. ఆర్థిక బిడ్లను స్వీకరించటానికి చివరి తేది 12.12.2008. పెండింగులో ఉన్న కోర్టు కేసు ఫలితానికి లోబడి బిడ్ల ఖరారును పూర్తి చేయడమవుతుంది.

(ఇ) ఢిల్లీ హైకోర్టులోగల కోర్టు కేసును ఎన్ హెచ్ ఎ ఐ వాదించింది. తీర్పును రిజర్వు చేయడమయింది. తీర్పు త్వరలో వెలువడగలదని ఆశించడమయింది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా గౌ. మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే, సూర్యాపేట నుంచి, హైదరాబాద్ మధ్య కోదాడ, విజయవాడ – నాలుగు లైన్ల రోడ్డులో ప్రతి రోజూ సెవరల్ యాక్సిడెంట్లు అవుతున్నాయి. ప్రభుత్వానికి తెలుసు, మంత్రిగారికి తెలుసు. అందరూ ఒకటై మాట్లాడే ఇష్యూ ఇది. ఒక రకంగా ఎమర్జెన్సీ పేషెంట్స్ హైదరాబాద్ వచ్చేటప్పుడు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీని విషయంలో ఇప్పుడే మంత్రిగారి ద్వారా తెలిసింది. హైకోర్టులో జడ్జిమెంట్ రిజర్వ్‌లో ఉందని చెప్పారు. కానీ కోర్టుకి వెళ్ళింది. మధుకాన్ అనే కంపెనీ, నామా నాగేశ్వర్ రావు గారు,

తెలుగు దేశం నాయకులు, మా దగ్గర ఎం.పీ. గా కంటెస్ట్ చేశారు. వారు దీనిపై పిటీషన్ వేశారు. కోర్టులో కేసు నడుస్తున్న నేపధ్యం ఉంది.

ఉ.10.30

ఏది ఏమయినప్పటికీ, ఇప్పుడు అవుటాఫ్ కాంటెక్స్ట్ అయినా, ఈ క్వశ్చన్ ద్వారా I want to draw the attention of the Public through the House దీనిని దయచేసి రాజకీయం చేయవద్దు. చేసే దానిలో చేద్దాం, ఫైట్ చేసే దానిలో చేసుకుందాం. ముఖ్యంగా ఇటువంటి ఇంపార్టెంట్ విషయంలో, నాకు తెలిసి 6 కంపెనీలు బిడ్సు వేస్తే, ఈయన కోర్టుకు పోయారు. పని ఆగిపోవడానికి కారణం, నేను బ్లేమ్ చేయడం కాదు, ఉగ్రవాదం, రోడ్లు, హెల్తు, ప్రాజెక్టులు అన్ని అఖిల పక్షాలు కలవాలి. ఎట్లాగంటే, మనం హ్యూమన్ చైన్ వేశాం. మంచి మెసేజ్ పోయింది. ఎంతోమంది ఫాలో చేశారు. అన్ని పార్టీలు ఉగ్రవాదాన్ని ఖండించాయి. అట్లనే, ఈ రోడ్డు విషయంలో వాళ్లు ధర్నాలు చేస్తారు, పాదయాత్రలు చేస్తారు, ముఖ్యమంత్రి గారు కారణం, జయపాల్‌రెడ్డి గారు కారణం అంటారు. పాదయాత్రలు చేస్తారు. పక్క జిల్లాలో మీ పార్టీకి చెందిన ఎం.పి. క్యాండిడేట్, జిల్లా ముఖ్య నాయకులు నామా నాగేశ్వర రావు గారు పిటిషన్ విత్‌డ్రా చేసుకుంటే అయిపోతుంది. ఈ రోజు పోల వరం ప్రాజెక్టు విషయంలో ఒక పార్టీ యాజిటేట్ చేస్తారు. ఇది అందరికీ మంచిది.

(తెలుగుదేశం పక్షం నుంచి అభ్యంతరాలు)

శ్రీ వై.వి. బాబూరాజేంద్ర ప్రసాద్ : సభలో లేని వ్యక్తి గురించి ఎట్లా మాట్లాడతారండీ?

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఇది నా క్వశ్చను. వారికి పర్మిషను లేదు. ఆయనకు ఉరుకులాట ఎక్కువ. కూర్చోమనండి.

MR.CHAIRMAN :- I know that you know the matter very much. Please confine to the subject.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : కన్‌ఫైన్ అయి, పబ్లిక్ ఇంట్రెస్టుతో చెబుతున్నాను అధ్యక్షా. ఎవరైతే పిటిషనుదారుడు న్నాడో ఆయన మీ పార్టీ ఆయన. మీ ద్వారా అపీల్ చేస్తున్నా. ఎందుకిలా అభివృద్ధికి అడ్డంకులు పెడతారు? Use your good offices. రోజూ రక్తం కళ్ల చూస్తోంది రోడ్డు. అయ్యా, పాపం తగిలింది చాలా కార్యక్రమాలకి. ఇది కూడా తగలొద్దు అని చెబు తున్నా. మీకు కూడా చాలా కార్యక్రమాలు జరిగినాయి. మంత్రి గారికి కూడా అపీల్ చేసిది, 12వ తారీఖున ఫైనాన్షియల్ బిడ్ అన్నారు. మంచిగా కావాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను. ఇది మాత్రం చాలా సీరియస్ నేచర్ ఇష్యూ. దయచేసి, చొరవ మీరూ తీసుకోవాలి, మేమూ తీసుకోవాలి. త్వరగా కావాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఎన్‌హెచ్ 9 విజయవాడ నుంచి హైదరాబాదు మధ్య నందిగామ వరకూ 4 లేన్ రోడ్డు దాదాపు పూర్తి అయింది. దురదృష్టం ఏమిటంటే, ఆంధ్రప్రదేశ్‌లో చాలా చోట్ల 4 లేన్ రోడ్సు తీసుకున్నప్పటికీ, క్యాపిటల్ సిటీకి 10-12 జిల్లాల అవతల ఖమ్మం, నల్గొండ, కోస్టల్ డిస్ట్రిక్ట్స్‌తో బాటు హైదరాబాదు రావడానికి 4 లేన్స్‌తో ఉన్నది ఇదొక్కటే జాతీయ రహదారి. ఎప్పుడు కోర్టులో కేసును ఫైల్ చేశారు? నాలుగేళ్ల నుంచి తీసుకుంటున్నాం. చతుర్భుజిలో రాలేదు. ఇంకొక భుజిలో రాలేదు. ఎవరో కాంట్రాక్టరు అడ్డు వచ్చాడు. ఎప్పుడు కోర్టులో పెట్టారు? నిజంగా కోర్టులో వెయ్యబట్టి ఆగిందా? అంతకు ముందే ఆగిందా? నెగ్లిజెన్సు వల్ల ఆగిందా తెలియదు. గత సంవత్సరం కూడా ఇక్కడ డిస్కస్ చేశాము. మంత్రిగారు అక్కడకువెళ్లి వచ్చారు. ట్రాఫిక్ జామ్సు అవుతున్నాయి. యాక్సిడెంట్సు జరుగుతూ వున్నాయి. ఈ రోడ్డు బాగా

లేదని అన్ని ప్రాంతాల వారూ అడుగుదామన్నారు. హైదరాబాదు రావడానికి మెయిన్ దారి అదే కాబట్టి. అప్పుడూ వార్‌ఫుటింగ్ గానే చెప్పాము. వార్‌ఫుటింగ్ అయినా అది ఎప్పుడూ గడప దాటడం లేదు సార్. దురదృష్టవశాత్తు ఇది హైదరాబాదుకి లింక్ అయి వుంది. లేకపోతే అంత ప్రత్యేకంగా అడగాల్సిన పని లేదు. నెగ్లిజెన్సు లేకుండా ఎక్స్‌పెడైట్ చేయడానికి మీరు తీసుకునే చర్యలేమిటి? ఢిల్లీ హైకోర్టులో ఏ దశలో వుంది? దానిని ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి ప్రయత్నం చేయండి దయచేసి. ఎప్పుడు కోర్టులో వేశారనేది, ఎప్పుడు అడ్డు తగిలేరనేది తెలిస్తే, అంతకు ముందు గవర్నమెంటు ఏం చేసిందనేది తెలుస్తుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, విజయవాడ, హైదరాబాదు ప్రజల యొక్క బాధ అర్ధం కావాలంటే, నలుగురు మినిస్టర్లను, నలుగురు ఎమ్మెల్సీలను ఆర్టీసీ బస్సులో ఒకసారి అటు, ఒకసారి ఇటు తోలిస్తే అప్పుడు అర్ధం అవుతుంది. అప్పటి వరకూ కాదు. అధ్యక్షా, నాలుగేళ్ల నుంచి చూస్తున్నాను. కోదాడ నుంచి కారులో గాని, బస్సులో గాని హైదరాబాదుకు వస్తే ప్రపంచాన్ని గెలిచినంత కీర్తి ప్రతిష్టలు వస్తాయి. కోర్టు మాత్రం రోడ్డు ఆపమని చెబుతుందా అధ్యక్షా. వర్షాలు పడి రోడ్లు ఖరాబై పోయాయి. ఖరాబైతే చేయడానికి డబ్బులుంటాయి. కాబట్టి హైదరాబాదు, విజయవాడ రోడ్లు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్ర ప్రసాద్ : ఎన్.హెచ్. 9 గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. దాని వల్ల మేము కూడా చాలా ఇబ్బందులు పడుతున్నాము. ఏమైనా సోదరులు సుధాకర రెడ్డి గారు చెప్పింది పాజిటివ్‌గా తీసుకుంటాము. ఇబ్బందులు ఏమైనా వుంటే అవసరమైతే వాటిని తెలుసుకుంటాము.

MR. CHAIRMAN:- Please do not refer to anybody's name. He is using his good offices.

శ్రీ వై.వి. బాబూ రాజేంద్ర ప్రసాద్ : ఒక కంపెనీ, ఒక కాంట్రాక్టరు కోర్టులో వేస్తేనే మీరు పనులు ఆపివేసే అసమర్ధపు, చేతకాని ప్రభుత్వమా ఇది? అలా అయితే రాజీనామా చేయండి. అంత అసమర్ధ చేతకాని ప్రభుత్వమా? దేవుడు కరుణించి వర్షాలు కురిస్తే అది మీ ప్రతిభా? ఆయనెవరో కంపెనీ వారు కోర్టులో వేస్తే అది మా తప్పా?

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు.)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా ........

( అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : కూర్చోండి. చర్చ పక్కదారి పట్టింది. Last time I have given you to raise this topic. Please take your seat. What is that you are going to ask extra? The time of the House is very important.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అదింకా పూర్తి కాలేదు. ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పమనండి.

MR. CHAIRMAN:- Utility of time is also very important.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు న్యాయ వ్యవస్థను నిందాపూర్వకంగా మాట్లాడటం సమంజసం కాదు. Tomorrow if it is quoted in the press you may also comment adversely against our institution. దయ

చేసి మన పరిధికి లోబడి కామెంట్ చేస్తే బాగుంటుంది. మన పరిధికి లోబడి సూచనలు చేస్తే బాగుంటుందని సభ్యులకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ హైదరాబాదు విజయవాడ నేషనల్ హైవేకి సంబంధించి, ఈ రోజు ఆంధ్రరాష్ట్రంలో more than 50% of the district headquarters are being connected with NH9. ఈ హైవేకి సంబంధించి 4లేన్ ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వంలో కొంత నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఏమయినప్పటికీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక హైదరాబాదు, విజయవాడ రోడ్డుకు సంబంధించి 2 లేన్ ను 4లేన్‌గా మార్చడానికి DOT ప్రాతిపదికన మంజూరు పొంది, ప్రీ క్వాలిఫికేషన్ షార్టులిస్టు టెండరు బిడ్ ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరిగింది అధ్యక్షా. మరి కారణం ఏమిటో తెలియదు కానీ, మధుకాన్ అనే కంపెనీ షార్టు లిస్టు టెండర్ బిడ్‌కు సంబంధించి కోర్టులో రేకెత్తించడం వల్ల కొంత జాప్యం జరుగుతోందన్న మాట జరుగుతోంది. కోర్టులో pending decision of the High Court ఆ తీర్పుకు లోబడి, ప్రభుత్వం ఫైనాన్షియల్ ప్రక్రియ చేపట్టడానికి కూడా అనుమతించడం జరిగింది. ఫైనాన్షియల్ బిడ్ కూడా చేపట్టబడటం జరిగింది. కాని ఓపెన్ చేయడానికి కోర్టు క్లియరెన్సు కావాలి. కోర్టులో వాదనలు కూడా పూర్తి అయినాయి. జడ్జిమెంటు రిజర్వు అయింది. బహుశా ఈ డిసెంబరు మాసం లోగా కోర్టు నుంచి తీర్పు వెలువడుతుంది. ఫైనాన్షియల్ బిడ్ కూడా డిసెంబరు 12వ తేదీది.

ఉ. 10.40

కాబట్టి, డిసెంబరు చివరలో అగ్రిమెంట్ పూర్తి చేసుకొని త్వరితగతిన ఈ నాలుగు లైల్ల రోడ్డుని పూర్తి చేయడానికి కార్యక్రమం చేపడుతూ, మీన్ టైమ్‌లో ప్రస్తుత రోడ్డు నాణ్యతను దృష్టిలో పెట్టుకొని, గత సంవత్సర కాలంలో 118 కి.మీ రోడ్డుని రెనొవేట్ చేయడం జరిగింది. ఫోర్ లైన్స్ రోడ్డు లేకపోవడం వల్ల, ప్రయాణీకులకు, వాహనదారులకు కొంత ఇబ్బంది కలుగుతోంది. ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రస్తుతం, రెండు లైన్ల రోడ్డు నాణ్యతను మెయింటేన్ చేయడానికి పూర్తి చర్యలు తీసుకొంటున్నాము. నాలుగు లైన్స్ రోడ్డుకి సంబంధించి కోర్టు .....

శ్రీ చేరుపల్లి సీతారాములు : మీరు కోర్టులో ఎప్పుడు వేశారు?

శ్రీ టి. జీవన్ రెడ్డి : షార్ట్ లిస్ట్ పైన మేము నాలుగైదు నెలల క్రితం వేశాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : నాలుగు సంవత్సరాల నుండి ఏమి చేస్తున్నారు?

శ్రీ టి. జీవన్ రెడ్డి : గతంలో చేసిన పాపాలను ఒక రోజులో తీరుస్తామా? చెప్పండి. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఇంత నిర్లక్ష్యం చేసి నీవు నాలుగు సంవత్సరాల నుండి ఏమి చేశారంటే ఎట్లా? ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మేము మంజూరు పొందాము, టెండర్ల ప్రక్రియ ఇనీషియేట్ చేశాము. షార్ట్ లిస్ట్ చేయడానికి చర్యలు చేపట్టాము. మీళ్లీ మీరే అవాంతరాలు కల్పిస్తున్నారు.

శ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ : మీ అవినీతిపైన వారు కోర్టుకి వెళ్లారు. మళ్లీ అదే సబ్జక్టుకి వెళతారెందుకు?

శ్రీ టి. జీవన్ రెడ్డి : ఫైనాన్షియల్ బిడ్ ప్రక్రియ పూర్తి కాలేదు. షార్టు లిస్ట్‌పై మీరు వివాదాన్ని రేకెత్తించి కోర్టుకి వెళ్లేట్లు చేయించి మళ్లీ అవినీతి అంటే ఎట్లా? మీ మాటకు కొంతైనా అర్థం పర్థం ఉండాలి కదా?

## MINORITY SELF-HELP GROUPS IN NALGONDA DISTRICT

Question No.35 (2167)

Sri Cherupally Seetha Ramulu;

Will the minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) the number of Muslim Minority (DOWMA) Self Help Groups functioning in Nalgonda District ;

b) whether it is a fact that revolving fund has not been sectioned to the said groups so far: and

c) If so, the reasons therefore and the action taken in the matter.

MINISTER FOR ENERGY, COAL AND MINORITIES WELFARE ( SRI MOHAMMAD ALI SHABBEER) :

a) There are 1188 DOWMA Groups functioning in Nalgonda District.

b) So far revolving fund has been sanctioned to 300 DOWMA Groups.

c) Action is being taken for coverage of more groups.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, డ్వామా గ్రూప్స్‌ని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ చేస్తున్నది. ఐ.కె.పి.లో 'డోమా' ద్వారా ఎంత రిజల్ట్స్ రావాలో అవి రాలేకపోతున్నందున, ఇందిరా క్రాంతి పథకంలో 'డ్వామా'ని మెర్జ్ చేసి, ఐ.కె.పి. ద్వారానే తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు గత రెండు సవంత్సరాల క్రితమే నిర్ణయం తీసుకొన్నారు. ఈ సంవత్సారం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ 774 గ్రూప్స్‌ని ఐడెంటిఫై చేయడం జరిగింది. అర్బన్ ఐ.కె.పి. ద్వారా మైనారిటీ గ్రూప్స్ చేపడుతున్నాము. మునిసిపల్ కార్పోరేషన్స్ ఇచ్చిన ఫిగర్స్ ఉన్నాయి. సభ్యులు 'డోమా' గ్రూప్స్ వేరుగా ఉన్నాయని అంటున్నారు. నల్గొండ జిల్లా ఐ.కె.పి. ఇచ్చిన ఫిగర్స్ నా దగ్గర ఉన్నాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, నల్గొండ టౌన్‌లో 1188 డోమా సంఘాలు రిజిస్టరై ఉన్నాయి. కొన్ని సంఘాలకు డబ్బు ఇచ్చినట్లు మంత్రి గారు చెప్పారు. ఈ డబ్బు 2003వ సంవత్సరంలో మంజూరైనవి. 2003లో 30 లక్షల రూపాయలు మంజూరు కాగా, 2007వ సంవత్సరంలో 168 కి సంఘాలకు మనిషికి వెయ్యి రూపాయల చొప్పున ఇచ్చారు. మిగతా వాటికి ఇప్పటి వరకూ ఇవ్వలేదు. ప్రభుత్వం, మంత్రులు లక్ష, లక్ష రూపాయల చొప్పున ఇస్తున్నట్లు చెపుతున్నారు. ఇస్తే సంతోషం. కానీ డబ్బులు ఇవ్వకుండా ఇటువంటి ప్రచారం జరుగుతోంది. వీరంతా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకు వారు పాస్ పుస్తకాలు తీసుకొని, మీకు అప్పు ఇవ్వబడదు అని వ్రాసి పంపుతున్నారు. ఇది దారుణమైన విషయం. ఈ 1188 సంఘాలు ఇచ్చిన వాటికి ఇవ్వగా, మిగిలిన సంఘాలకు ఎప్పుడు ఇస్తారు? ఏ బ్యాంకు ద్వారా అప్పులు ఇప్పిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, కో-ఆపరేటీవ్ సెంట్రల్ బ్యాంకు ద్వారా, ఐ.కె.పి.కి గానీ, డోమాకి గానీ లోన్స్ ఇవ్వడం లేదు. ఆ బ్యాంకుల్లో డబ్బు లేదని వారు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్స్‌కి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడెక్కడైతే కో-ఆపరేటీవ్ సెంట్రల్ బ్యాంకు లోన్స్ ఇవ్వడంలేదో అక్కడ కమర్షియల్ బ్యాంకుల ద్వారా టై అప్ చేస్తామని చెప్పారు. 2002 నుండి 2004వ సంవత్సరం వరకు 374 గ్రూప్స్ ఉన్నాయి. 1908 గ్రూప్స్‌కే రూ.2.64 కోట్లు

తెలుగుదేశం హయాంలో ఇచ్చారు. 2004 నుండి 2008 వరకు ఇప్పటికే 4150 గ్రూప్స్‌లో రూ. 4.24 కోట్ల అమౌంట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా డిజ్‌బర్స్ చేశారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : నల్గొండ విషయం చెప్పండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : నల్గొండ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫీసర్స్‌ని అడిగి తెలుసుకోవచ్చు. 74 గ్రూప్స్‌కి గాను ఏడు లక్షల 40వేల రూపాయల రివాల్వింగ్ ఫండ్ క్రింద ఉంది. ఒక్కో గ్రూప్‌కి పది వేల రూపాయల చొప్పున వారికి ఇవ్వడం జరిగింది. మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఐ.కె.పి. డిపార్ట్‌మెంట్ కంబైన్డ్‌గా స్పెషల్ డ్రైవ్ చేశాము. మా డిపార్ట్‌మెంట్‌లో లిమిటెడ్ రిసోర్సెస్ మాత్రమే ఉన్నాయి. ఐ.కె.పి.లో ఎటువంటి రిస్ట్రిక్షన్స్ లేవు. ఈ క్యాస్ట్ గ్రూప్స్ కావాలా, ఆ క్యాస్ట్ గ్రూప్స్ కావాలా అన్నది లేదు. హైదరాబాద్ సిటీలో , మేజర్ అర్బన్ ఏరియాల్లో మైనారిటీలు ఎక్కువగా ఉంటారు. మెజారిటీ ఏరియాల్లో ఇందిరా క్రాంతి పథకం అర్బన్ ఏరియాల్లో మైనారిటీలకు ఎక్కువగా స్పెషల్ కోటా క్రింద కేటాయించి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మీరు చెప్పిన విషయమై మరోమారు నల్గొండ అధికారులను పిలిపించి కో-ఆపరేటివ్ బ్యాంకు నుండి కమర్షియల్ బ్యాంక్ కి ట్రాన్స్‌ఫర్ చేయించి తక్షణమే లోన్స్ ఇప్పించే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఒక జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయించండి. ముఖ్యమంత్రి గార్కి కూడా మెమోరండమ్ ఇచ్చాము. బ్యాంకులు అప్పు ఇవ్వం అంటున్నాయి.

MR. CHAIRMAN : Kindly talk to the Member and sort it out.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : తప్పకుండా మాట్లాడతాను.

<u>తలసరి నీటి వినియోగం</u>

ప్రశ్న నెం. 36 (1932)
శ్రీ బి. చెంగళ్‌రాయుడు:

గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) గ్రామీణ ప్రాంతాలు అదేవిధంగా పట్టణ ప్రాంతాలలో తలసరి నీటి వినియోగం ఎంత :
ఆ) ఓ.హెచ్.ఆర్.లను నిర్మించేటప్పుడు, పశువులను లెక్కలోకి తీసుకోవడమవుతున్న విషయం వాస్తవమేనా?

<u>గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు)</u>

అ) (1) నీటి సరఫరాను పూర్తిగా వర్తింపజేసినట్లు తెలియబడుతున్న 33158 జనావాసాలలో తలసరి వినియోగం రోజుకు 40 లీటర్లకు పైబడి వుంది.

(2) నీటి సరఫరాను పాక్షికంగా వర్తింపజేసినట్లు తెలియబడుతున్న 31898 జనావాసాలలో తలసరి వినియోగం రోజుకు పది నుండి 39 లీటర్ల మధ్య ఉంది.

(3) పట్టణ ప్రాంతాలలో తలసరి నీటి వినియోగానికి సంబంధించిన సమాచారం ఆర్.డబ్ల్యు.ఎస్. అండ్ ఎస్. శాఖ వద్ద లభ్యంగా లేదు.

ఆ) లేదండీ.

శ్రీ బి. చెంగళ్ రాయుడు : అధ్యక్షా, ఇక్కడ నీటి సప్లై విషయంలో, మానవాళికి మాత్రమే అంటే మనుషులకు మాత్రమే లెక్కించి ఇస్తున్నారు. మా ఇంట్లో పశువులు, కాడెద్దులు వంటి పశు సంపద ఉంటే వాటికి నీరు ఎక్కడ నుండి తెచ్చుకోవాలి? ఈ నీటికి సంబంధించిన విషయాలను క్యాలుక్లేట్ చేయలేదు. ఓ.హెచ్.ఆర్.లను కడుతున్నారు. లోకల్‌గా ఇక్కడ నుండి నీరు 40వేల లీటర్స్‌కి ఓ.హచ్.ఆర్. ప్రతిపాదనను పంపితే, 20 వేల లీటర్స్‌కి కుదించి సాంక్షన్ చేసి పంపిస్తున్నారు. ఈ రాష్ట్రంలో పశు సంపదను పెంచడానికి ఒక వెటర్నరీ యూనిట్ పెట్టడం జరిగింది. ఈ మూగజీవులకు సంబంధించిన నీటి విషయం మాట్లాడుతున్నాను. వీటి ఆవేదన వారికి అర్థమైనట్లు లేదు. ఓ.హెచ్.ఆర్. కన్‌స్ట్రక్షన్స్‌లో వీటిని కూడా పరిగణలోకి తీసుకొని కట్టాలని కోరుతున్నాను. ఇంతకు ముందు కూడా హ్యాండ్ పంప్ మెయింటెనెన్స్‌కి 600 నుండి వెయ్యికి పెంచుతామని మంత్రి గారు చెప్పారు.

ఉ.10.50

సభలో మాట యిచ్చారు. దాని పరిస్థితి ఎక్కడ వుందో కూడా సెలవీయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : సార్, ఈ యాస్పెక్ట్‌లో ప్రపంచంలో భవిష్యత్తులో యుద్ధాలు వస్తే వాటర్ మీద వస్తాయని చర్చ వుంది. వాటర్ వినియోగంలో సరైన సైంటిఫిక్ యనాలిసిస్ ఎక్కడా జరగడం లేదు. ఎవరైనా సైంటిస్ట్‌లు దీని గురించి చెబితే, జియోగ్రాఫికల్ సైంటిస్ట్‌లు చెపినప్పటికీ కూడా ఎవరూ సరిగా పట్టించుకున్న విధానాలు మాకు యిక్కడ కనపడటం లేదు. సహచర సభ్యులు చెప్పినట్లుగా మన రాష్ట్రం విషయానికి వస్తే గౌరవ ముఖ్య మంత్రి గారు ఈ నాడు తీసుకున్న ఈ జల యజ్ఞం, వాటర్‌ని స్టోర్ చేసుకోవడం, నీళ్లు వృధాగా సముద్రంలోకి పోకుండా చూడటం, అలాగే వున్నటువంటి నీటి తలసరి వినియోగం మనకు ఎంతో ఖచ్చితంగా తెలుసుకోవలసిన అవసరం యిప్పుడు వుంది. ఇక్కడ మాదగ్గర లెక్కలు లేవనడం సరైన పద్ధతి కాదు. The Minister and the Department should know the reality and facts. ఇది ఖచ్చితంగా చెప్పగలిగినప్పుడు, ఎంత వేస్టేజ్ పోతున్నది, ఎంత త్రాగడానికి, వినియోగానికి వుంచుకోగలుగుతున్నామో అందరం తెలుసుకోవాలి. So, this is most important. There are scientists and departments which are working on it. బాధ్యతను మనం అప్పగించగలిగితే బాగుంటుంది. వాటర్ గురించి మనం అనుకుంటున్నాం గాని ఇది చాలా ఇంపార్టెంటు విషయం. మనం బాత్ రూమ్స్‌లో వాడుకుంటున్న ఫ్లెష్ వాటర్ మనం ఒక్కసారికి 12 లీటర్సు ఉపయోగించడం జరుగుతోంది. భారత దేశంలో ప్రధానంగా కొన్ని లాడ్జిలలో ఈ విధంగా నీటిని వినియోగించడం జరుగుతోంది. ఇది సరైన పద్ధతి కాదని సైంటిస్ట్‌లు చెప్పడం జరిగింది. అదే విధంగా వృధా చేయబడుతున్న నీరు గాని, లేదా మనం హార్వెస్టింగ్ చేసేప్పుడు ఒక సరైన విధానం మనం తీసుకోవాలి. ఆ విధంగా తీసుకునేప్పుడు మన మంత్రి గారు కూడా తమ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎవయలబుల్ సోర్సెస్ ద్వారా ఇన్ఫర్మేషన్ తీసుకుని సరైన స్టడీ చేయాలని తమద్వారా కోరుతున్నాను సార్.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ప్రకాశం జిల్లాకు సంబంధించి వాటర్ సరైనది లేకపోవడం మూలంగా, ఫ్లోరైడ్ వాటర్ కూడా వుండటం మూలంగా కిడ్నీ జబ్బులు రావడం, లేదా డెంగ్యూ ఫీవర్సు రావడం జరుగుతోందని, దాని మీద చర్యలు

తీసుకుంటున్నామని గతంలో ప్రభుత్వం వారు చెప్పారు. ఈ విషయంపై అక్కడ ఏమి చర్యలు తీసుకున్నారు? అక్కడి వారికి మంచి నీరు ఇచ్చేందుకు ప్రత్యేకమైన ప్లాంటు ఏమైనా ఏర్పాటు చేశారా? ఈ రోజు నీరు లేక పోవడం మూలంగా ఆ తాలూకా మొత్తం నాశనం అయిపోతోంది. కాబట్టి ఈ విషయాన్ని గురించి మంత్రి గారు స్పందించి తగు విధంగా తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, చెంగల్ రాయుడు గారు పశువులకు సంబంధించి వాడే నీటిని గురించి అడిగారు. ప్రస్తుతం ఇక్కడ మనం యిచ్చే ఈ నీరు మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు యిచ్చే నార్మ్స్ ప్రకారం ఇస్తున్నామండీ. వారిచ్చే నార్మ్స్ ప్రకారం, ఫైనాన్సు ప్రకారం మనం ఇక్కడ వాటర్ సప్లై చేస్తాము. ఆ ప్రకారం తలసరి 40 లీటర్సు నీరు అవసరమని చెప్పడం జరిగింది. ఈ 40 లీటర్సు వాటర్‌లో కూడా త్రాగేందుకు గాను 3 లీటర్సు, వంటపనికి 5 లీటర్లు, స్నానానికి వగైరాలకు 15 లీటర్లు, గిన్నెలు కడుగడానికి , ఇల్లు శుభ్రపరచడానికి 7 లీటర్లు, అలాగే మిస్‌లీనియస్‌గా 10 లీటర్లు ఇవ్వడం జరుగుతోంది. అన్నింటికీ కలిపి మొత్తం 40 లీటర్ల నీరు పర్ హెడ్ వాడుకోవాల్సిందిగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు 1998లో ఒక ప్రతిపాదన తయారు చేయడం జరిగింది. దానికి అనుగుణంగా ఇక్కడ వాటర్ సరఫరా చేయడం జరుగుతోంది. దానికి సంబంధించి నేను సమాధానం మొట్టమొదటి చెప్పడం జరిగింది. 33,150 హాబిటేషన్సులో ఫుల్లీ కవర్డ్ ఆపరేషన్స్ చేయడం జరిగింది. తర్వాత పార్ట్‌లీ కవర్డ్ కింద 31,898 హాబిటేషన్సు వున్నాయి. తర్వాత ప్రభుత్వం ప్రతిపాదించిన పనులలో కవర్డ్, నాన్ కవర్డ్ హాబిటేషన్సు ఏవైతే వున్నాయో వాటిలో ఈ రోజు వాటర్ వినియోగానికి సంబంధించి మనం ప్రయత్నాలు చేస్తున్నాం . దానిలో పశువులకు సంబంధించి నీరు యిచ్చేటువంటి ఎటువంటి ప్రతిపాదనా లేదు. ఒక వేళ ఏదైనా పశువులకు సంబంధించి నీరు ఇవ్వాలన్నా కూడా, సాధారణంగా ఆయా గ్రామలలో చెరువులు, కుంటలు వుంటాయి. వాటిలోంచి నీరు పశువులకు వాడుకునేటువంటి పరిస్థితి ఎప్పుడూ మనం చూస్తూనే వున్నాము. ఆ అవకాశం కూడా లేనప్పుడు అవసరమైన చోట, కొన్ని ఏరియాలలో పశువులకు నీరు వాడుకోవడం కోసం టబ్బు కూడా కట్టించడం జరిగింది. లేదూ ఇంకా కూడా యిలాంటి టబ్బు కూడా దొరకని పరిస్థితి ఎక్కడైనా వుంటే , రాష్ట్ర ప్రభుత్వం నుంచి దానికి సంబంధించి స్పెషల్ గ్రాంట్సు పెట్టించి, స్పెషల్ పర్మిషన్ ఇవ్వాల్సి వుంటుంది. అంతే తప్ప డిపార్ట్‌మెంటుకు సంబంధించి పశువు నిమిత్తం నీటిని ఇచ్చేందుకు వీల్లేదు. ఎందుకంటే ఈ రోజు దేనికైనా సరే డిపార్ట్‌మెంట్ నుంచి సరఫరా చేస్తున్న నీరు ట్రీట్‌మెంట్ వాటర్. ఆ విధంగా ఒక కిలో లీటరు నీటిని శుభ్ర పరచడానికి రూ. 3 నుంచి 4 ఖర్చు చేయడం జరుగుతోంది. అసలు పశువులకు సంబంధించి నీరు ఇవ్వాలన్న ప్రతిపాదన డిపార్ట్‌మెంట్‌లో ఎక్కడా లేదు. అలాంటిది, ట్రీట్‌మెంట్ వాటర్ ఏ విధంగా ఇస్తారు? గ్రామాలలో సాధారణంగా పశువులు చెరువులలో, కుంటలలో నీరు తాగుతూ వుంటాయి. కాబట్టి , ఆ నీటిని పశువులకు వినియోగించుకోవాల్సిందిగా నేను తెలియజేస్తున్నాను.

పోతే ప్రకాశం జిల్లాకు సంబంధించి కూడా ఈ 40 లీటర్సు ఏ విధంగా ఇస్తున్నామో నేను ఇందాక నా సమాధానంలో ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. ప్రకాశం జిల్లాకు సంబంధించి ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియా చాలా ఎక్కువగా వుంది, నల్గొండ జిల్లా తర్వాత ఈ ఫ్లోరైడ్ అతి తీవ్రంగా వున్న జిల్లాలు మన రాష్ట్రంలో చాలా వున్నాయి. అయితే, నల్గొండ జిల్లాలో ఈ ఫ్లోరైడ్‌ను 95 శాతాన్ని నిర్మూలించడం జరిగింది. ప్రకాశం జిల్లాలో కూడా అంత తీవ్రంగా వుందన్న విషయం ప్రభుత్వం ఈ రోజు గమనించింది. ప్రభుత్వం అంత సీరియస్‌గా కార్యక్రమాన్ని తీసుకుంది. అందువల్ల ఈ సంవత్సరం ఆ జిల్లాలో దానికి గాను ప్రత్యేక మైన నిధులు కూడా కేటాయించడం జరిగింది. ఈ నిధులు కేటాయించిన ప్రాంతాలలో 34 ఎఫెక్టెడ్ హాబిటేషన్సు వున్నాయి. మిగతావన్నీ ఇప్పుడు శాంక్షన్ చేసిన ప్రాజెక్టులద్వారా ప్రకాశం జిల్లాలో తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అయితే ప్రస్తుతం దానికి సంబంధించిన ఫిగర్సు నా వద్ద లేవు గాని , ప్రకాశం జిల్లాలో ఎక్కడ ఎక్కడకు, ఏ ఏ హాబిటేషన్సుకు ఎంత నీరు పంపించడం జరిగిందన్న లిస్టును నేను సభ్యులకు తప్పకుండా అందజేస్తాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, పిసిపల్లె , కనిగిరి మండలాలకు సంబంధించి మంచి నీటిని సరఫరా చేయవలసిందిగా సర్పంచ్ గారి సంతకంతో కూడిన రిప్రజెంటేషన్‌ను 4 మాసాల క్రితం ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. మీతో కూడా ఈ విషయమై నేను ప్రస్తావించాను. అయినా మాకు ఇంత వరకూ మంచి నీరు రావడం లేదు. దయచేసి ఈ విషయమై చూడ వలసిందిగా, వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, నేను సభ్యులకు చెప్పేది ప్రాజెక్టులు శాంక్షన్ అయ్యాయి. పనులు టేకప్ చేస్తున్నారు. తొందరలోనే అక్కడ వాటన్నింటినీ నిర్మాణం చేయడం జరుగుతుంది. అమౌంట్సు కూడా కేటాయించడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఆ ప్రాంతానికి కిడ్నీ కేసులకు సంబంధించి పరిశీలన నిమిత్తం నిమ్స్ అధికారులు వెళ్లి అన్ని కేసుల మీదా ఒక ప్రత్యేక అధ్యయనం చేసి రావడం జరిగింది. దానిని సీరియస్‌గా తీసుకుని ఆ గ్రామాలకు మంచి నీటి సరఫరా చేయడానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తాము.

<u>నాసిరకం వేరుశెనగ విత్తనాల సరఫరా</u>

ప్రశ్న 37 (2154)

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి,
శ్రీ వెంకట శివారెడ్డి ముండ్ల,
శ్రీమతి మసాల పద్మజ :

గౌరనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం ప్రయివేటు కంపెనీలను అనుమతించిన విషయం వాస్తవమేనా?

ఆ) అనంతపురం, ఇతర జిల్లాలలో నకిలీ, తక్కువ ప్రమాణం గల విత్తనాలను ఇసరఫరా చేయడం వల్ల రైతులు భారీఇ నష్టాలకు గురైన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

వ్యవసాయ శాఖ మంత్రి గారు ( శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి )

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం టి.ఎమ్.వి – 2 , జె.ఎల్. 24, కె – 6, నారాయణి, రెడ్ పొలాచి విత్తనాలు సరఫరా చేయడం జరిగింది. కాని కె-6, నారాయణాచి , రెడ్ పొలాచి విత్తనాల దిగుబడి మాత్రం బాగా వచ్చింది. కాని టి.ఎమ్.వి –2, జె.ఎల్.– 24 దిగుబడి మాత్రం చాలా తక్కువ వచ్చింది. కాబట్టి నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏజ్ ఓల్డ్ వెరైటీ వుండే టి.ఎమ్.వి –2, జె.ఎల్.– 24 లను వదలి పెట్టి, ఎక్కువ దిగుబడి యిచ్చే, కొత్త వెరైటీ విత్తనాలను సరఫరా చేసే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా?

రెండవ విషయం అనంతపురం జిల్లాలో 7 వేల 120 క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ చేశారు. ఎకరాకు 26 కెజి లు మాత్రమే కాపు వచ్చింది. నార్మల్‌గా ఎకరాకు 220 కెజిల వేరుశనగ దిగుబడి రావాల్సి వుంది. గత సంవత్సరం 400 కెజిలు వచ్చింది. అనంతపురం జిల్లాలో ఎక్కడా లేనంతగా రాష్ట్రంలో వేరుశనగ 8 లక్షల 52 వేల హెక్టార్సులో వేరుశనగ పంట వేయడం జరిగింది. ఈ దామాషా ప్రకారం 3 వేల కోట్ల రూపాయల నష్టం వచ్చింది. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం ఈఅని చాలా గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వాన్ని తమరి ద్వారా సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. వీళ్లకు రైతుల మీద నిజంగా చిత్తశుద్ధి వుంటే, ప్రేమ వుంటే , అంకిత భావం వుంటే ఎకరాకు రూ. 3 వేలు పరిహారం ఇస్తారా? ధన యజ్ఞం, జల యజ్ఞం పేరుతో లక్షలాది కోట్ల రూపాయల దుర్వినియోగం చేస్తున్నారు. కాబట్టి ఈ రూ. 3 వేలు రైతులకు పరిహారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మూడవ విషయం విత్తనాల కొరత వల్ల ఎక్కడ పడితే అక్కడ విత్తనాలు కొనుగోలు చేశారు. మేలి రకమైన విత్తనాలు ఇవ్వడం లేదు. సరైన అదనులో కూడా విత్తనాలు యివ్వడం లేదు. ముమ్వాకుల వ్యాధి, ఆకు మచ్చ తెగులు, ఆకు మడత తెగులు వంటి విపరీతమైన వ్యాధులు ఈ మధ్యకాలంలో వచ్చాయి. దాదాపు 4 లేక 5 ఏళ్లుగా ఇదే పని జరుగుతోంది. రైతులకు తీవ్రంగా పంట నష్టం జరుగుతోంది. నేను ప్రభుత్వాన్ని అడిగేది ఏమిటంటే ఈ వ్యాధి నిరోధక పెస్టిసైడ్స్ ముమ్వాకుల వ్యాధికి కనుక్కునేందుకు ఏమైనా రీసర్చ్ చేస్తున్నారా? కదిరిలో వుండే రీసర్చ్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేసే ఆలోచన ఏమైనా వుందా? వేరుశనగకు కమిషన్‌ను వేసి రైతులను ఆదుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం ఏమైనా చేస్తున్నదా? తమరి ద్వారా మంత్రి గారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 11.00

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, కొన్నింటికి సమాధానాలు గౌరవ సభ్యులే చెప్పినారు. ఎందుకంటే, ఆయన కూడా వేరు శెనగ పండించే ప్రాంతం నుండే వచ్చారు. వారు నాసి రకం విత్తనం అన్నారు. అది కరెక్ట్ కాదు. పొలిటికల్‌గా వారేదైనా మాట్లాడుకొని ప్రభుత్వ మీద బురద చల్లాలంటే, మేము చేయగలిగిందేమీలేదు. ముఖ్యంగా, పెసర్లు వచ్చేసి 14 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో రాష్ట్రంలో అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, మహబూబ్ నగర్ జిల్లాలలో ఎక్కువగా వేస్తారు. దీనికి 21 లక్షల మెట్రిక్ టన్నుల విత్తనం, 21 లక్షల క్వింటాల అవసరం ఉంటే, మేము కేవలం 8 1/2 లక్షల క్వింటాల విత్తనం మాత్రమే సరఫరా చేయగలిగాము. అంటే, కేవలం 39 శాతం విత్తనమే మేము సరఫరా చేసాము. మిగిలినదంతా రైతులే వేసుకున్నారు. మొత్తం పంటాంతా పోయింది. ఇక్కడనే కాదు, కర్నాటక రాష్ట్రంలో కూడా పోయింది. అక్కడికి మా యూనివర్శిటీ నుండి శాస్త్రవేతలు, వైస్–చాన్సలర్స్ కూడా వెళ్లారు. గుజరాత్ లోని నేషనల్ గ్రౌండ్‌నట్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ నుండి కూడా శాస్త్రవేత్తలు వచ్చినారు. వారు అధ్యయనం చేసి చెప్పిందేమిటంటే, ఒక పర్టికులర్ సీజన్లో 18 రోజులు ఎడతెరపలేకుండా వర్షాలు కురవడం వలన ఆ పూతంతా రాలిపోయింది. అదొకటైతే, మరొ 35 రోజులు డ్రైస్పెల్ వచ్చింది, ఈ

రెండు కారణాల వల్ల మొత్తం పంటంతా పోయింది. గౌరవ సభ్యులు చెప్పిన మరొకటి వాస్తవం. టిఎంవి-2, జెఎస్-24 ఎక్కువగా నష్టపోయింది. పొలాచీగాని, నారాయణ గాని, కె6 అనేది కాని, వాటికంటే కొంత మెరుగుగా ఉంది. కాని ఆ వెరైటీస్‌లో కూడా రావాల్సినంత రాలేదు. దీనిని కేంద్ర రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు కూడా రికమండ్ చేసినారు. ఈ టిఎంవి2 అనేది రెండు మూడు దశాబ్దాలుగా వేస్తున్నాం. కె6, నారాయణ రీప్లేస్ చేయాల్సిన అవసరం ఉందని గౌరవ సభ్యులకు కూడా తెలుసు. ఈ ఏడు కొంచెం ఎక్కువ సీడ్ ఇచ్చినాం. రాబోయే రోజుల్లో, దానిని ఎక్కువగా ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం.

మరొకటి, కదిరి రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ని ఇంప్రూవ్ చేస్తారా? అని గౌరవ సభ్యులు అడిగారు. దానికి కావాల్సిన నిధులను కూడా రిలీజ్ చేస్తున్నాం. More than that మరొకటి uncharitable remarks చేసినారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటారు. మీ ప్రేమ ఎక్కడ వాత్సల్యం ఎక్కడా అని అన్నారు. దయచేసి, మీరొకటి గుర్తుపెట్టుకోండి శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు, మీరు 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు, 7 సంవత్సరాలు పెట్టినపెట్టుబడి రాలేదు. అది మీరు కూడా ఒప్పుకుంటారు.

(షేం..షేం..అని అధికార పక్ష నాయకులు అన్నారు.)

షేం .. అంటానికి కూడా లేదు, పంటంతాపోయింది. ప్రకృతి వికటించింది పోయింది. మేము తప్పుపట్టడం లేదు, పోయింది. 9 సంవత్సరాలలో 7 సంవత్సరాలు పోయింది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి; మేము ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాము సార్.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: చెప్తానన్నా, నేను అది కూడా చెపుతానన్నా, మీరెంతిచ్చింది కూడా చెపుతాను. 9 సంవత్సరాలలో 7 సంవత్సరాలు పంట నష్టపోయినప్పుడు, రెండు సంవత్సరాలు మాత్రమే ఇన్సురెన్స్ ఇచ్చినారు. ఎంత ఇచ్చింది చెప్పండి మీరు. ఆ రోజు మేము మొత్తుకున్నాం, అయ్యా గ్రామాన్ని యూనిట్‌గా పెట్టండీ, ఇన్సురెన్స్‌గా తీసుకోండి అని, అది మీరు చేయలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా రెండుసార్లు నష్టపోతే, పోయిన సంవత్సరం రూ.376 కోట్లు.....

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సీడ్‌కి ఎకరానికి రూ.3 వేలిస్తారా? లేదా చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: (గౌరవ ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మీరు సమాధానం రాసివ్వండి నేను చదువుతాను, నాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

MR.CHAIRMAN: Raghunatha Reddy garu, Please.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, నేను గుర్తుకు తెస్తున్నాను. ఆ రోజు ఇన్సురెన్సు రూపంలో రూ.60 కోట్లు ఒకసారి, రూ.80 కోట్లు ఒకసారి నామమాత్రంగా ఇచ్చినారు. కేవలం ఒక్క అనంతపురం జిల్లాలోనే రూ.376 కోట్ల ఇన్సురెన్సు ద్వారా ఇచ్చినామా? లేదా? దయచేసి చెప్పండి. రూ.10 వేలు అప్పు తీసుకున్న వారికి రూ.8 వేలు ఇన్సురెన్సు ఇస్తున్నాం. ఈ రోజు రూ.9 వేలు కూడా ఇచ్చిన సందర్భాలున్నాయి. అదేవిధంగా మీరు ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరానికి కేవలం రూ.500 ఇచ్చినారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.18 వందలు ఇప్పించినారు. మేము ఒక్కటే మనవిచేస్తున్నాం, రూ.3 వేలు ఇవ్వండని ఈరోజు గౌరవ సభ్యులు అంటున్నారు. What is your stand? మీ లీడర్ వచ్చేసి రు.3 వేలు అన్నారు. ఆ క్రొత్త పార్టీ పెట్టినాయన వచ్చేసి రూ.3 వేలన్నారు. వీళ్లు రు.10 వేలు డిమాడు చేసినారు. బిజెపి వాళ్లు రూ.5 వేలు డిమాండు చేసినారు. మీరు అడిగినట్లు రాదు. ఇది సైన్టిఫిక్‌గా, ఇప్పటికే పంటల మీద ప్రయోగాలు జరిగినాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు, not only in Anantapur district in all districts 400 కిలోలు రావాల్సి ఉంటే, 26 కిలోలు, 50 కిలోలు, 120 కిలోలు ఒక్కొక్క జిల్లాలో వచ్చింది, నష్టపోయినారు. మేమేంటున్నామంటే, రూ.3 వేలు కాదు, రూ.2 వేలు కాదు.. ఎందుకంటే గ్రామాన్ని యూనిట్‌గా తీసుకున్నాం ఇన్సురెన్స్ క్రింద స్టేటంతా తీసుకున్నాం. ఆ నాలుగు జిల్లల్లో గ్రౌండ్‌నట్టే తీసుకున్నాం. ఏ రైతు ఎంత నష్టపోతే అంత నష్టపరిహారం ఇవ్వడానికి మేము తయారుగా ఉన్నాం, మీకేమైనా కడుపుమంటనా. మీకేమైనా బాధనా. రూ.3 వేలు మీరెందుకు అడుగుతారు. (గౌరవ ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) అమ్మపెట్టదంటా, అడుక్కుతిన్నివ్వదంటా. వదిలేయండి, మమ్ములను, రైతులను వదిలేయండి, మీకెందుకు?

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సీడ్‌కి రూ.3 వేలు ఇస్తారా? లేదా? చెప్పండి.

శ్రీ జి.తిప్పే స్వామి: ప్రభుత్వం అంతకంటే ఎక్కువిస్తుందని మంత్రిగారు చెపుతున్నారు, మళ్లా రూ.3 వేలని వారు అడగటం ఏమిటి?

MR.CHAIRMAN: Thippe Swamy the Minister has already answered the question. So, please sit down. Now, I pass on to the next question. The question is only concerned to the cultivation of groundnut in Anantapur district. The Minister has answered in a satisfactory manner. Therefore, the question is over.

**CORPORATIONS FOR B.C's DEVELOPMENT**

Q.No. 38 (1938)

MR. CHAIRMAN: Next question on B.C. Corporation has been withdrawn by the member.

**ఎస్.ఎస్‌టి ల సంక్షేమమం కోసం బడ్జెట్**

ప్రశ్న నెం. 39 (2156)
శ్రీమతి మసాల పద్మజ, శ్రీ పొగాకు యాదగిరి, శ్రీ బొమ్మిడి నారాయణరావు:

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గత 4 1/2 సంవత్సరాలలో ఎస్సీలు, ఎస్టీల సంక్షేమం కోసం కేటాయించిన మొత్తం బడ్జెటును ఖర్చు చేయలేదన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అందుకుగాల కారణాలేమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్)
అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. మసాల పద్మజ: అధ్యక్షా, నేను అడిగింది చిన్న క్వశ్చన్. నాలుగున్నర సంవత్సరాలలో అసలు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కేటాయించిన మొత్తం బడ్జెటును ఖర్చు చేయని విషయం వాస్తవమేనా? అందుకు గల కారణాలేవి? కాని దీనికి, లేదు, ఉత్పన్నం కాదని మంత్రిగారు సమాధానం ఇవ్వడం చూస్తే, మరి ప్రభుత్వం జవాబిచ్చేముందు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే, అన్నీ సత్యదూరమైన వాటిని వాస్తవాలుగా ఇవ్వడం జరిగింది. మరి గడిచిన నాలుగున్నర సంవత్సరాల సాంఘిక సంక్షేమ శాఖ బడ్జెట్ను చూస్తే, ఈ నాలుగు సంతవ్సరాలలో దాదాపు రూ.1,956.97 కోట్ల మేరకు కోత విధించారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ బడ్జెట్లో కూడా ఈ నాలుగు సంవత్సరాలలో దాదాపు రూ.444.91 కోట్ల మేరకు కోత విధించారు. మరొకసారి బడ్జెట్ను పరిశీలిస్తే అధ్యక్షా, 2004-05వ సంవత్సరంలో కేటాయించింది రూ.1,711 కోట్లు, అందులో ఖర్చుపెట్టింది రూ.1,550 కోట్లు. అలాగే, 2005-06వ సంవత్సరంలో చూస్తే, రూ.2,004.82 కోట్లు కేటాయిస్తే, రూ.1475.35 కోట్లు ఖర్చుపెట్టారు. 2006-07వ సంవత్సరంలో, రూ.2,670.68 కోట్లు కేటాయిస్తే, రూ.1972.25 కోట్లు ఖర్చుచేసారు. అలాగే, గిరిజన సంక్షేమ శాఖ బడ్జెట్ను కూడా చూస్తే, కేటాయించింది కొంచెం, దాంట్లో విడుదల చేసింది, ఖర్చు చేసింది చూస్తే, ఖర్చుచేసింది చాలా తక్కువని చాలా స్పష్టంగా కనిపిస్తుంది.

కాబట్టి, అలాంటి విషయాలను మరుగున పెట్టి లేదు అని సమాధానం ఇవ్వడం చాలా అవాస్తవం అధ్యక్షా. ఇంకొకటి, ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద గాని, ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద 16.2 పర్సెంటు అలాగే 6.6 పర్సెంటు Funds allocate చేయాలని ఉంది. దీనిని మోనిటర్ చేసి, ఇంప్లిమెంట్ చేయడానికే నోడల్ ఏజన్సీని పెట్టారు. మరి ప్రతి రెండు నెలలకు ఒకసారి, రెవ్యూచేసి, ఇంప్లిమెంట్ చేయాలి. మరి ఇంతవరకూ ఎన్నిసార్లు ఈ రెవ్యూ మీటింగ్స్ పెట్టారు? అలాగె 15 percent earmark funds every department కి కూడా కేటాయించాలి. మరి ఆ రకంగా ఇంతకుముందు మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అప్రాప్రియేట్ ఫండ్స్, ఇయర్ మార్క్ చేసిన ఫండ్స్ వెళ్లడం లేదని సమాధానంలో ఇచ్చారు. మరి ఇప్పటివరకు దానిని స్ట్రీమ్‌లైన్ చేసారా? ఆ నిధులను రాబట్టడంలో ప్రభుత్వం ఎక్కడైనా ఇలాంటి కేటాయించక పోవడం లాంటి విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? వస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఉ.11.10

అలాగే ఈ సంవత్సరం బడ్జెట్ చూస్తే 2008-09 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బి.సి. వర్గాల సంక్షేమానికి రూ. 43,191 కోట్లు కేటాయించారు. కాని ఆ మొత్తాన్ని ఖర్చుపెట్టలేకపోయారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ. 6997 కోట్లు, ఎస్.టి. సబ్ ప్లాన్ కింద రూ. 8750 కేటాయించవలసి ఉంది. మరి ఆ మొత్తాన్ని కేటాయించారా లేదా? దీనిపైన మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా .........

మిస్టర్ ఛైర్మన్ : చాలా అడిగారు. కూర్చోండి. మంత్రిగారిని సమాధానం చెప్పనీయండి....

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, వారు వేసిన ప్రశ్నను ఒకసారి చూడండి -- గత నాలుగున్నర సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బి.సి ల సంక్షేమం కోసం బడ్జెట్ మొత్తాన్ని ఖర్చు చేయని మాట వాస్తవమేనా అని అడిగారు. మొత్తం బడ్జెట్ ఖర్చు చేయకపోతే, ఈ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు ఏ విధంగా నిర్వహించబడుతున్నాయి? స్కాలర్‌షిప్పులను ఎట్లా మంజూరు చేస్తున్నాము? ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఎలా జరుగుతున్నాయి అనుకున్నారు. మొత్తం బడ్జెట్ ఖర్చు పెట్టలేదని అన్నారు కాబట్టి నా సమాధానంలో లేదండీ అని చెప్పాను. కాని ఒకసారి బడ్జెట్ రిలీజెస్ చూసినట్లయితే ఏ యే పద్దుల కింద మేము ఖర్చు పెట్టలేకపోయామో తెలుస్తుంది. ఇందిరమ్మ గ్రామాల్లో ల్యాండ్ అక్విజిషన్ కింద 2006-07, 2007-08 సంవత్సరాల్లో దాదాపు రూ.498 కోట్లు ఖర్చు పెట్టలేకపోయాము. దానికి కారణం ఆ గ్రామాల్లో ప్రభుత్వ భూమి లభించడం వల్లనే. ఆ గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ స్థలాల్లో పట్టాలిచ్చాము. అందువల్ల ఈ రెండు సంవత్సరాల్లో రూ. 498 కోట్లు ఖర్చు పెట్టలేకపోయిన మాట వాస్తవం. అదే విధంగా వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ మరియు హడ్కో సంస్థ నుండి 2005-06, 2006-07 సంవత్సరాల్లో మనకు రావలసిన రూ.218 కోట్లు రాలేకపోయినా, వాటిని బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో చూపించాము, అయితే నిధులు రాని కారణంగా ఖర్చు పెట్టలేకపోయాము. అదే విధంగా కేంద్ర ప్రతిపాదిత పథకాల కింద కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు రాలేదు. ఈ నాలుగు సంవత్సరాల్లో దాదాపు రూ.1152 కోట్లు వస్తాయని అనుకున్నాము. సహజంగానే ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా కేంద్ర నిధుల్ని ఎక్కువగానే expect చేస్తుంది. కాని రూ.1152 కోట్లకు గాను మనకు వచ్చింది రూ. 756.42 కోట్లు మాత్రమే. కాబట్టి మిగిలిన రూ. 395.58 కోట్లు అనుకున్న ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం నుండి రిలీజ్ కాలేదు. అంతే తప్ప, సాంఘిక సంక్షేమానికి సంబంధించిన విద్యార్థుల విద్యను ఏ విధంగానూ మేము అశ్రద్ధ చేయలేదని తెలియచేసుకుంటున్నాను. గత నాలుగు సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన రిలీజెస్ కనుక మనం ఒకసారి చూసినట్లయితే, 2000-01 సంవత్సరంలో అంటే అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు రూ. 85.99 కోట్లు వస్తుందని అంచనా వేయగా రూ. 31 కోట్లు మాత్రమే వచ్చింది. 2001-02 సం.లో వాళ్లు రూ. 104 కోట్లు expect చేస్తే, రూ.64 కోట్లు మాత్రమే వచ్చింది. ఇలా మనం అనుకున్న దాని కన్నా తక్కువ రావడం అనేది ఎప్పటి నుండో జరుగుతూ వస్తున్నదే. అదే విధంగా 2002-03 సం.లో రూ. 130 కోట్లు expect చేస్తే, రూ. 58 కోట్లు వచ్చింది. అంటే 2000-01 సం. నుండి 2003-04 సంవత్సరాల వరకు రూ. 207.81 కోట్లు మాత్రమే వచ్చింది. అంటే తెలుగుదేశం ప్రభుత్వం expect చేసిన దాని కన్నా చాలా తక్కువగా వచ్చింది. అయితే ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రూ. 721.52 కోట్లు మనకు కేంద్రం నుండి రావడం జరిగింది. ఈ నాలుగు సంవత్సరాల బడ్జెట్ ఎస్టిమేట్స్, ఖర్చు చూసినట్లయితే విద్యార్థుల భవిష్యత్తుకు గాని, విద్యార్థుల విద్యాభివృద్ధికి గాని, వసతి గృహాల నిర్వహణ విషయంలో కాని మనం ఎంత అయితే అలొకేట్ చేశామో, ఆ మొత్తం అంతా ఖర్చు చేయడం జరిగింది. అయితే ఇందిరమ్మ గ్రామాల్లో ప్రభుత్వ భూముల లభ్యత వల్ల, కేంద్ర ప్రతిపాదిత స్కీమ్‌ల కింద కేంద్రం నుండి రావలసిన మొత్తంలో నిధులు రాకపోవడం వల్ల, హడ్కో నుండి రావలసిన నిధులు రాకపోవడం --ఈ మూడు కారణాల వల్ల మనం ఖర్చు పెట్టలేదన్న విషయం వాస్తవం. కాబట్టి వీటిని గౌ.సభ్యులు దయచేసి గమనించాలని కోరుతున్నాను.

శ్రీ పొగాకు యాదగిరి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మంత్రిగారి లిఖితపూర్వక సమాధానంలో లేదండీ, సాంఘిక సంక్షేమానికి బ్రహ్మాండంగా ఖర్చు పెట్టామంటున్నారు. నేను మీ ద్వారా మంత్రిగారిని డైరక్టుగా అడుగుతున్నాను. పెద్దలు రోశయ్యగారు కుదించి, కుదించి చాలా జాగ్రత్తగా నిధులు కేటాయిస్తూ ఉంటారు. ఆ వచ్చిన కొద్ది మొత్తాన్ని మీరు ఖర్చు పెట్టకుండా కోత విధిస్తున్నారు. ఎలా అంటే, 2004-05 సంవత్సరంలో 48 కోట్ల రూ.లు, 2005-06 సం.లో 163 కోట్ల రూ.లు, 2006-07 సం.లో రూ.118 కోట్లు, 2007-08 సం.లో 115 కోట్ల రూ.లు ఈ రకంగా మొత్తం రూ. 447 కోట్ల మేరకు బడ్జెట్‌లో కోత విధించారా లేదా మంత్రిగారు చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అసలు మీరు ఎక్కడ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు? ఎస్సీకు 16.5 శాతం నిధులు కేటాయించాలి. ఆ విధంగా

కేటాయిస్తున్నారా? 80 శాతం ఉన్న వాళ్లకు నాలుగైదు శాతం నిధులు కేటాయిస్తారా? నిధుల్లో కోత ఎందుకు విధిస్తున్నారు? ఎస్సీ, ఎస్టీ, బి.సి. సంక్షేమ రంగాలకు కేటాయించవలసిన నిధుల్ని ఎక్కడకు మరలిస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, నేను చాలా విపులంగా ఏయే పద్దుల కింద నిధులు ఖర్చు పెట్టలేకపోయామో చెప్పాను. మేము ఎంతెంత నిధులు కేటాయించాము, ఎంతెంత ఖర్చు పెట్టామో ఒకసారి చూడండి. 2000-01 సం.లో వారు కేవలం రూ. 475.96 కోట్లు ఖర్చు పెడితే, మేము రూ. 788.70 కోట్లు ఖర్చు పెట్టాము. 2001-02 సంవత్సరంలో వాళ్ల రూ. 599 కోట్లు ఖర్చు పెడితే, మేము రూ. 662.47 కోట్లు ఖర్చు పెట్టాము. 2002-03 సం.లో రూ. 550.72 కోట్లు ఖర్చు పెడితే మేము రూ. 962.69 కోట్లు ఖర్చు పెట్టాము. 2003-04 సం.లో వాళ్ల రూ. 807 కోట్లు ఖర్చు పెడితే, మేము రూ.1457.63 కోట్లు ఖర్చు పెట్టాము. ఆ విధంగా ఎంత తేడా ఉందో గమనించవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు......

(అధికారపక్ష సభ్యులు బల్లలను చరిచారు)

కాబట్టి వాళ్ల హయాం మా హయాం చూసినట్లయితే ఎలొకేషన్‌లో గాని, ఎక్స్‌పెండేచర్‌లో గాని చాలా వ్యత్యాసం ఉంది. అయితే మేము ఎక్కడెక్కడ ఖర్చు పెట్టలేదో చాలా నిజాయితీగా ఒప్పుకున్నాము. అయితే వారు తమ ప్రశ్నలో మొత్తం బడ్జెట్ కేటాయింపుల్నే ఖర్చు పెట్టలేదు అని అన్నారు కాబట్టి అది తప్పు అని చెప్పాను. బడ్జెట్ నిధులు ఖర్చు పెట్టకపోతే ఇప్పటివరకు హాస్టళ్ల నిర్వహణ ఏ విధంగా సమర్థవంతంగా జరుగుతున్నట్లు? కాబట్టి మీరు ప్రశ్న వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలి....

(శ్రీ పొగాకు యాదగిరి, డా.ఎం.పద్మజల నుండి అంతరాయం)

అన్నీ ఫిగర్స్ ఆన్ రికార్డు ఇచ్చాను. సంక్షేమ రంగంలో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ రంగాలకు ఏ విధమైన నిధుల కొరత లేదు. అయితే ఎక్కడెక్కడ నిధులు ఖర్చు పెట్టలేకపోయామో తమకు కారణాలను సవినయంగా వివరించడం జరిగింది.

ఉ.11.20

<u>జంతు సంరక్షణ కేంద్రంలో పనిచేస్తున్న ఎన్.ఎమ్.ఆర్‌ల సర్వీసుల క్రమబద్ధీకరణ</u>

ప్రశ్న నంబరు 40 (1953) శ్రీ తెలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి;

గౌ. అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) ప్రభుత్వ ఉద్యోగులుగా గత పదిహేను సంవత్సరాలుగా సంరక్షణ ఎనిమల్ సెంటరులోను, శ్రీ వెంకటేశ్వర జూలోనూ పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్.లను విలీనం చేయడానికి ప్రభుత్వం వద్ద ఏమైన ప్రతిపాదనలు ఉన్నాయా?

(ఆ) అయితే, ఇప్పటి వరకు వారి సర్వీసులను క్రమబద్ధీకరించకపోవడానికి గల కారణాలేమిటి?

అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు) :

(అ) లేదండీ

(ఆ) ప్రస్తుతం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర జూ పార్కులో సుమారు 60 మంది వ్యక్తులు చిన్న కంట్రాక్టర్లుగా (కంట్రాక్టు కార్మికులుగా) పనిచేస్తున్నారు. వారు ఎన్.ఎం.ఆర్.లు కాదు.

22-04-1994 తేదీ గల ఆర్థిక, ప్రణాళిక శాఖ జి.ఓ. ఎం.ఎస్. నం.212 లోని నిబంధనలను దృష్టిలో ఉంచుకుంటూ 15-04-2008 తేదీ గల ఓ.ఎ. నం.2482 /2002 లో హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునల్ ఉత్తర్వులను పురస్కరించుకుని ఈ విషయాన్ని ఇదివరకే పరిశీలించి, సదరు జి.ఓ. చిన్న కంట్రాక్టర్లకు వర్తించదని, అందువలన ఏ పథకం కింద క్రమబద్ధీకరణకు వారు అర్హులు కారని సవివరమైన ఉత్తర్వులను జారీ చేయడమయింది.

శ్రీ తెలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, తిరుపతిలోని జూ కు సంబంధించి జరుగుతున్న వివరాలను మంత్రిగారు సమాధానం రూపంలో వేరే చెప్పారు. కాని అక్కడ ఉన్న వాస్తవాల్ని దృష్టిలో ఉంచుకుని చెప్పడం లేదు. నేను పిల్లలతో తిరుపతి వెళ్లినపుడు జూ కు వెళ్లడం జరిగింది. జూ లో వారు క్లియర్‌గా చెప్పింది ఏమిటంటే, ఎన్.ఎం.ఆర్.లుగానే మమ్మల్ని గుర్తించి, జీతాలిచ్చి, ప్రభుత్వం వాడుకుంటున్నదన్నారు. పెట్టీ కంట్రాక్టర్లు ఎవరూ లేరు. గత 18 సంవత్సరాలుగా మేము ఇలా పనిచేస్తున్నాము అని చెప్పారు. రెస్క్యూడ్ ఎనిమల్స్ అంటే సర్కస్‌ల నుండి తీసుకుని వచ్చి సంరక్షిస్తున్న జంతువుల్ని, అలాగే ఎస్.వి.. జూలో ఉన్న జంతువుల్ని కాపాడటానికి వారిని నియమించిన విషయం వాస్తవమా కాదా? అయితే మధ్యలో ఈ చిన్న చిన్న కంట్రాక్టర్స్ ఎలా వచ్చారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : అధ్యక్షా, గౌ.సభ్యులు తాను పిల్లలతో జూ కు వెళ్లినపుడు అక్కడి ఉద్యోగులు ఏదో చెప్పారని అన్నారు. అట్లా కాదండీ. ఇదిగో చూడండి this is the copy of the appointment as petty contractors. వారిని పెట్టీ కంట్రాక్టర్స్‌గానే అపాయింట్ చేశాము. ఏదైనసరే, మీకు తెలుసు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు చాలా దయామయులు, అంచేత జూ లో పనిచేసే ఆ 60 మంది ఉద్యోగస్తుల సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేసే విషయానికి సంబంధించి ముఖ్యమంత్రిగారి దగ్గర ప్రతిపాదన ఉంది. అక్కడ నుండి పాజిటివ్‌గానే వస్తుందని నేను ఆశిస్తున్నాను.

శ్రీ తెలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వానికి ఒక చిన్న విన్నపం.....

మిస్టర్ ఛైర్మన్ : లేదండీ కూర్చోండి. Now Tea-Break .

( టీ విరామం కొరకు సభ ఉదయం 11 గం.22 ని.లకు వాయిదా పడింది)

ఉ. 11.50

(తేనేటి విరామానంతరం సభ ఉ. 11.58 గంటలకు తిరిగి సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు).

MR. CHAIRMAN: Statements to be laid in the Agenda are deemed to have been laid.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రములు</u>

1. A copy in each of the Andhra Pradesh Gazette Notification Nos. 71 & 71, dated 30-9-2008 and 76, dated 21.11.2008 issued by General Administration (Elections-A) Department regarding the corrections to the Commission's order No. 46, dated 31.5.2007, as required under Section 10 (3) of the Delimitation Act, 2002.

2. A copy of the 37th Annual Report and Accounts of Non-Conventional Energy Development Corporation of Andhra Pradesh Limited for the year 2005-2006, in compliance with Section 619-A(3) of the companies Act, 1956.

3. A copy in each of the 26th and 27th Annual Reports and Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the years 1998-1999 & 1999-2000, in compliance with Section 619 (2) of the Companies Act, 1956, along with the reasons for delay.

Now, announcements.

<u>ప్రకటనలు</u>

<u>**i)** కార్మిక శాఖ మంత్రి కార్యక్రమ ప్రదానము గురించి</u>

Now, I am to announce to the House that the Hon'ble Chief Minister of Andhra Pradesh has delegated the subject of Sri G.Vinod, Minister for Labour, Employment, Factories & Boilers to Smt. J. Geetha Reddy, Minister for Major Industries for the purport/purpose of business in the Legislative Council on 05th December, 2008.

<u>**ii) 3.12.2008** న జరిగిన కొందరు గౌరవ సభ్యుల అరెస్టు</u> మరియు <u>విడుదల గురించి</u>

I am to announce to the House that Sarvasri. Vitapu Balasubrahmanyam, K.S.Lakshmana Rao, Dr. K.Nageswar, Katcha George Victor, Dachuri Rami Reddy along with others were arrested at 14.00 hrs. on 03rd December, 2008 in Cr.No. 408/2008 Under Section 151 Cr.P.C. of Gandhi Nagar Police Station, while they organized a public meeting at Indira Park and tried to proceed towards Andhra Pradesh Legislative Assembly. Later, they were released on the bail on the same day.

Sri Puvvada Nageswara Rao garu please start.

మ. 12.00

<u>ప్రత్యేక ప్రస్తావనలు</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ రోజు గిట్టుబాటు ధరలు, కరెంటు కోత, తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను రాష్ట్ర శాసన సభ, శాసన మండలి దృష్టికి తీసుకురావడానికి ఆంధ్ర దేశంలో అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో, ఆంధ్ర దేశం నలుమూలల నుండి రైతులు హైదరాబాద్‌కి వస్తున్నారు. వారి బాధలు చర్చించడానికి కావలసినటువంటి సమయాన్ని కేటాయించమని మిమ్మల్ని ఈ సందర్భంగా కోరుతున్నాను. వారి సమస్యలు వెలుగులోకి రావాల్సిన అవసరమెంతైనా ఉందని భావిస్తూ, మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ రోజు చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, గొర్రెలు, మేకల పెంపకం దార్లు, మత్స్యకారులు, క్షౌర వృత్తిదారులు, రజక వృత్తిదారులు, ఇతర వృత్తులకు సంబంధించిన వృత్తిదారుల సమస్యలకు సంబంధించినవారు, వారి సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమాన్ని చేస్తున్నారు. జనాభా ప్రాతిపదికన వృత్తిదారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, వృత్తిదారుల సమస్యల అధ్యయనానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, బి.సి. ఉపసంఘం సిఫారసుల మేరకు ప్రతి వృత్తి దారుడికి లక్ష రూపాయలు సబ్సిడీతో కూడిన ఋణ సౌకర్యం కల్పించడం, వృత్తుల వారీగా రాష్ట్ర ఫెడరేషన్ ఏర్పాటు చేసి, బడ్జెట్‌లో నిధులు కేటాయించి, ఖర్చు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన వృత్తి దారులందరికీ ఎక్స్‌గ్రేషియాను కనీసం రెండు లక్షల రూపాయలు చెల్లించాలని, ప్రతి కుటుంబానికి రెండున్నర ఎకరాలు మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి బి.సి. విద్యార్థి స్కాలర్ షిప్ ఫీజు రీ-ఎంబర్స్‌మెంట్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న 70వేల బ్యాక్‌లాగ్ పోస్టులు, బార్బర్లు, దోభీ, వైద్య పోస్టులు భర్తీ చేయాలని, భూస్వాములు, పెత్తందార్ల దాడుల నుంచి కాపాడడానికి ప్రత్యేక సామాజిక రక్షణ చట్టం తీసుకురావాలని, డిమాండు చేస్తూ ఈ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నాం అధ్యక్ష. తమరి ద్వారా ఈ మెమోరాండాన్ని ప్రభుత్వానికి పంపిస్తున్నాను. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునే విధంగా తమరు చొరవ చూపించాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కే. ఆర్. అమోస్ : అధ్యక్షా, మేదర సంఘం తరఫున సమస్యలమీద రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. అది ప్రజెంట్ చేస్తున్నాను.

(పిటీషన్‌ని పంపించారు)

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, (1) ప్రకాశం జిల్లాలో ఒక డీ.ఓ.గారు చేసిన తప్పు వల్ల మొత్తం 204 మందికి, 2 సంవత్సరాల నుండి గ్యాప్ పీరియడ్ ఏర్పడి, జీతాలు రాక ఇబ్బంది పడుతూ, ప్రభుత్వం చుట్టు తిరిగి, తిరిగి వేసారిపోయి ఒక పిటీషన్‌ని ఇచ్చారు. దాన్ని పిటీషన్ కమిటీకి పంపించమని కోరుతున్నాను.

(2) అలాగే టంగుటూరి మండలంలో పి.ఎఫ్. 6 లక్షలు దుర్వినియోగం అయింది. దీనిని కూడా పిటీషన్ కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్స్‌ని పంపించారు)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, రాయలసీమ రీజియన్‌లోని నాల్గవ జోన్‌లో 95వ బ్యాచ్ ఎస్.ఐ.లు, 13 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. 12 సి.ఐ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జీ.వో. ఎం.ఎస్. 281 ప్రకారం కూడా పోలీస్ పోస్టులు ఎన్‌హాన్స్ చేయాల్సిన అవసరం ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకుని 95 బ్యాచ్ ఎస్.ఐ.లను సీనియారిటీ ప్రకారం ఆ పోస్టులకు భర్తీ చేయవలసిందిగా తమరి ద్వారా కోరుతూ పిటీషన్ సమర్పిస్తున్నాం.

(పిటీషన్‌ని పంపించారు)

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, కారంపూడి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్నటువంటి ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం, ఆక్రమణలను తొలగించవలసిందిగా పిటీషన్‌ను సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ని పంపించారు)

కమిటీ నివేదిక సమర్పణ

SRI B. KAMALAKER RAO, MEMBER OF THE JOINT HOUSE COMMITTEE TO EXAMINE THE EDUCATIONAL AND CULTURAL NEEDS OF TELUGU PEOPLE RESIDING IN OTHER STATES: Mr. Chairman, Sir,

"I beg to present on behalf of the Hon'ble Chairman the Interim Report" of the Joint House Committee to examine the educational and cultural needs of Telugu People residing in other states"

MR. CHAIRMAN: Report presented.

SRI B. KAMALAKER RAO: Now I request the Hon'ble Chairman kindly to give me a couple of minutes to explain the salient points of the Report to the august House.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 8 కోట్లమంది తెలుగు ప్రజలు ఉన్న ప్రాంతంగా నిర్ణయించబడిన సమయంలో, ప్రవాసాంధ్రులు కూడా దాదాపు 8 కోట్ల కంటే ఎక్కువ ఉన్నారని ఒక అంచనా. కానీ, తమిళనాడు రాష్ట్రంలో ప్రత్యేకించి 35 నుంచి 45 శాతం తెలుగు వాళ్ళు ఉన్నారు. అక్కడ పరిస్థితుల దృష్ట్యా వాళ్ళు తమిళులుగానే పరిగణించబడుతున్న పరిస్థితులు ఉన్నాయి. కాగా, కేవలం అక్కడ ఏడు శాతం తెలుగు ప్రజలు మాత్రమే ఉన్నారని గుర్తించబడిన సమయంలో, ప్రవాసాంధ్రుల గురించి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో విద్యా, సాంస్కృతిక విషయాల పరిరక్షణ నిమిత్తం కమిటీని నియమించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ కమిటీకి తమరు అధ్యక్షత వహించి, కమిటీకి ఔన్నత్యం తెచ్చినందుకు కూడా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ ఆధ్వర్యంలో మేము మూడు రాష్ట్రాలను, ఐదు రోజులు పర్యటించడం జరిగింది. మీ ఆధ్వర్యంలో చాలా హెక్టిక్ ప్రోగ్రాం జరిగింది. మీరు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని, మెంబర్లందరూ ఉండాలని, పేరు పేరునా మీరే వాళ్ళందరినీ పిలిచి, కమిటీ పర్యటనలో భాగస్వాములను చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాల్లోని గవర్నర్లను, ముఖ్యమంత్రులను కలిసి, ప్రవాసాంధ్రుల కష్టనష్టాలకు సంబంధించిన విషయాలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కమిటి, ఒరిస్సా రాష్ట్ర మంత్రులతో సమావేశమై ప్రవాసాంధ్రుల విషయాలపై కూలంకషంగా చర్చలు జరిపాము. మన గవర్నమెంట్‌కు చాలా సహాయకారిగా, ఎన్నో నిర్ణయాలు తీసుకొని ఒక అవగాహనకు వచ్చే దిశగా, చర్చలు జరిగాయని తెపేందుకు చాలా సంతోషిస్తున్నాను. మీ ఆధ్వర్యంలో మన కమిటీ అన్ని విషయాలను కూలంకషంగా చర్చించి, ఒక కాన్సెన్‌సెస్‌కి వచ్చిన పరిస్థితి చాలా ముదావహం. అదేవిధంగా తమిళనాడులో తెలుగు వారు చాలా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోంటున్నారన్న విషయం తెలిసి, అక్కడి విద్యాశాఖ మంత్రి మరియు స్పీకర్ గారి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్లాము. తమిళనాడు విద్యా సాంస్కృతిక శాఖలతో చర్చలు జరిపి, అక్కడ కూడా చాలా విషయాల్లో అవగాహనకు వచ్చిన విషయం హర్షదాయకమైనటువంటిదని తెలియజేస్తున్నాను. కమిటీ, మీ నేతృత్వంలో మూడు రాష్ట్రాలను పర్యటిస్తున్నప్పుడు రాత్రనక, పగలనక ఎన్నో కష్టాలకు ఓర్చి, ప్రయాణంలో అసౌకర్యాలు కల్గినప్పటికీ, ఎంతోమంది తెలుగువాళ్ళను, ఎన్నో ఇన్‌స్టిట్యూషన్ల వారిని కలిసి, అనేక విషయాలపై సేకరించిన సమాచారాన్ని, పరిగణనలోనికి తీసుకున్న అంశాలన్నింటినీ ఆయా ప్రభుత్వాల దృష్టికి తీసుకు వచ్చాము. అలాగే, వాళ్ళ దగ్గర ఉన్న అంశాలపై మనం కూడా చర్చించి, ఒక రూపానికి తీసుకువచ్చి, ఒక ఇంటీరియం రిపోర్టుని సభ దృష్టికి తీసుకువస్తున్నామంటే, గవర్నమెంటు వీటన్నింటిని త్వరగా పరిశీలించి, ఏప్రియల్ నుండి క్రొత్త విద్యా సంవత్సరం రాబోతున్నందున అక్కడి విద్యార్థులకు అవసరాలు చాలా ఉన్నందున మనం ఫైనల్ రిపోర్ట్ వచ్చే వరకు ఆగకుండా, ఇంటీరియం రిపోర్ట్‌లో ఉన్న అంశాల్ని ఇప్పుడే సభ దృష్టికి తీసుకువస్తే, పరిష్కార మార్గాలు లభిస్తాయనే అభిప్రాయంతో, మీ ఆధ్వర్యంలో మనమంతా 4, 5 సార్లు డిపార్టుమెంట్ అధిపతుల దృష్టికి పలు అంశాలను తీసుకు వచ్చాము. ఈ విషయాలన్ని గ్రహించినట్లయితే, నాకు

తెలిసినంతవరకూ ఇంత కూలంకషమైన రిపోర్టు 5 రోజుల పర్యటనలో, 3 రాష్ట్రాలు తిరిగి, భోజనాలు లేక..... ఒక రాత్రి మన చుక్కా రామయ్యగారికి భోజనం కూడా దొరకలేదు. పర్యటనలో రాత్రి 11 గంటల వరకు మనమంతా కష్టపడి పని చేసి, ఒక సమగ్రమైన ఇంటీరియం రిపోర్టుని ఇచ్చినందుకు చాలా సంతృప్తికరంగా ఉంది. దీనిని గవర్నమెంటు తప్పకుండా పరిగణనలోనికి తీసుకుని, సరైన పరిష్కారం చేస్తుందని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, చాలా విషయాల చర్చలలో మీరు గవర్నమెంటు పరంగా మద్దతు ఇచ్చారు. దీనితో గవర్నమెంటుకు రాబోయే కాలంలో, ఈ రాష్ట్రాలలో మనం మాట్లాడే విధానాలకి స్పష్టత వచ్చింది. ఒక మార్గదర్శకం కూడా వచ్చింది.

మ.12.10

ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని సముచిత పరిష్కారం ఇచ్చే దిశగా గవర్నమెంటు ముందుకు వచ్చి చేస్తే చాలా సంతోషంగా వుంటుంది.

## ప్రభుత్వ బిల్లులు

### i) 2008, ఆంధ్ర ప్రదేశ్ ద్రవ్య బాధ్యత బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు
### (ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 be taken into consideration"

MR.CHAIRMAN: Motion moved. Now the Minister for Finance will explain the salient features of the Bill.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. అంటే స్థూలంగా చెప్పాలంటే 2005 లో ఈ చట్టం చేశాం. ప్రతి సంవత్సరం ఆర్థిక క్రమశిక్షణ కాపాడుకుంటూ ఉంటే, కేంద్రం కొంత ఇన్సెంటివ్స్ ఇస్తూ వుంటుంది. మన రాష్ట్రానికి సంబంధించి ఇప్పటి వరకూ మనం ఎఫ్.ఆర్.బి.ఎం.లో పెట్టుకున్న ఏ కండిషన్సునూ వైలేట్ చేయకుండా ఉండటమే కాకుండా, ఓవర్ డ్రాఫ్ట్‌కి గాని, వేస్ అండ్ మీన్స్‌కి గాని ఈ నాలుగు సంవత్సరాల ఎనిమిది మాసాల కాలంలో ఏ ఒక్క నిమిషం వెళ్లకుండా యిప్పటి వరకూ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాము. అయితే 2008-09 బడ్జెట్ అంచనాలకు సంబంధించి అంతర్జాతీయంగా కొన్ని మార్పులు, ఆర్థిక రంగంలో మాంద్యం వచ్చాయి. అంతేగాకుండా యిక్కడ భూముల విలువ బాగా పడిపోవడం ఈ అన్నిటి కారణాల వల్ల కొంత ఆదాయం తగ్గింది. ఈ ఆదాయాన్ని భర్తీ చేసుకోవడం కోసం ప్రజల మీద పన్నులు వేయాలి. దానికి మేము ఎప్పుడూ కూడా తయారుగాలేము. గత 4 సంవత్సరాల కాలంలో కొత్తగా ప్రజల మీద ఒక్క రూపాయి కూడా పన్నులు వేయకుండా నడిపాము. ఈ సంవత్సరం కూడాఎన్ని ఇబ్బందులు ఎదురైనా అలాగే నడపాలని కృత నిశ్చ యంతో వున్నాము. అయితే మార్గాలేమిటని ఆలోచించినపుడు గత మూడు సంవత్సరాలు ప్లానింగ్ కమిషన్ వారు, కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి ప్రతి రాష్ట్రంలోనూ వుండే పరిస్థితులు, వాళ్ల ప్లాన్ ఎక్స్‌పెండిచర్, అభివృద్ధి, మంచి చెడు చూసి మీరు ఈ సంవత్సరం మీ సొంత ఆదాయం, కేంద్రం యిచ్చే డివల్యూషన్ రెండూకాక ఇంత మేరకు అప్పు తెచ్చుకోవచ్చునని ఒక సీలింగు పెడతారు. 5 వేలో , 9 వేలో, 10 వేలో అని. అలా పెడితే మనం అంత మేరకు కూడా అప్పు తేకుండా , తక్కువ అప్పు తెచ్చి వ్యవహారాలు యింతవరకూ నడుపుతూ వచ్చాం . ఆ 3 సంవత్సరాలలో కూడా మనకు అవకాశం వున్నప్పటికీ అప్పు తెచ్చుకోకుండా కార్యక్రమాలు నడిపాం కాబట్టి ఇప్పుడు ఒక ప్రత్యేకమైన పరిస్థితి దాపురించింది కాబట్టి ఈ చట్ట సవ

రణ ద్వారా అడిగేది, ఈ మూడు సంవత్సరాలలో క్యుములేటివ్‌గా మాకు ఎంత అవకాశం వుందో ఆ మొత్తం తెచ్చుకోవడానికి అవకాశం యివ్వండని కోరడమే దీని లక్ష్యం .

దీనిలో ఒకటి. గౌరవ సభ్యులు మనవి చేస్తున్నాను. ఇందులో ఒక్క పైసా కూడ రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌కు వాడము. చట్టం సవరణ చేశాక కేంద్ర ప్రభుత్వం దీనికి ఆమోదం తెలపాలి. మన ముఖ్యమంత్రి గారు వెళ్లి ప్రధాన మంత్రితో, ఆర్.బి.ఐ. గవర్నర్‌తో, ప్లానింగ్ కమిషన్ వారితో, చిదంబరం గారితో వీరందరితో మాట్లాడారు. ఇది మొత్తం దేశం అంతటా వుంది. కేంద్రానికి కూడా వుంది. కనుక మీరు రండి, మీ రిక్వెస్టును పరిశీలిస్తాము అన్నారు. కనుక చట్టం సవరణ చేసుకుని మనం వారి వద్దకు వెళ్లాలి. దీనిలో ఈ సవరణ ద్వారా మనకు వచ్చేది రూ. 5,966 కోట్లు. మరొక సారి సభకు మనవి చేసేది, ఒక్క రూపాయి కూడా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌కు అనగా రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ కింద వాడము. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కింద వాడతాము.

2004-05 లో మనం ఎఫ్.ఆర్.బి.ఎం. చట్టంలో పెట్టుకున్న దాని ప్రకారం రూ. 8,192.23 కోట్లు మనం తెచ్చుకో వచ్చు, తెచ్చుకున్నాము. 2005-06 లో మరొక రూ. 8,591.60 కోట్లు మనం తెచ్చుకోవచ్చు. కాని మనం పొదుపరితనంగా వుండి రూ. 8,299.85 కోట్లు మాత్రమే మనం తెచ్చుకున్నాము. తెచ్చుకోవడానికి అర్హత వుండి వదలిపెట్టినటువంటి బ్యాలెన్సు రూ. 291.79 కోట్లు. 2006-07 లో మనం ఎఫ్.ఆర్.బి.ఎం. ప్రకారం రూ. 9,124.96 కోట్లకు అవకాశం వున్నప్ప టికీ మనం యాక్చ్యువల్‌గా తెచ్చుకున్నది చాలా తక్కువ. అది రూ. 5,643.85 కోట్లు. అంటే ఆ ఒక్క సంవత్సరమే బ్యాలెన్సు రూ. 3,481.11 కోట్లు. 2007-08 లో అలాగే రూ. 9,789.01 కోట్లు అయితే, మనం రూ. 8,787.03 కోట్లు తోనే సరిపె ట్టాము. దానిలో రూ. 1000 కోట్లు మిగిలింది. ఇవన్నీ కలిపితే రూ. 4774 కోట్లు. 2008-09 లో మనం ఎఫ్.ఆర్.బి.ఎం. ప్రకారం రూ. 10,848.95 కోట్లు తెచ్చుకోవడానికి అనుమతి యిచ్చారు. దానిలో రూ. 1191.31 కోట్లు బ్యాలెన్సు వుంది. గత మూడు సంవత్సరాలూ ఈ సంవత్సరం కూడా కలిపితే రూ. 5,966 కోట్లు అవుతుంది.

నేను మనవి చేసేది, అసలు మా ప్రభుత్వానికి వున్న నమ్మకం ఏమిటంటే, ప్రతి రూపాయినీ దేశాభివృద్ధికి, రాష్ట్ర సుసంపన్నతకోసం ఖర్చు పెట్టాలి. 2004-05 నుంచి 2008-09 బడ్జెట్ ఎస్టిమేట్స్‌తో కలిపి. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 53,605.69 కోట్లు. కాని మనం అప్పు తెచ్చింది రూ. 33,435.67 కోట్లు అంటే పర్సెంటేజ్ లెక్కలు వేస్తే క్యాపిటల్ ఎక్స్ పెండిచర్, అప్పు తెచ్చిన ప్రతి రూపాయీ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు ఖర్చు పెట్టడమే కాకుండా మన సొంత రీసోర్సెస్ నుంచి కూడా 60 పర్సెంట్ ప్లస్ 32 , అంటే, 160.32 పర్సెంట్ యిప్పటి వరకూ మన రాష్ట్రంలో 4 సంవత్సరాల 8 మాసాల కాలంలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెట్టాం. ఇది ఏ రాష్ట్రానికైనా ఆరోగ్యకరమైన మాట.

అంతేగాకుండా మామూలుగా రాష్ట్ర ప్రభుత్వాలకు వారి వారి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, కేంద్రం, ప్లానింగ్ కమిషన్ కలిపి కొన్ని వసతులు కల్పించారు. మీకు ఆర్థికంగా చిక్కు వుంటే చేబదులుగా తెచ్చుకోండి ఇంతవరకు. లేదు అంటే స్పెషల్ ట్రీట్‌మెంట్ కింద బారో చేసుకునేదానికి. దీనిని వేస్ అండ్ మీన్స్ అంటారు. తెలుగులో చెప్పుకుంటే చేబ దులు. రూ. 800 కోట్లు చేబదులు తెచ్చుకోవచ్చు. ఇంకా అవసరమైతే మరో రూ. 800 కోట్లు తెచ్చుకోవాలి. వాటిని ఎంత కాలం వాడుకున్నప్పటికీ వడ్డీ కట్టాలి తప్ప ఇబ్బంది మీకు ఏమీ వుండదు అని అన్నప్పటికీ కూడా ఒక్క రూపాయి తేలేదు. ఓవర్ డ్రాఫ్టు ప్రసక్తే లేదు. ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా క్రమశిక్షణతో నడపాలి అనే భావనతో మనం నడుపుకుని వస్తున్నాం . దేశంలో ఆర్థిక వ్యవహారాలలో బాగా చేశామనే ఒక మంచి మాట తెచ్చుకున్నాము. అయితే ఏమిటని కొందరికి సందేహం రావచ్చు. ఆర్థిక రంగంలో సమర్థవంతంగా ఎస్.ఆర్.బి.ఎమ్. కండిషన్సును నిర్వహిస్తే ఒక వంద అటో యిటోగా చెబుతున్నాను కేంద్ర ప్రభుత్వం నుంచి ఫ్రీ గ్రాంటు ఈ అయిదేళ్ల కాలానికి రూ. 6,830 కోట్లు వస్తుంది. మనకు 4 సంవత్స

రాలకు రూ. 5 వేల కోట్లకు పైగా వచ్చింది. ఇంకా బ్యాలెన్సు రావాలి. అలాకాకుండా మన బండి పట్టాలు తప్పితే వచ్చేది పోవడమే కాదు, ఇదివరలో యిచ్చిన రూ. 5 వేల కోట్లు వాపస్ కట్టాలి. అంటే చాలా తీవ్రమైనటువంటి భారం అవుతుంది. అందుచేత వీటన్నింటిని దృష్టిలో వుంచుకుని ప్రపంచంలో తల ఎత్తిన ఆర్థిక సంక్షోభాన్ని కూడా దృష్టిలో వుంచుకుని ఈ సవరణ చట్టం తీసుకు రావడం జరిగింది. నేను గౌరవ సభ్యులందరికీ మనవి చేసేది ఇది పెద్దగా చర్చించేది కాదు. నేను మీ అనుమతి, ఛైర్మన్ గారి అనుమతి కోరింది ఎందుకంటే ఈ సాయంత్రం లోపల గవర్నర్ గారి సంతకం కూడా అయి, ఢిల్లీకి పంపించవలసిన అవసరం వుంది. తర్వాత ముఖ్యమంత్రి గారు త్వరలోనే ఢిల్లీ వెళ్లి వారు కూడా మాట్లాడి పర్స్యూ చేయడానికి ప్రయత్నం చేస్తారు కాబట్టి దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, రోశయ్య గారు చెప్పినట్లు గత నాలుగేళ్లూ ఎన్ని అవసరాలున్నప్పటికీ ఫైనాన్షియల్ డిసిప్లిన్‌ను మెయిన్టైయిన్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిన మేరకు అవకాశం వున్నప్పటికీ అప్పు తేలేదు. ఓవర్ డ్రాఫ్టు అంతకంటే తేలేదు. the Hon'ble Minister is well-versed with the subject matter.

మ. 12.20

నేను అభినందిస్తున్నాను. ఇప్పుడేమో అవసరం వచ్చింది. ప్రపంచలో ఆర్థిక పరమైన క్లిష్టమైన పరిస్థితి సంభవించిందని రీజన్స్ చెపుతున్నారు. రియల్ ఎస్టేట్ భూమ్ పడిపోవడం వల్ల, భూముల అమ్మకం ద్వారా వస్తుందన్న ఆదాయం, వేసిన అంచనాల ప్రకారం రావడం లేదని చెప్పారు. వాస్తవమే చెప్పినట్లు నేను కూడా భావిస్తున్నాను. ప్రభుత్వానికి అవసరం ఉన్న మేరకు అప్పు తెచ్చుకోకుండా ఇబ్బంది పడమని చెప్పే వారం కాదు. రోశయ్య గారు చాలా జాగ్రత్తగా ఉంటారనే అభిప్రాయంలో మేము ఉన్నాము. ఫైనాన్షియల్ డిసిప్లిన్ విషయంలో ఆర్థిక మంత్రిగా తన హయాంలో అవసరమైన చర్యలు తీసుకొంటున్నారన్న అభిప్రాయంలో మేము ఉన్నాము. నేను ఒకటి, రెండు సలహాలు ఇస్తాను.

రాబోయే కొద్ది రోజుల్లో ప్రభుత్వం ఎన్నికలను ఎదుర్కోబోతోంది. అవ సరాన్ని మించిన ఖర్చులు చేయకుండా, బాధ్యతగా ఈ తెచ్చే డబ్బుని వినియోగించుకొనే ఆలోచన చేయాలని చెపుతున్నాను. రోశయ్య గారు సదుద్దేశ్యంతో తీసుకొంటారన్న అభిప్రాయంతో చెపుతున్నాను. ఇది ఎన్నికల సంవత్సరమైనందున పబ్లిసిటీ, పటోటోపంపై వీలైనంత వరకు తక్కువగా ఖర్చు చేయడం పైన,ఆస్టెరిటీ మెజర్స్ పైన పది శాతం వరకు కట్ పెట్టుకొని సొమ్ముని ఆదా చేసుకోడానికి అవకాశం ఉన్న మార్గాలు అన్వేషించి, చట్టానికి లోబడి, అప్పు తీసుకొని, సద్వినియోగం చేసుకొనే వైపు ప్రయాణం చేయాలని కోరుతున్నాను.

ఒరిజినల్ జలయజ్ఞం కార్యక్రమంలో ప్లాన్ కానటువంటి కొత్త కొత్త కార్యక్రమాలను తీసుకొని, పదే పదే శంకుస్థాపనలు చేయడానికి వెళుతున్నారు. నేను ప్రాజెక్టులకు అనుకూలం. రైతాంగానికి నీరు అందాలి. రైతాంగానికి మేలు చేసే విషయంలో బేదాభిప్రాయం లేదు. ప్రాజెక్టులను కట్టవద్దని చెప్పము. కానీ, ఒక ప్రాజెక్టు కడితే వచ్చే ఫలితం వల్ల, లేకపోతే ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కడితే వచ్చే నీటి వల్ల ఇంకో చోటకు ముంపు వస్తుంది. అక్కడ ఒక లిఫ్ట్ పెడదాము. అక్కడ లిఫ్ట్ సక్సెస్ అయితే, ఆ నీటిని ఇంకో జిల్లా వరకు తీసుకు వెళ్లవచ్చు. అక్కడ ఒక లిఫ్ట్ పెడదామనే ఆలోచనతో అతి ఆశతో... ఫస్ట్ ప్రాజెక్టు కంప్లీట్ కాకుండానే, రెండవ ప్రాజెక్టు ఆ నీటిపై ఆధారపడి కట్టగలిగింది, ఇంకో లిఫ్ట్, థర్డ్ ప్రాజెక్టు కట్టడానికి ప్రయత్నాలు దురదృష్టవశాత్తు జరుగుతున్నాయి. ఆలోచించండి. అది చింతలపూడి కావచ్చు లేక వేరేది కావచ్చు. నేను దీని విషయంలో ప్రశ్న వేశాను, అది వస్తే పూర్తిగా చర్చించవచ్చు. అవసరానికి మించి, అవకాశం లేని దాన్ని, మీ ప్రభుత్వ కాలం కూడా తక్కువగా ఉంది. భవిష్యత్తులో కూడా మీదే అధికారమని మీ వాళ్లు అంటున్నారు. అది ప్రజల తీర్పుపై ఆధారపడి ఉంటుంది. ప్రజల తీర్పుకు మనమంతా బద్ధులమే. ఈ తెచ్చే డబ్బు ద్వారా, ఆస్టెరిటీ మెజర్స్‌లో కట్ పెట్టుకొనడంతోబాటు,

పబ్లిసిటీ కోసం, పటాటోపం కోసం ఖర్చు చేయకుండా, అవసరం లేని ప్రాజెక్టులు, వెంటనే ఫలితాలు ఇవ్వని ప్రాజెక్టుల కోసం ఈ డబ్బుని ఖర్చు చేసి, ప్రజలని అపార్ధాలకు దారి తీయకుండా ఉండే విషయంలో చర్యలుతీసుకోవాలని తెలియజేస్తున్నాను. రోశయ్య గారు మంచి కస్టోడియన్ అనే నమ్మకం ఉన్నా, ప్రభుత్వం అప్పుడప్పుడూ ఆశకొద్ది చేసే విషయంలో అవకతవకలు జరిగే ప్రమాదం ఉంది దాన్ని కంట్రోల్ చేసుకోంటే మంచిదనే అభిప్రాయాన్ని తెలుపుతున్నాను. ప్రభుత్వం అప్పు తెచ్చుకోడానికి వెళుతానంటే మాకేమీ అభ్యంతరం లేదని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వ హయాంలో ఆర్థిక శాఖ మంత్రి గారు అప్పు తెచ్చుకోడానికి బిల్ పెడతారని ఊహించ లేదు. సమర్ధులైన ఆర్థిక శాఖ మంత్రి గారు, ఓవర్ డ్రాఫ్ట్ (ఓ.డి) లేకుండా, అప్పులు లేకుండా, ఈ టర్మ్ పూర్తి చేస్తారని భావించాము. వారి చేతుల్లో రాబడి లేదు. ఖర్చు కూడా కంట్రోల్‌లో లేని పరిస్థితి వచ్చిందని అనుకొంటాను. కాబట్టే, ఈ బిల్‌ని ప్రవేశ పెట్టారని అనుకొంటున్నాను. గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వారు చాలా ప్రచారం చేశారు. దీన్ని ఒక ప్రధానమైన ఆయుధంగా చేసుకొన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెస్తోందని, అప్పు తేవడానికి వీల్లేదని, ఒక్కో మనిషిపై ఇంత భారం పడుతోందని, ఈ భారం పుట్టబోయే బిడ్డలపై కూడా ఇంతింత భారం పడుతుందని వారు చెప్పారు. ఈ విషయాలను జ్ఞాపకం చేసుకోవాలి. వారు జ్ఞాపకం చేసుకోకపోయినా, ప్రజలకు జ్ఞాపకం ఉంటుంది.

(అంతరాయం)

ఈ ప్రభుత్వం మేము అప్పులు తేసుకురామని, ఓవర్ డ్రాఫ్ట్‌పై ఆధారపడమని చాలా స్పష్టంగా చెప్పింది. రోశయ్య గారు బడ్జెట్ పెట్టినప్పుడే చెప్పాము. ఇది రోశయ్య గారి బడ్జెట్ కాదు రాజశేఖరరెడ్డి గారి బడ్జెట్ అని చెప్పాను. కావాలంటే మీరు రికార్డులు చూసుకోవచ్చు. ఈ బిల్‌ని రోశయ్య గారిపై ఉన్న గౌరవంతో ఆమోదించాలి కానీ, ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో ఈ బిల్‌ని ఆమోదించడానికి వీల్లేదు. రోశయ్య గారి కంట్రోల్‌లో ఎక్స్‌పెండీచర్ ఉంటే ఖచ్చితంగా ఆమోదిస్తాము. కానీ వారి కంట్రోల్‌లో లేదు. ముఖ్యమంత్రి గారి కంట్రోల్లో ఎక్స్‌పెండీచర్ ఉంది. వారి ప్రక్కనే మరో మంత్రి (పొన్నాల లక్ష్మయ్య) కూర్చొన్నారు. వారు ఈ డబ్బు నా దగ్గరకు ఎలా వస్తుంది, ఏమి చేయాలి అని అప్పుడే ఆలోచన చేస్తున్నారు.

(సభలో నవ్వులు)

ఇం కా ఎన్నెన్ని హామీలు ఇవ్వాలి, ఇంకెన్ని శంకుస్థాపనలు చేయాలి అని ఆలోచన చేస్తున్నారు. ఈ ప్రపంచంలో ఎక్కడైనా, ఏ ప్రభుత్వమైన బడ్జెట్ తయారుచేసేప్పుడు, రాబోయే రాబడి, ప్రాబబుల్ ఎక్స్‌పెండీచర్ అంచనా వేస్తారు. కానీ మా ఆస్థులు అమ్మి భూములు, కొండలు అమ్మి వాట న్నిటిని అమ్మేసి రాబోయే రాబడి ఇంత అని బడ్జెట్‌లో పొందుపరిచిన సంఘటనలు ఏ దేశ చరిత్రలోనైనా ఉన్నాయేమో రోశయ్య గారు తెలియజేయాలి.

(అంతరాయం)

మా గురించి మాట్లాడకండి సార్. రోశయ్య గారు పెద్దలు. వారు అసలు మాట్లాడరాదు. మీరు (తెలుగుదేశం) ఇలా చేశారు అని అనకూడదు. ఎందుకంటే, మేము అలా చేశాము కాబట్టే మమ్మల్ని పదవి నుండి దింపేశారు. మీరు చేసిన మార్గాన్నే మేమూ నడుస్తామని మీరు ఆనాడు చెప్పి ఉంటే మీకు అధికారం ప్రజలు ఇచ్చే వారు కాదు. మేము అప్పులు తేమని, మేము తప్పుల చేయమని మీరు చెప్పారు కాబట్టే, ప్రజలు మిమ్మల్ని నమ్మి మీకు అధికారం కట్టబెట్టారు. తెలుగుదేశం వారి లాగే చంద్రబాబునాయుడు గారి అడుగుజాడల్లోనే మేమూ నడుస్తామని మీరు ఆనాడు చెప్పి ఉంటే

మీకెవరూ ఓట్లు వేసి ఉండేవారు కారు కదా. విచిత్రమేమంటే, ఎవరైనా మామూలు వ్యాపారస్థుడు నష్టం వచ్చిందని, లేకపోతే బ్యాంకుకు వెళుతున్నానని చెప్పుకొంటాడు. కానీ ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ తాలూకు, రేట్లు పడిపోయాయి. భూముల విలువలు తగ్గిపోయాయి, కాబట్టి మేము అనుకొన్న బడ్జెట్‌లో రాబడి తగ్గిపోయింది, ప్రజలు భూములు కొనడం లేదు, కొన్నా రేట్లు పడిపోయాయి. కొన్న వాడు కూడా రేట్లు పూర్తిగా చెల్లించకుండా, వాడి తాలూకు రాయితీలు అందిస్తున్నారు, కాబట్టి మేము అప్పులు తెస్తున్నామన్న పరిస్థితి ఎందుకు వస్తోంది. ఒక పద్ధతిలో మీరు బడ్జెట్ తయారు చేసినప్పుడు, ఇటువంటివి కాకుండా, కాంక్రీట్‌గా, సాలిడ్‌గా ఈ రాష్ట్రానికి రాబడి ఎంత వస్తోంది, పన్నుల ద్వారా ఎంత వస్తుంది, ఇతరత్రా ఎంత వస్తుంది, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఏంత వంటి విషయాలను ఆలోచన చేసి రియల్ బడ్జెట్ పెడితే బాగుండేది.

మ. 12.30

కాని మీరు బడ్జెట్‌ను బూస్ట్ చేయడం జరిగింది. బూస్ట్ అప్ చేసి లక్ష అన్న ఫిగర్‌ను తీసుకు రావడం కోసం వీటన్నింటినీ కూడా యాడ్ చేసి యాడ్ చేసి బూస్ట్ అప్ చేసి ఈ రోజు దభీ మని పడి పోయి, ఈ రోజు మేం అప్పులకు వెళ్లిపోతున్నాం, ప్రపంచ బ్యాంకు ఇంకో బ్యాంకు ఇంకో బ్యాంకు అనే పరిస్థితికి వస్తున్నాం అంటున్నారు. ఏమిటిదని అడిగితే ఈ రోజు గ్లోబల్ ఫెనామినా అంటారు. ప్రపంచమంతా అలా అయిపోయింది కాబట్టి, ఆంధ్ర రాష్ట్రం కూడా అలా అయిపోవాలంటారు. ఈ విధమైన పరిస్థితి రావడం జరుగుతోంది.

కాబట్టి అధ్యక్షా, ఈ బిల్లు ఎంత మాత్రం సమర్థనీయం కాదు. నిన్ననే నాగేశ్వర రావు గారు చెప్పారు. కౌన్సిల్‌కు ఒక హాలు లేదు. అందుచేత ఒక కొత్త హాలును ఏర్పాటు చేస్తే బాగుంటుందని. మేం కూడా ఒప్పుకున్నాం . దానికి ఫౌండేషన్ వేస్తే బాగుంటుందని మేం కూడా చెప్పాము. అయితే, సి.ఎమ్. గారు ఇప్పుడు కాదు, వచ్చే ప్రభుత్వంలో నేనే వేస్తాను అని అన్నారు. అంటే, ఒక్క కౌన్సిలు హాలు నిర్మించడానికి, మీరు పెట్టిన కౌన్సిల్ యిది. దానిని నిర్మించడానికి ఒక రూ. 5 లేక 6 కోట్లు కూడా ఇన్వెస్ట్ చేయలేనటువంటి ఆర్థిక దురవస్థ మీదగ్గర వున్నదని ఇందులోనే రుజువైంది. అంతకంటే మరోటి కాదు. మరి మీరు ఇంకా శంకు స్థాపనలు చేసి, ఉత్తరాంధ్రలో సృజల స్రవంతిట. గోదావరికే దిక్కు లేదు. పోలవరానికే దిక్కు లేదు. మీరు వేసిన ఫౌండేషన్సుకే దిక్కు లేదు. మీ ప్రక్క మంత్రి చేపట్టినటువంటి యజ్ఞానికే ఈ వేళ్టి వరకూ దిక్కు లేదు. కామరాజు నాడార్ లాగా ఇంకా ఎన్ని పంచ వర్ష ప్రణాళికలు పడతాయో తెలియదు. అటువంటి పరిస్థితిలో మీ ప్రభుత్వం వుంది.

పేపర్లలో చూస్తున్నాం, ఈ మధ్య ముఖ్య మంత్రి గారు కూడా గమ్మత్తుగా మాట్లాడుతున్నారు. చాలా ఓవర్ కాన్ఫిడెన్సు కనిపిస్తున్నది. వాళ్లు మేం మళ్లీ వస్తాం, నేనే మళ్లీ శంకు స్థాపనలు చేస్తాను అనడం, మేం , మా లాంటి వారు అలా అనాలి గాని, మీ లాంటి వారు అనకూడదు. అంటే మీలో ఓవర్ కాన్ఫిడెన్సా, అండర్ కాన్ఫిడెన్సా, లేదా నో కాన్ఫిడెన్సా? అది అర్థం కావడం లేదు. అంటే అటువంటి పరిస్థితిలోకి మీ ప్రభుత్వం వచ్చేస్తున్నది. ఏం చేయాలో అర్థం కావడం లేదు. లెక్కలు వేసేస్తున్నారు. నాకు ఇన్ని సీట్లు, వాళ్లకు ఇన్ని సీట్లువచ్చేస్తాయని. అంత అవసరం ఏముందండీ? ఎన్నికలకు ఇంకో నాలుగు నెలలు టైం వుంది. మీరు ప్రభుత్వం నడపండి. ఎన్ని సీట్లు ఇవ్వాలన్నది ప్రజలు డిసైడ్ చేస్తారు. మనం ఇప్పుడెందుకు లెక్కలు వేసుకోవడం? ఎందుకండీ, 5 క్లాసు కుర్రాడిలాగా మనం లెక్కలేసుకోవడం ఎందుకండీ? Let the people decide . మీరేం చేశారు, మేం ఏం చేయబోతున్నామన్నది ప్రజలు నిర్ణయిస్తారు? కాబట్టి నేను కోరేది. ఆర్థిక వ్యవస్థ.......

(ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం)

సార్, సోదరులు ఈ రోజు ఆర్థిక క్రమశిక్షణ అంటున్నారు. ఈ ప్రభుత్వంలో ఆర్థిక క్రమశిక్షణ లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్థిక క్రమశిక్షణ లేదు. The Government should not be over-ambitious in the implementation of its policies and programmes. ఏదైనా చేసేప్పుడు మనం చేయగలిగే కార్యక్రమాలను చేపట్టాలి తప్ప, ఓవర్ యాంబిషియస్‌గా వెళితే ఇలాగే కొలాప్స్ అయ్యే పరిస్థితి వస్తుంది. ఈ రోజు అడ్మినిస్ట్రేషన్ కొలాప్స్ అయింది. ఆర్థిక వ్యవస్థ కొలాప్స్ అయింది. దేనినీ కూడా సరిపెట్టుకోలేనటువంటి దిగజారే పరిస్థితి ఈ రోజు వుంది. కనీసం ఇప్పటికైనా, ఈ 4 మాసాలలో నైనా దానిని రెక్టిఫై చేసుకుని, మీరు వున్నటువంటి వాటిని సరిదిద్దు కోవాలి. మంత్రి గారిని నేను అడుగుతున్నాను. మీరు మాకు ఒక హామీ యిస్తారా? మీరు అప్పు తెచ్చుకోవడంలో మాకు అభ్యంతరం లేదు. కాని మీరు ఇక మీదట అయినా మేం రాష్ట్ర భూములను, కొండలను అమ్మము అని ఒక హామీ ఇవ్వండి మేం అంగీకరిస్తాము. ఆస్తులను అమ్మము. అప్పు తెస్తాము, మాకు అనుమతి ఇవ్వండి. మేం అంగీకరిస్తాము. మీరు మేం ఆస్తులను అమ్ముతాం అంటారు, అప్పులు కావాలంటారు. ఇంక ఎందుకండీ మీరు? మీ ప్రభుత్వం దేనికండీ? కాబట్టి ఈ బిల్లును మా తెలుగు దేశం పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మీరు మేం ఆస్తులను అమ్మము, కమీషన్లు తీసుకోము, అవినీతిని అరికడతామని హామీ ఇవ్వండి. అప్పుడు మేం దీనిని అంగీకరిస్తాము.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ఈ బిల్లు సుమారు రూ. 5,966 కోట్లు తెచ్చుకోవడానికి, ఇదివరకు వాడకుండా పొదుపు చేసిన మొత్తాన్ని ఇప్పుడు డ్రా చేయడానికి మాత్రం సవరణ చేస్తూ ప్రతిపాదించారు. దానికి మాకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. కాని ఎఫ్.ఆర్.పి.ఎమ్. చట్టం అనేది మా ఉద్యోగులు, ఉపాధ్యాయుల మేం అందరం ఒక సమర్థనీయమైన చట్టమని మేం అనుకోలేదు. దీనివల్ల వరస్ట్ సఫరర్స్ ఎవరంటే ఉద్యోగులు, ఉపాధ్యాయులే. ఎందుకంటే ఒక ఇంక్రిమెంటుకు, ఒక హెచ్.ఆర్.ఏ కు, ఒక చిన్న వేజ్ సవరణకు ఏది వచ్చినా ఉద్యోగుల జీతాలకు కోతలు పెట్టి, రెగ్యులర్ ఉద్యోగులకు బదులు, టెంపొరరీ, పార్ట్‌టైం వారితో నడిపించడానికి ఈ చట్టం లోపలే ప్రభుత్వం వ్యవహరించవలసి రావడం అనేది మూల కారణం . ఆ చట్టం రావడంలోనే ఈ ప్రభుత్వం తన చేతులూ, కాళ్లూ తానే కట్టేసుకునేటువంటి చట్టం ఇది సరైంది కాదు. ఒక గ్రోత్ ఓరియంటెడ్ ఎకానమీకి ఇది అడ్డం . వరల్డ్ బ్యాంకు చెప్పినటువంటి కండిషన్సుకు లోబడి సెంట్రల్ గవర్నమెంట్ రాష్ట్ర ప్రభుత్వాన్ని మీరు ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం చేస్తేనే మీకు, ఇన్‌సెన్టివ్‌లు ఇస్తాము అని చెప్పి, ఒక బెల్లం ముక్క ఆశ చూపించి ఈ చట్టం చేయించిన మాట వాస్తవం. అందులో ఒక స్ట్రేంజ్ యూనిటీ వుంది. బిట్వీన్ కాంగ్రెస్ అండ్ టిడిపి. ఇందులో నాకు ఇప్పుడు తెలుగు దేశం వారు ఎందుకు వ్యతిరేకించారో తెలియదు. ఒక వేళ వారు కోరుకుంటున్నట్లు రేపు వారు అధికారంలోకి వచ్చినా ఇటువంటి సవరణ చేయవలసి వుంటుంది. ఎందుకంటే ఆర్థిక సంక్షోభం చిన్నది కాదు. ప్రపంచం మొత్తం మీద వచ్చింది. కాంగ్రెసు వారు అమ్ముకోవాలనుకున్న భూములన్నీ అమ్మినా కూడా ఆ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే పరిస్థితి లేదు. చాలా సివియర్ సంక్షోభంలోకి మనం వెడుతున్నాం. చిదంబరం గారు ఈ సంక్షోభం తాలూకు ఎఫెక్టు నవంబరు 2009 దాకా కూడా వుండేలా వుందని చెప్పారు. అంత సీరియస్ సంక్షోభంలో వున్నప్పుడు డిమాండు బూస్ట్ అప్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌కు, ప్రజలలో కొనుగోలు శక్తిని పెంచడానికి వాళ్ల దగ్గర ఫ్రీ హ్యాండు వుండాలి. ఈ రూ. 5, 966 కోట్లూ వాళ్ల దగ్గర ఫ్రీ హ్యాండు యిస్తుందని నేను అనుకోవడం లేదు. ఇది ఏ మూలకూ సరిపోని చిన్న మార్పు మాత్రమే. కాబట్టి యిప్పుడు ఈ సవరణ చేస్తున్నా ఓవరాల్‌గా ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలి. రాష్ట్రాల హక్కుల మీద ఈ చట్టాన్ని ఇంపోజ్ చేయడం ద్వారా కేంద్రం ఒక పెద్ద ఒత్తిడి, ఒక రకంగా ఆర్మ్ ట్విస్టింగ్ లాంటిది చేయడం జరిగింది. దురదృష్టవశాత్తూ దీని ఎఫెక్టు ఎక్కువ ఉద్యోగులూ, ఉపాధ్యాయులూ , రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులలో వున్న వారు, పబ్లిక్ సెక్టార్సులో వున్న వారందరి మీదా పడుతోంది. We are the worst sufferers due to the adverse impact of the implementation of the Fiscal Responsibility and Budget Management Act.

కాబట్టి ఆర్థిక మంత్రి గారు వీలైనంత త్వరలో ఈ ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టాన్ని కూడా ఇంకా బాగా రిలాక్స్ చేయడమూ, డెవలెప్‌మెంట్ ఓరియంటెడ్ ఇకానమీ , డిమాండును బూస్ట్ అప్ చేసే దిశగా ఆలోచించాలని కోరుతున్నాను.

చిన్న విజ్ఞప్తి ఏమిటంటే ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం, ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ పెంచడంలో విశాఖ పట్నం, హైదరాబాదులాంటి చోట్ల ఇళ్ల స్థలాలు యిచ్చి వుంటే , ప్రతి పేద వాడికీ నెలకు కనీసం రూ. ఒక వేయి మిగిలి వుండేవి. ఒక్క విశాఖ పట్నంలో రూ. 30 కోట్లు అదనపు కొనుగోలు శక్తి అక్కడున్నటువంటి పేదలకు వచ్చి వుండేది. డిమాండు ఆ మేరకు బూస్ట్ అయి వుండేది. ఇప్పుడు ఆ ఇళ్ల స్థలాలు కొనుక్కునే వారు లేరు. పేదలకు ఆ ఇళ్ల స్థలాలను యిప్పుడూ ఇవ్వడం లేదు రెంటికీ చెడిన రేవడిలాగా అయింది. ప్రభుత్వానికీ క్రెడిట్ వచ్చింది లేదు. పేదలకు లాభం వచ్చింది లేదు. గాలి వాన వస్తే మొత్తం కొట్టుకు పోయి, అటు ఉద్యోగులూ , ఇటు పేదలూ నష్టపోయి , ప్రభుత్వానికి ఫ్రీ హ్యాండూ లేక రోశయ్య గారి సామర్థ్యానికి అవసరమైన ఫ్రీ హ్యాండు లేని దుస్థితిలో మనం పడ్డాము. కాబట్టి ఈ ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం చేయడంలో మరొకసారి పునరాలోచన చేయాలని కోరుతూ , ఈ సవరణను మాత్రం మేం బలపరుస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను తమకు మనవి చేశాను. సభ్యులందరికీ కూడా మనవి చేస్తున్నాను. నేను వేరే కార్యక్రమానికి అత్యవసరంగా వెళ్లవలసి వచ్చి కొంచెం తొందరపడుతున్నాను తప్ప లేకపోతే ప్రతి ఒక్కరి సలహా వినాలని, విని నాకు వున్నటువంటి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్న ఆత్రుతతో వుంటాను తప్ప, వినపడదు అనే మాట లేదు. మాట్లాడినటువంటి పెద్దలు నాగేశ్వర రావు గారు గాని, వీరభద్ర రావు గారు గాని లేకపోతే శర్మ గారు అందరూ మంచి సలహాలు ఇచ్చారు. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుంటాను. నేను అసలు బిగినింగ్‌లోనే చాలా సింపుల్‌గా మేం ఈ పర్మిషన్ తీసుకుని కేంద్ర ప్రభుత్వం అనుమతి తర్వాత ఈ బారో చేసేవన్నీ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు తప్ప ఒక్క రూపాయి కూడా రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌కు పెట్టమనే మాట నేను ముందే నా ఉపోద్ఘాతంలో చెప్పాను. ఆ మాటకు ఈ ప్రభుత్వం కట్టుబడి వుంటుంది తప్ప ఈ ప్రభుత్వం మరొక రకంగా వ్యవహరించడానికి వీలు లేదు.

మ. 12.40

గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారంటే నాకు గౌరవం. చదవుకున్నటువంటివారు, అన్ని తెలిసినటువంటాయన, కాకపోతే ఆయన కూడా ఒక చట్రంలో, ఒక ఫ్రేమ్‌లో ఉన్నారు. ఆ ఫ్రేమ్‌లో ఉండే వారు మాట్లాడాలి. వారు ఒక మాట అన్నారు. ఇలాంటి హౌసులో వస్తుందని నేను అనుకోలేదు. గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారికి ఒక విషయం మనవిచేస్తున్నాను. 1930 ప్రాంతంలో ప్రపంచంలో ఇలాంటి ఆర్థిక దుస్థితి వచ్చిందని, పెద్దలు, విజ్ఞులైన వారు చెపితే వింటున్నాను, నాకేమితెలియదు. కాని, ఈ మధ్య కాలంలో అలాంటిది లేదు. అన్ని దేశాలలో దాదాపుగా పర్సెంటేజ్ డిఫర్ కావచ్చును. సడన్‌గా ఎవరూ ఊహించని రీతిలో ఇవ్వాళ అంతర్జాతీయం రంగంలో, ఒక బూమ్ వచ్చింది, పెద్ద డిప్రెషన్ వచ్చి, మనకు ఆదాయాలు తగ్గుతున్నాయి. ఏలా తగ్గుతున్నాయనేదానిని నేను మనవిచేస్తాను.

మనకు ఫారెన్ ఇన్‌వెస్ట్‌మెంట్ వస్తుంది, ఫారెన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ వస్తుంది. ఎఫ్‌బిఐ కాకుండా ఎఫ్ఐ వస్తుంది. అవన్నీ రావడం, ఆగిపోతుంది. అంటే వాటర్ ఇన్ సైడ్‌కి వచ్చేటువంటి లైన్ ఏదైతే ఉందో, ఆ పైప్ లైన్‌లో, సన్నని దార కాదు, చుక్కకూడా వచ్చే అవకాశం లేదు. ఏవైతే, ఆ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌తో నడిచే ఫ్యాక్టరీస్ ఉన్నాయో, వాటిలో ఎంప్లాయిమెంట్ ఆటోమేటిక్‌గా పడిపోతుంది.

రెండు మనం ఎగుమతి చేసే సందర్భాలున్నాయి. మనం ఎగుమతి చేసే గూడ్స్ ఉదాహరణకి, ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్ కానివ్వండి, గార్మెంట్స్ కానివ్వండి, ఇవి మనం ఎగుమతి చేస్తూవుంటాం. మనం ఏ దేశాలకైతే ఎగుమతి

చేస్తున్నామో, ఆ దేశంలో ఖరీదు చేసే పరిస్థితిలేక, మాకొద్దండీ అంటున్నారు. ఇదివరలో ఆ దేశాలు మన దగ్గర పెట్టుబడిపెట్టివుంటే, దానిని వెనక్కి విత్‌డ్రా చేసుకుంటున్నారు. క్రొత్త పెట్టుబడి రావడం లేదు, వెనక్కిపోతుంది. అందువల్ల ఎంత నివారణ చేయాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ కూడా, మీకు తెలుసు మార్కెట్లోకి ఎక్కువ మంది రావడానికి వీలుగా వడ్డీ రేట్లు తగ్గించడం కూడా జరిగింది. ఎక్కడ 9 పెర్సెంటు, 7.25 పెర్సెంటు, ప్రస్తుతం 5 పెర్సెంట్‌కు తగ్గించారు. వీటన్నింటి ఆలోచనల వెనుకున్న గూడార్థం, అంతరార్థం ఒక్కటే. ఇతర దేశాల నుండి వచ్చే ఆదాయాలు తగ్గి, పన్నులు కూడా తగ్గుతాయి కాబట్టి, పనిలేకుండా పోయి, నిరుద్యోగం వస్తుంది కాబట్టి, స్థూలంగా ఉద్యోగ భద్రతను మనం కల్పించాలి. ఎన్‌ఆర్‌ఇజిపిని బాగా ఇంప్లిమెంట్ చేయడంలో ఇప్పటివరకూ మన రాష్ట్రం అగ్రగామిగా వుంది. దానిని ఇంకా స్టెప్‌అప్ చేయాలి. ఒక్క ఎన్‌ఆర్‌ఇజీపీనే కాదు పబ్లిక్ ఫండింగ్ బాగా పెంచాలి.

మీరు బహుశా, మాంటెక్ సింగ్ అహ్లువాలియాగారి ఉపన్యాసం వినేఉంటారు. ఈ మధ్య ఆయనొక ఆర్టికల్ కూడా రాసారు. ఎప్పుడైతే అంతర్జాతీయంగా ఈ ఫైనాన్షియల్ డిప్రెషన్ వచ్చిందో, ఆ డిప్రెషన్ ప్రభావం ఈ దేశం మీద తీవ్రంగా పడకుండా కాపాడుకోవాలంటే, మనం స్పెండింగ్ ఎక్కువ చేయాలి. ఇది వింటానికి కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. ఆదాయం తగ్గుతుంది, ఖర్చు ఎక్కువ పెట్టమంటారు. ఖర్చు ఎక్కువ పెడితేతప్పా, ఈ దేశంలో ఉన్న వారికి, ఉపాధి కలగదని, ఉపాధి భద్రత ఉండదని, రాష్ట్రాలుగాని, కేంద్రంగాని ఈ వ్యవహారాలను నిర్వహించలేదనే సూచన ఒకటి ఉంది. అందుకనే, కొంత అప్పు తీసురావాల్సిఉంటుంది. సభ్యులు శ్రీ ఎంవిఎస్.శర్మగారు చెప్పినట్లుగా, ఎఫ్‌ఆర్‌బియం అసలు వద్దూ అనే వారున్నారు. ఇదివరలో కూడా లెఫ్ట్ పార్టీలు ఎఫ్‌ఆర్‌బిఎం అసలు వద్దన్నారు. ఇది కాళ్లకు బంధం వేసుకోవడం అన్నారు. కాని ఆనాడుగాని, ఈనాడుగాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫీలవుతున్నదేమిటంటే, మనకు మనం కొన్ని సంస్కరణలు, నిబంధనలు పెట్టుకొనకపోతే, మన దగ్గర ఎంతుందో జేబులో చెయ్యిపెట్టి చూసుకోకుండానే, బజారుకు వెళ్లి పెద్దపెద్ద మాల్స్ ఉన్నాయని కొనుగోలు మొదలుపెడితే, నేను ఇంటికెళ్లి పంపిస్తానని చెప్పాల్సివస్తుంది. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలనే భావనతో చేస్తున్నాం. అదేవిధంగా ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో మేమేదో బాగా చేసామని అంటున్నారని, సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారు ఒక చురక వేసారు. నేను మీకు ఇన్ఫర్మేషన్ కొరకు చెపుతున్నాను. 1999-2000లో 292 రోజులు ఆనాటి ప్రభుత్వం వేస్ అండ్ మీన్స్, స్పెషల్ వేస్ అండ్ మీన్స్ ఓడి మీద సర్‌వైవ్ అయ్యింది. అమౌంట్ ఎంతంటే, రూ.7,756 కోట్లు. రిజర్వ్‌బ్యాంక్ ద్వారా 2000-01లో 298 రోజులు అమౌంట్ ఎంతంటే, రూ.9,925 కోట్లు, 2001-02లో 336 రోజులు అండి, మనకు 365 రోజుల్లో సెలవు రోజులు పోతే ఎన్నుంటాయి, నేను లెక్కేశాను, సుమారు 52 రోజులు సెలవులున్నాయి.

శ్రీ బి.మోహన్ రెడ్డి: రోజులంటే ఏమిటీ? ప్రతిరోజు అప్పా?

శ్రీ కె. రోశయ్య: మోహన్ రెడ్డిగారు, మన దగ్గర డబ్బులేకుండా, చేబదులు మొదటిది, రెండవది ప్రామిసరీ నోట్, మూడవది తాకట్టు ఆ మూడూ చేసి నడిపించిన కార్యక్రమాలు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, ఆస్తులైతే అమ్మలేదు కదా!

శ్రీ కె. రోశయ్య: అప్పుడు ఎంతంటే, రూ.11,256 కోట్ల, 90 లక్షలు, 2002-03లో 96 రోజులు, కొంచెం జాగ్రత్త పడ్డారు, తెచ్చుకున్న బాకీమాత్రమే రూ.4,224 కోట్లు, మళ్లా 2003-04 ఎన్నికలు దగ్గరకు వస్తూవుండడంతో, 181 రోజులు రూ.7,356 కోట్లు ఇవి ఉన్నాయి. మా పీరియడ్‌లో ఇప్పుడు కాదు, నేనేమి సవాలు కొరకు చెప్పడం లేదు. సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. 1989 నుండి 1994 వరకు 5 ఏళ్లు ఉన్నాము కదా, ఎప్పుడైనా ఒక్క రూపాయి ఓడి గాని, వేస్ అండ్ మీన్స్ గాని, ఉపయోగించుకున్నామేమో చూడండి. అది మా ట్రాక్ కాదు. నీవు పిసినారివి, జేబులో

చెయ్యిపెట్టవ్, డబ్బు ఖర్చుపెట్టడానికి ఇష్టపడవు అంటారు. నిజమో, నేను జన్మతహానే కొంచెం జాగ్రత్తగా ఉండే కుటుంబంలో పుట్టాను. మామూలుగా, నాకు మా అమ్మగారు నేర్పిన విధానం ఏమిటంటే...

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, సార్.....

మిష్టర్ ఛైర్మన్: పొదుపు, పొదుపన్నారండి.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, జన్మతహా కూడా ఆస్తులు సంపాధించడం జన్మతహా వారికి అలవాటు గాని, ఆస్తులు అమ్మడం వారికెప్పుడు అలవాటు లేదు. కాని ఇప్పుడు ఎందుకొచ్చిందో మాకు బోధపడడంలేదు.

శ్రీ కె. రోశయ్య: అది కూడా ఏక్స్ప్లెయిన్ చేస్తాను. నేను అయిదు నిమిషాలలో ముగిద్దామనుకుంటే, మీరు చాలా సందేహాలు అడిగారు, ఆ సందేహాలకు జవాబు చెప్పకపోతే బాగుండదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: ఈ నాలుగున్నరేళ్లు వర్షాలు బాగా పడ్డాయి సార్.

శ్రీ కె.రోశయ్య: సీతారాములు గారు, మీరు ఇటీవల లేటెస్ట్గా క్రొత్తగా స్నేహంగా ఉన్నా, వాస్తం చెప్పారు. ఈ 4 సంవత్సరాలు కాదు, 5 సంవత్సరాలు కూడా, వరుణదేవుడు కరుణించాడని పదేపదే చెపుతున్నాం. వరుణ దేవుడు మా పార్టీ సభ్యత్వం తీసుకున్నాడని కూడా ఒక సందర్భంలో చెప్పాను. మొన్న ఒక మిత్రుడు, ఇటీవల కొద్దిరోజులు వర్షాలు పడకపోతే, ఏమయ్యా వరుణదేవుడు మీ పార్టీ నుండి వెళ్లిపోయాడా? అని స్టేట్మెంట్ ఇచ్చాడు. లేదు, మా పార్టీలోనే ఉన్నాడు కొంచెం ఆలోచిస్తున్నాడు.

మా మిత్రుడు శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారి జిల్లా అయిన అనంతపురం జిల్లాలో వరదలు రావడం ఎప్పుడైనా విన్నారండి. అనంతపురం జిల్లా గురించి ప్రపంచంలో అందరికీ తెలిసిన విషయం ఎడారి కాబోతుందని, అసలు మానవ సంచారానికి అవకాశం లేదని నిపుణులు చెపుతున్నారు. మరి గొడ్డొచ్చిన వేళ్లో, బిడ్డొచ్చిన వేళ్లో నాకు తెలియదు. ఆ నమ్మకం ఉన్న వాళ్లు అంటూవుంటారు. ఈ 4 సంవత్సరాలు, 5వ సంవత్సరం కూడా మంచి వర్షాలు పడి, మంచి పంటలు పండటానికి ప్రకృతి కరుణించింది.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి: విధానాలు నచ్చక వరదలు, తుఫానులు వస్తున్నాయి, ఆయన అసంతృప్తిగా ఉన్నారనుకుంటాను.

శ్రీ కె.రోశయ్య: సభ్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారి సలహా కూడా తీసుకుంటాను. అలాంటి పొరపాటు ఎప్పుడైనా ఉంటే, వర్షాలు రాకుండా అనంతపురం జిల్లాను కాపాడమని మాత్రం కోరను. వర్షాలు రావాలి. రెండవది, భూములు అమ్మడం సవ్యమని భావించడం లేదని గౌరవ సభ్యులు ఒక మాట అన్నారు. నేను మనవిచేస్తున్నాను, ఈ 5 సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో క్రొత్త పన్నుల రూపంలో ఒక్కపైసా కూడా ప్రజల మీద భారం వేశామా? ఏ పన్ను శాతమైనా పెంచామా? పవర్ చార్జీలు పెంచలేదు, పెంచబోమని కూడా చెపుతున్నాను. ఇంకా తగ్గించాం. ఇండస్ట్రీయల్ సెక్టార్కి దేశంలోకెల్ల లోయస్ట్ ట్యారీఫ్ ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇండస్ట్రీయల్ సెక్టార్లో పెట్టుబడులు రావడానికి దోహదపడడానికి, మన ట్యారీఫ్ రేటే ప్రధానమైన కారణం.

అలాగే, టెక్స్‌టైల్ మిల్స్‌కి చాలా తక్కువకు ఇస్తున్నాం. ఇలా తగ్గించామే కాని పెంచలేదు. అయినా కూడా ఎప్పుడూ ఇబ్బంది పడలేదని నేను చెప్పాను. ఒక్క రూపాయికి వెళ్లకుండానే. శాసన సభ, శాసన మండలి ఆమోదించిన రీతిలోనే బడ్జెట్ నడుస్తున్నది. పెద్ద యాంబిషియస్‌గా లక్ష కోట్లని పెట్టుకున్నారని గౌరవ ప్రతిపక్ష నాయకులు ఒక మాట అన్నారు. 1930 నుండి కాంగ్రెస్ పార్టీ యొక్క యాంబిషియస్ Five Year Plan మీద ఒక విశ్వాసం ఉంది. జవహర్ లాల్ నెహ్రూ గారు జైల్లో ఉండి, స్వతంత్ర్యం ఎప్పుడు వస్తుందో తెలియనటువంటి రోజుల్లో, National Planning Commission అని కాంగ్రెస్ పార్టీ తరఫున పెట్టుకున్నారు. అంటే, ఇప్పటికిప్పుడు కాకపోయిన కనీసం 5 ఏళ్లు అంచనా వేసుకున్నాం.

మ.12.50 & 1.00

నేను మళ్లా మాట అనడానికి కాదు కాని మాది అంత వరకే, అయిదు సంవత్సరాల వరకు అంచనా వేసుకోవడం తెలుసు కాని అంతకు మించి తెలియదు. చంద్రబాబునాయుడు విజన్ ట్వంటీ ట్వంటీ అని ఇరవై సంవత్సరాలకు అంచనా వేశారు.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, జలయజ్ఞం కూడా ఇరవై సంవత్సరాలకు వేసినట్లుంది కదా?

శ్రీ కె. రోశయ్యః వీరభద్రరావు గారు అది కూడా చెబుతాను. విజన్ ట్వంటీ ట్వంటీ అన్నారు. ఏమయ్యా ఏమవుతుంది ఏమిటి అని అంటే మనిషి అన్న తర్వాత విజన్ ఉండాలి మీరు వట్టి మూర్ఖులు, చదువుకోని వారికి మీకేం తెలుసు అన్నారు. సరే ఆయొక్క విజన్ ఏమైందో మనకందరికీ తెలుసు. వీరభద్రరావు గారు జలయజ్ఞం గురించి అడిగారు కదా మరి తెలుగులగంగ మొదలు పెట్టి ఎన్ని సంవత్సరాలు అయింది? దానికి తెలుగు గంగ అని పేరు పెట్టి నామకరణం చేసి కొంచెం ఉత్సాహపరచింది నందమూరి తారక రామారావు. వారు పరమపదించారు, మన మధ్యలో లేరు. మరి తెలుగు గంగ ఇప్పటికి పూర్తి అయిందా? అదంతా అక్కర్లేదు నాగార్జునసాగర్ 1967, 1968 ప్రాంతంలో ప్రారంభించుకున్నాం. ఇటూ అటూ కలిస్తే 23,45,000 ఎకరాల సాగు, ఇంకా కూడా వేరే ప్రాబ్లమ్స్ ఉన్నాయా లేదా? ఆనాడు ఉన్నటువంటి టెక్నాలజీ, హ్యూమన్ రిసోర్స్ అని ఎక్కువగా కట్టవలసి వచ్చింది. కాని ఇవ్వాళ టెక్నాలజీ పెరిగింది. ఏమున్నా కూడా ఏ పెద్ద ప్రాజెక్టు కూడా మనం అనుకున్న పరిధిలోకి రావడానికి అవకాశం లేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఉదాహరణకు రాజకీయ కారణాలు తీసుకుంటే ఎవరో ఒకరు కోర్టుకు వెలుతుంటారు. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటే ఎవరు ఏం చేస్తారు? అబ్బే మాకు ప్రాజెక్టులంటే ఇష్టం, మీకు బాగానే కట్టండి అంటూ ఎవరినో ఒకరిని కోర్టుకు కేసు వేయడానికి పంపుతుంటిరి. ఏది ఏమైనా కూడా ఈ గవర్నమెంటు పెండింగ్సుకు సంబంధించి ఒక మాట మనవి చేస్తాను. మామూలుగా మేము నెట్ బారోయింగ్సు 1999 -2000 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం రూ.5 వేల 209 కోట్ల 2 లక్షలు as per the permission given by the planning commission బారో చేశారు. దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 19 వందల 92 కోట్ల 22 లక్షలు, 2000-2001 లో బారో చేసింది 6 వేల 536 కోట్ల 92 లక్షలు. దాంట్లో ఖర్చు పెట్టింది 2 వేల 723 కోట్ల 53 లక్షలు. 2001-2002 లో 6 వేల 841 కోట్ల 26 లక్షలు బారో చేశారు. దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 3 వేల 90 కోట్ల 96 లక్షలు. 2002-2003 లో 7 వేల 590 కోట్ల 98 లక్షలు బారో చేశారు. కాని క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 3 వేల 796 కోట్ల 7 లక్షలు. 2003-2004 లో 8 వేల 686 కోట్ల 93 లక్షలు బారో చేశాము. దీంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 4 వేల 250 కోట్ల 87 లక్షలు. ఈ అయిదు సంవత్సరాల పీరియడ్‌ను కలిపితే బారో చేసిన మనీ 34 వేల 865 కోట్ల 11 లక్షలు. దీంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మాత్రం 15 వేల 853 కోట్ల 65 లక్షలు. పర్సెంటేజ్ వైజ్‌గా లెక్క వేస్తే 35.47%. మేము కూడా అప్పు తెచ్చాం . మీరు ఒక మాట అన్నారు చంద్రబాబు అప్పు తెచ్చినా గత ప్రభుత్వాలు చేస్తే వారిని ప్రజలు తిరస్కరించారు కదా వాళ్లు వెళ్లిపోయారు అన్నారు. ప్రభుత్వాలు మారినా చట్టాలు మారవు. చంద్రబాబు గారు చేసిన చట్టాలు ఇవ్వాల్టికి కూడా ఉన్నాయా లేదా? లేదంటే 1983 కి

ముందు కంటిన్యూవస్‌గా ఈ రాష్ట్రంలో 38 సంవత్సరాలు ఏకచత్రాధిపత్యంగా కాంగ్రెస్ చేసిన చట్టాలన్ని కాంగ్రెసేతర ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అనుసరించిందా లేదా? చట్టాలు ఉంటాయి, చట్టాలు మారవు, పద్ధతులు మారుతాయి. అందువల్లనే ఆ పద్ధతులలో ఉంటే ప్రజలు తిరస్కరించారని అన్నారు. అప్పట్లోనే నేను ఒక మాట అన్నాను అప్పు తెచ్చి పప్పుకూడు తినడం కాదు. లేదంటే కొంత మంది స్నేహితులు ఉత్సాహంగా ఫేస్ పౌడర్లు, స్నోలు కాదు అని అన్నారు. కొందరు దానికి అప్పట్లో ఆగ్రహించి మేము అలా చేస్తున్నామా అన్నారు. సరే ఓకే. నేను మార్పు గురించి చెబుతున్నాను. 2004-2005 లో రూ.7 వేల 622 కోట్ల 93 లక్షలు తెచ్చాం. దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.5 వేల 414 కోట్ల 23 లక్షలు. 2005-2006 లో రూ.4 వేల 14 కోట్ల 34 లక్షలు మాత్రం తీసుకువచ్చాం. దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.7 లక్షల 661 కోటి 68 లక్షలు. 2006-2007 లో రూ.5 వేల 13 కోట్ల 88 లక్షలు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.9 వేల 904 కోట్లు . 2007-2008 లో బారో చేసింది రూ.7 వేల 79 కోట్ల 38 లక్షలు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెట్టింది రూ.12 వేల 773 కోట్ల 94 లక్షలు. 2008-2009 కరెంట్ బడ్జెట్ ఇయర్‌లో ప్రొజెక్షన్ బారోయింగు రూ.9 వేల 705 కోట్ల 14 లక్షలు. మేము దీన్ని క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు ప్రొవైడ్ చేస్తున్నది ............

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, బారో చేసిన దాంట్లో ఎంత పర్సెంటేజ్ క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు ఖర్చు పెట్టారు. బారో చేసింది రూ.అయిదు వేల కోట్లు అంటే ఎక్స్‌పెండీచర్ రూ.పదకొండు కోట్లు అని చెబుతున్నారు. ఆ రకంగా కాదు ప్రాక్టికల్‌గా బారో చేసిన అమౌంట్ అందులో నుంచి రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ ఎంత? క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎంత? స్పష్టంగా ఒక వైట్ పేపర్ మాకు ఇస్తే we will be happy.

శ్రీ కె. రోశయ్య: అన్ని రికార్డులు నీ దగ్గర ఉన్నాయి. నేను చెప్పింది బారో చేసినటువంటి డబ్బు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద పెట్టిన ఖర్చు గతంలో ఉన్న అయిదు సంవత్సరాల పీరియడ్‌ను మేం ఇస్తున్నాము. మేం మొత్తం కూడా తెచ్చింది రూ.33 వేల 435 కోట్ల 67 లక్షలు బారో చేశాం . క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద ఖర్చు పెట్టింది రూ. 53 వేల 605 కోట్ల 69 లక్షలు. పర్సెంటేజ్ వైజ్‌గా లెక్క వేస్తే టి.డి.పి రెజ్యూమ్‌లో 45.47% అయితే మాది 160.32 % మా పద్ధతి ఇది. బారో చేసి క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద పెడతామా? అభివృద్ధి చెందే ఏ దేశమైనా ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా బారోయింగ్ లిమిట్ డెవలప్ కావాలి. కాని బారో చేసిన డబ్బును ఏ విధంగా ఇన్వెస్ట్ చేస్తారు అనేదే మనం ప్రధానంగా చూస్తాం .

అలాగే మేము భూములు అమ్మడానికి సంబంధించి కూడా ఒక మంచి సలహా చెప్పారు. ఇదివరలో ఉన్న చట్టాన్ని మీరు ఎందుకు అమలు చేయాలి, చంద్రబాబు కాలంలో చేసిన చట్టాన్ని మీరెందుకు అనుసరించాలని వారు ఒక మాట సూచించారు. When Sri N. Chandrababu Naidu was the Chief Minister, a G.O. Ms. No. 234 dtd. 04-05-1995 was issued "protection of the Government Lands and their proper utilization has been engaging the attention of the Government. Further, the Government lands in the state are being encroached and un-authorised lay-outs have come-up in various parts of the State without proper civic amenities. Considering the importance attached by the Government for protection of the valuable Government lands in the State and prevention of encroachments, it is felt desirable that in areas where there is a dire need for new housing colonies and civic facilities and whenever the Government lands which are not useful for the public purpose and free from encroachment, may be auctioned for housing or for any other purpose". అంటే ఈ జి.ఓను స్క్రాప్ చేయలేదు, కొన్ని మార్పు వచ్చు కాని స్క్రాప్ చేయలేదు. ఇదొక్కటే కాదు దీని తర్వాత 2002 లో కూడా ఒక జి.ఓను తీసుకువచ్చారు. అన్నింటికంటే గవర్నమెంటుకు ఉన్న ల్యాండ్ ప్రిజర్వ్ చేయాలనే సూత్రంలో రెండు అభిప్రాయాలు ఉన్నాయి. ఊర్కే ఎవరో అన్యాక్రాంతం చేస్తుంటేనో ఏదో కావాలని చేశారు. ఆనాడు వేరే దురుద్దేశ్యం అని కూడా నేను అనడం లేదు. కాని శాసన సభను రద్దు చేసి గవర్నమెంటు అథారిటీ లేకుండా కేర్ టేకర్ గవర్నమెంటుగా ఉన్నప్పుడు పెద్దలు నాగేశ్వర రావు గారు కాని నాగేశ్వర్ గారు కాని చుక్కా రామయ్య గారు కాని మీరు ఎవరైనా చెప్పండి నేను తెలుసుకుంటాను. కేర్ టేకర్ గవర్నమెంటు అంటే ఏమిటి?

సాధారణమైనటువంటి రొటీన్ వ్యవహారాలు చూడటం తప్ప పాలసీ డెసిషన్స్ తీసుకోరు కదా? కాని ఒక మార్నింగ్ క్యాబినెట్ సమావేశం పెట్టి ఒకానొక సంస్థకు గచ్చిబౌళిలో అయిదు వందల ఎకరాలు మామిళ్లపల్లిలో ఎకరం రూ.పాతికవేల చొప్పున .........

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఇది చాలా సార్లు వచ్చింది. మరి మీరు ఒక ఎకరాకు రూపాయి చొప్పున కూడా మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రాండిక్స్ కంపెనీకి అమ్మారు. ఎకరాకు రూపాయి అంటే ఈ ప్రపంచంలో ఎక్కడైనా ఆ రేటు ఉందా? వారు అమ్మినవి అయిదు శాతం అయితే మీరేమో రెండు వందల శాతం అమ్మేసి మొత్తం ఈ రాష్ట్రంలో ఉండేటటువంటి సంపదనంతా దోచుకుతినే పరిస్థితి వచ్చి ఈ రకంగా పాత దాని గురించి మాట్లాడి ఎక్కడో మేం ఒకటి చేశామని చెప్పి మీరు 90 చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: నేను అసలు వేటి జోలికి వెళ్లకుండా చాలా సింపుల్‌గా నాలుగు మాటలు చెప్పి దీని నీడ్ గురించి చెప్పి తమ ఆమోదం తీసుకోవాలని కోరుకున్నాను. కాని స్వతహాగా మీ అంతట మీరు కాదు పార్టీలో ఉండే నిర్ణయం ప్రకారంగా మీరు అంత ఫ్రీగా ఎట్లా ఆక్సెప్ట్ చేస్తాం కొన్నైనా చెప్పకపోతే ఎట్లా అని అవి, ఇవి అన్నారు. మీరు అన్న మాటకు జవాబు చెప్పడం నా బాధ్యత, మీ పట్ల ఉండేటటువంటి గౌరవం. పారిపోవడం మంచిదా? అందువల్ల ఇక లోతుకు వెళ్లను.

శ్రీ దాడి వీరభద్రరావు: ఈ రాష్ట్ర పరిస్థితి మీద డెఫినెట్‌గా ఏడవ తారీఖు వరకు రెండు రోజులు సభను ఎక్స్‌టెండ్ చేయండి. మనం మాట్లాడదాం. మాకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. మీరు ఒక్కరే మాట్లాడితే సరి కాదు. మేం కూడా వట్లాడతాం. ఆరు, ఏడు తారీఖులలో రెండు రోజులు సమావేశాలను పొడిగించండి. కేవలం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, మీరు చేసిన తప్పులు, మేం చేసిన తప్పులు చక్కగా ముచ్చటించుకుందాం రండి. రెండు రోజులు ఎక్స్‌టెండ్ చేయండి సార్. నేను చాలెంజ్ చేయడం లేదు. రెండు రోజులు చక్కగా మాట్లాడుకుందాం.

శ్రీ కె. రోశయ్య: వీరభద్రరావు గారు రెండు రోజులు మాట్లాడవలసిన పని లేదండి. రాబోయే నాలుగు నెలలు ఇవే విషయాలు మాట్లాడతారు కదా! అప్పుడే నేను ముఖ్యమంత్రిగా వచ్చేస్తున్నాను మీకు వరాలు ఇచ్చేస్తాను అని మీరు ఇప్పుడే చెబుతుంటిరి. నేను వీటి జోలికి వెళ్లి సమయాన్ని వృథా చేయదల్చుకోలేదు. నేను కోరేది ఒక్కటే మీరు ఏ బాధ్యత అయితే గవర్నమెంటుకు అప్పగించారో ఆ బాధ్యతలను సాధ్యమైనంత వరకు సమర్థవంతంగా నిర్వహించే ప్రయత్నం చేస్తాం. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద పెట్టి రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడేటటువంటిదే చేస్తాము. ఇది మనం చట్టాన్ని సవరించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం అనుమతి రావాలి. బహుశా పదహారవ తారీఖున కలకత్తాలో హర్షియన్ గుప్తాగారు అని ఉన్నారు మీలాగే ఆయన ఒక సీనియర్ ప్రొఫెసర్, మంచి ఆర్థిక మంత్రి కూడా. వారూ నేను మాట్లాడుకున్నాం. అన్ని రాష్ట్రాల ఫైనాన్స్ మినిస్టర్స్‌ను కలిసి ఒక్కొక్క రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితి ఏమిటి అని కేంద్రంలో ఉన్నటువంటి ఇబ్బంది వాళ్లకు కూడా చెబుతున్నారు. కలిసి కూర్చొని శర్మగారు చెప్పిన ఆలోచనలను కూడా కొందరు చెబుతున్నారు మాకైతే లేదు గాని మేం వారితో కలిసి మాట్లాడటానికి కూడా వెళుతున్నాం. నేను మిమ్మల్ని కోరేది మీరు ఈ బిల్లును ఆమోదించి నాకు పర్మిషన్ ఇస్తే సెలవు తీసుకుంటాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మంత్రిగారు ఇకపై భూములు అమ్మము, అవినీతిని అరికడతాము, కమీషన్లు తీసుకోము అనేటటువంటి మూడు హామీలు వారు ఇవ్వలేదు కాబట్టి మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తూ మా నిరసన తెలియబరుస్తున్నాం.

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2, 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2, 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

ii) **2008, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI P. LAXMAIAH (MINISTER FOR MAJOR IRRIGATION): Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Farmers" Management of Irrigation Systems (Amendment) Bill, 2008 be taken into consideration"

MR.CHAIRMAN: Motion moved. Now the Minister will explain about the salient features of the Bill.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఇది చాలా చిన్న సవరణ. ఆ సవరణ కూడా శాసన మండలి సభ్యులకు సంబంధించిన సవరణ. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాజెక్టు కమిటీలు అదే విధంగా మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్సు, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు దాదాపు రాష్ట్రంలోపట 23 మేజర్ ప్రాజెక్టు కమిటీసు, 60 మధ్య తరహా ప్రాజెక్టు కమిటీసు కూడా ఏర్పాటు చేశాం. దాంట్లో ఇప్పటికే గౌరవ శాసన సభ్యులకు పార్లమెంటు సభ్యులకు, జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులకు మెంబర్లుగా స్థానం కల్పించడం గత

సవరణ ద్వారా జరిగితే ఇప్పుడు శాసన మండలి ఏర్పడిన తర్వాత శాసన మండలి సభ్యులను కూడా ఈ పరిధిలోనికి తీసుకువచ్చే విధంగా ఈ సవరణ రూపొందిస్తున్నాం. ఈ సవరణ ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సాగు నీటి సంఘాలు ఈ మధ్య ఇటీవలి కాలంలో నిర్వీర్యం అయ్యేటటువంటి పరిస్థితులు వస్తున్నాయి. అందుచేత దయచేసి సాగునీటి సంఘాలను మరింత బలోపేతం చేసి ఆ సంఘాలకు తగినటువంటి ఆర్థిక స్థోమత కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

శ్రీ టి.జి.వి క్రిష్ణారెడ్డి: అధ్యక్షా, సంతోషం. మంత్రివర్యులు ఎమ్మెల్సీలను గుర్తించి సాగునీటి సంఘాలలో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఉన్నవారికి తోడుగా ఎమ్మెల్సీలను కూడా ప్రవేశపెట్టినందుకు, కాని మిగతా మంత్రి వర్యులకు కూడా విజ్ఞప్తి ఏమిటంటే వారి వారి ఆధీనంలో ఉన్నటువంటి కార్పోరేషన్స్‌కు కాని యూనివర్సిటీస్‌కు కాని లేదా టి.టి.డిలో కాని హాస్పటల్స్‌లో కాని మిగతా వాటన్నింటిలో కూడా ఎక్కడెక్కడైతే ఎమ్మెల్యేలను నామినేటెడ్‌గా ఉదహరించారో అక్కడ కూడా ఎమ్మెల్సీలను చేర్చేటందుకు తగిన అమెండుమెంట్లు తీసుకురావలసిందిగా మీ ద్వారా మిగతా మంత్రివర్యులందరినీ కోరుతూ, మేజర్ ఇరిగేషన్ మినిష్టర్ పొన్నాల లక్ష్మయ్య గారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, వారు ప్రస్తావించారు కాబట్టి ప్రభుత్వం తరఫున ఇప్పటికే దాదాపు 23 మేజర్ ప్రాజెక్టు కమిటీలు అదే విధంగా 323 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 8,028 మైనర్ వాటర్ ఇరిగేషన్ అసోసియేషన్స్ మొత్తం రాష్ట్రంలో 10,748 సంఘాలకు ఎన్నికలు జరిపాం . దాదాపు 80, 88% ఏకగ్రీవంగా ఎన్నికలు కూడా ఈ విషయంలో జరిగాయి. వీటిని బలోపేతం చేయడానికి శిక్షణా కార్యక్రమాలతోపాటు నీటిని సమర్థవంతంగా వాడుకునే విధానంతో పాటు, పంట మార్పిడి విధానాలతో పాటు, అధిక ఉత్పత్తి రావడానికి చేసే కార్యక్రమాలతో పాటు పెద్ద యెత్తున శిక్షణా కార్యక్రమాలు కూడా ఇందులో చూపించబడ్డాయి. ఆ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే మేజర్ ప్రాజెక్టులలో దాదాపు ఏడు ప్రాజెక్టులలో ఈ కమిటీ సమీక్షలు, సమావేశాలు కూడా జరిగాయి. దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం వీటిని బలోపేతం చేయడానికి, ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వాడుకోవడానికి ప్రత్యేకంగా మరమ్మత్తులకు గాని బలోపేతానికి గాని పెద్ద యెత్తున మొట్టమొదటి సారిగా నిధులు ఇచ్చే కార్యక్రమం కూడా చేస్తోంది. దీంట్లో భాగంగా ఈ వాటర్ సెస్ ద్వారా వచ్చిన ఆదాయం 2006-2007 సంవత్సరంలో రూ.67 కోట్లు , 2007-2008 లో రూ.75 కోట్లు, ఈ సంవత్సరం రూ.70 కోట్లు వస్తుందని అంచనా వేశాము. పూర్తి స్థాయిలో ఈ వసూళ్లు కనుక చేసినట్లైతే సుమారు రూ.200 కోట్ల వరకు వస్తుందని అంచనా. కాని పూర్తి స్థాయిలో ఈ రెవెన్యూ కలెక్టు కావడం లేదనే విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకువస్తూ ఈ సందర్భంలో ఈ సంఘాల ద్వారా ఉన్న నీటి వనరులు దాదాపు డెబ్భై లక్షల పైచిలుకు ఎకరాల ఆయకట్టు ఈ సంస్థల ఆధీనంలో ఉన్నందున దీన్ని మరింత పెద్ద ఎత్తున తీర్చి దిద్దడానికి మొట్ట మొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో ఈ సంవత్సరమే రూ.300 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడమే కాకుండా ఇప్పటి వరకు రూ.180 కోట్లు ఈ సంవత్సరం సాంక్షన్స్ ఇస్తూ రూ.130 కోట్ల పనులు కూడా పూర్తి అయినట్లుగా తెలియజేసుకుంటూ ఇంకా ఈ సంఘాలను బలోపేతం చేయడానికి ఇంకా ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కాకుండా ఈ కార్యక్రమాల మరమ్మత్తులను కూడా సవ్యంగా చేసే విధంగా చేసే ప్రక్రియలో శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయని తెలియజేసుకుంటున్నాను.

మ. 1.10

అందులో శాసన మండలి సభ్యులను కూడా భాగస్వామ్యులుగా చేస్తున్న సందర్భంలో ఈ సమీక్షా సమావేశాల్లో పాల్గొని, సరైన సూచనలిచ్చి, ఆచరణాత్మక కార్యక్రమాల్లో భాగం పంచుకునే విధంగా భాగస్వామ్యులను కమ్మని కోరుకుంటూ నేను ప్రవేశపెట్టిన సవరణను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తే మంచిదని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

(సభలో చప్పట్లు)

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 and 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2 and 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. LAXMAIAH: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

**అనధికార కార్యక్రమం**

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, ప్రైవేటు మెంబర్స్‌తో ఇంట్రడక్షన్ చెప్పించండి, తరువాత డిస్కషన్ పెట్టండి. లేకపోతే అన్యాయం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ చేరుపల్లి సీతారాములు గారు మాట్లాడండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ఈరోజు బాబ్లీ ప్రాజెక్టుపైన మహారాష్ట్ర ప్రభుత్వం సుమారు పన్నెండు ప్రాజెక్టులు నిర్మించి, మన రాష్ట్రానికి, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి రావల్సిన నీటిని రాకుండా చేసే ప్రయత్నం జరుగుతున్న విషయం మీకందరికి తెలుసు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలని గతంలో అఖిల పక్షం కూడా ఢిల్లీ వెళ్లి భారత ప్రధాన మంత్రి గారితో పాటు మిగిలిన అందరిని కలిసి మాట్లాడి వచ్చారు. అదే విధంగా సుప్రీమ్ కోర్టుకు వెళ్లడం కూడా జరిగింది. సుప్రీమ్ కోర్టు స్పష్టంగా బాబ్లీ ప్రాజెక్టు వద్ద గేట్ల నిర్మాణాన్ని ఆపాలని స్టే కూడా ఇవ్వడం జరిగింది. కానీ మహారాష్ట్ర ప్రభుత్వం మాత్రం మన

రాష్ట్రానికి, ముఖ్యంగా తెలంగాణా జిల్లాలకు నీళ్లు రాకుండా అడ్డు పడే విధంగా సుప్రీమ్ కోర్టు నిర్ణయానికి విరుద్ధంగా కూడా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణపు పనులు చేపట్టడం జరిగింది. ఆ నిర్మాణపు పనులను ఆపాలని, మన రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతానికి నీటి విషయంలో అన్యాయాన్ని అరికట్టాలని తమరి ద్వారా ఈ సభ తీర్మానం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అదే విధంగా నా తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

"బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా, కేంద్ర జలసంఘం అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ లోని వెనుకబడిన జిల్లాలకు చెందిన రైతాంగానికి, ప్రజలకు ముప్పువాటిల్లే విధంగా మహారాష్ట్ర ప్రభుత్వంచే ప్రాజెక్టుల అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది".

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, శ్రీ చేరుపల్లి సీతారాములు గారు చేసిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

## <u>లఘు చర్చ</u>

## <u>విద్యార్థులకు ఉపకార వేతనాల బట్వాడా, ఫీజు, మెస్ చార్జీల మారు చెల్లింపు గురించి (కొనసాగింపు)</u>

MR. CHAIRMAN: Reply to the short notice discussion by the Minister for Minorites Welfare.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ (అల్ప సంఖ్యాక వర్గ సంక్షేమ శాఖ మంత్రి): అధ్యక్షా, తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీస్ మరియు డిసెబుల్డ్ వెల్ఫేర్ శాఖలపై గత మూడు రోజులుగా జరిగిన చర్చలో తమరి అనుమతితో ఈ రోజు మైనారిటీస్ సంక్షేమంపై ఐదు నిమిషాల వ్యవధిలో క్లుప్తంగా ప్రభుత్వం తరుపున ప్రసంగించవలసిందిగా నా గౌరవ విప్ గారు సూచించారు. సభలో గౌరవ సభ్యులు గత మూడు రోజులుగా సంక్షేమ బాటపై చాలా విలువైన సూచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నేను మైనారిటీస్ సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలను సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. గౌరవ సభ్యులు, శ్రీ సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ మైనారిటీస్ ఫ్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను రాష్ట్రంలో మైనారిటీస్ విద్యార్థులకు చాలా బాగా అందుతున్నాయని ప్రభుత్వానికి వారు కితాబు ఇచ్చినందుకు, ముఖ్యంగా వారికి సభాముఖంగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరి కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ మైనారిటీస్ విద్యార్థులకు కంప్యూటర్ విద్యకు సంబంధించి ఐ.ఇ.జి. మీద కొన్ని సూచనలు చేశారు. అందుకు వారికి కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్పుల విషయానికొస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతుల వారికి మాత్రమే ఇస్తుండడం చాలా సంవత్సరాల నుండి వస్తున్న ఆచారమే. అదే క్రమంలో మైనారిటీస్ విద్యార్థులకు కొంత శాతం మేరకే స్కాలర్‌షిప్పులు వచ్చేవి. కానీ దేశంలోని అన్ని రాష్ట్రాలకు భిన్నంగా మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మైనారిటీస్ సంక్షేమానికి అందులో మైనారిటీస్ విద్యార్థులకు ఫ్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్, ఫీజు రీ ఎంబర్స్‌మెంటు అందించడమనేది జరుగుతున్నది. ఈ విధానం, కేవలం ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే జరుగుతున్నదని మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గత ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు స్కాలర్ షిప్పు బడ్జెట్ కేవలం రూ.3.80 కోట్లు అంటే దాదాపు నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే వుండేది. ఆ కాలంలో విద్యార్థికి సగటున రూ.50/- లేక రూ.100/- మాత్రమే స్కాలర్‌షిప్పు రూపంలో దక్కేది. కానీ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో మైనారిటీస్ సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ విషయానికొస్తే, 2005-06 సంవత్సరంలో గతంలో నాలుగు కోట్ల రూపాయలున్నదాన్ని బడ్జెట్‌లో పది కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. 2006-07 సంవత్సరంలో రూ.43.00 కోట్లకు, 2007-08 సంవత్సరానికి రూ.69.00 కోట్లు, 2008-09 ప్రస్తుత సంవత్సరం బడ్జెటును ఏకంగా రూ.90.00 కోట్లకు పెంచడం జరిగిందని సభకు మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. బడ్జెట్ రూ.90.00 కోట్లకు పెంచిన తరువాత ఈ

మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు గతంలో వున్న స్కాలర్‌షిప్పుల విషయంలో ఆదాయపరిమితి రూ.33,000/-లు వున్న దాన్ని రూ.1.00 లక్షకుపెంచి, లక్ష లోపల ఆదాయం వున్న ప్రతి విద్యార్థికి మేలు జరగాలని నిర్ణయం తీసుకోవడం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారని నేను సభకు తెలియజేస్తున్నాను. పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం విద్యార్థులకు అందజేసిన స్కాలర్‌షిప్పు వివరాలను సభ దృష్టికి తీసుకురాదలచాను. 2007 సంవత్సరానికి గానూ, ప్రీ మెట్రిక్‌కు సంబంధించి రాష్ట్రం మొత్తంలో 2,12,854 మంది విద్యార్థులకు రూ.13.99 కోట్లు, లక్ష రూపాయల ఆదాయం వరకు వున్న విద్యార్థులకు ప్రయోజనం కల్పించే విధంగా ఈ సంవత్సరం మొత్తం అర్హతపొందిన 2,20,000 మంది విద్యార్థులకు గానూ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పు మొత్తం రూ.14.59 కోట్లు, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల విషయానికొస్తే, రాష్ట్రం మొత్తంలో 90,000 మంది విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.20.00 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగింది. కానీ, ఈ సంవత్సరం 2008-09కి గానూ, మొత్తం 1,64,000 మంది విద్యార్థులకు గానూ, రూ. 51.00 లక్షలు ఇవ్వడం జరిగింది. మొత్తం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ద్వారా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పుకు సంబంధించి ఈ సంవత్సరం 5,90,894 మంది విద్యార్థులకు రూ. 30.00 కోట్లు, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుకు సంబంధించి మొత్తం 1,81,000 మంది విద్యార్థులకు గాను రూ.55.00 కోట్లు, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ విషయానికొస్తే రూ. 1.22 కోట్లు, మొత్తం స్కాలర్‌షిప్పు అందిన లెక్కలను చూస్తే రూ.208.76 కోట్ల రూపాయలు మైనారిటీస్ విద్యార్థులకు అందించడం జరిగింది. గత ప్రభుత్వాల కాలంలో మొత్తం మైనారిటీస్ సంక్షేమానికి బడ్జెట్‌లో అందు నిమిత్తమై కేటాయించిన మొత్తం రూ. 95.00 కోట్లు అయితే, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆదాయ పరిమితిని లక్ష రూపాయలకు పెంచి, ఆ బడ్జెట్ మొత్తాన్ని 110 శాతం మేరకు పెంచడం జరిగిందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంటే 110 శాతమంటే రూ.95.00 కోట్లకు గానూ ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 209.00 కోట్లకు పెంచడం జరిగింది.

గౌరవ సభ్యురాలు, డా.మసాల పద్మజ గారు మాట్లాడుతూ స్కాలర్‌షిప్పు నిధులు పూర్తిగా విడుదల కాలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. మైనారిటీ సంక్షేమానికి సంబంధించి బడ్జెట్ నిధుల్లో 50 శాతం మేరకు నిధులు ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్పుల విషయానికొస్తే వాటిని మూడు విడతలుగా వారికి అందించడం జరుగుతోంది. వివరాల్లోకి వెళితే, నవంబర్ నెల 11వ తేదిన స్వాతంత్ర్య పోరాటం చేసినటువంటి మహా గొప్ప నాయకుడైన శ్రీ మౌలాన అబ్దుల్ కలం ఆజాద్ గారి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఆన్ లైన్ పద్ధతిన స్కాలర్‌షిప్పులు అందించడం జరుగుతోంది. ఆన్‌లైన్ స్కాలర్‌షిప్పులను విద్యార్థులకు మూడు విడతలుగా ప్రభుత్వం అందిస్తున్నది. అందులో భాగంగా మొదటి విడత నవంబర్ నెల 11వ తేదీన, రెండవ విడత 2009 జనవరి మాసం నందు మరియు మూడవ విడత స్కాలర్‌షిప్పులను మార్చి నెలలో విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మ. 1.20 & 1.30

ఈ మూడు ఇన్‌స్టాల్‌మెంట్లలో మొదటిది ఆన్‌లైన్‌లో వెళ్ళిపోయింది. మీరు ఒకసారి కర్నూలులో వెరిఫికేషన్ చెయ్యండి. స్కాలర్‌షిప్స్ విద్యార్థులకు అందుతున్నదా లేదా అని. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో సహా ఈ రోజు 1 లక్షా 81 వేలు విద్యార్థులకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌తో సహా ఫీజు రీ-ఎంబర్స్‌మెంట్ చేస్తున్నాం. ఫీజు రీ-ఎంబర్స్‌మెంట్ భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదు. కేవలం క్రిందటి సంవత్సరం గౌ. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో మొదలు పెట్టి రూ.10,000 వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అనుకున్నాం. కానీ ఈ సంవత్సరం రూ.10,000 కాకుండా, పూర్తి ఫీజు ఎలా ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు ఇస్తున్నామో, అదే విధంగా సోషల్ వెల్ఫేర్‌తో సమానంగా జీ.వో. ఇవ్వడం కూడా జరిగింది. దానివల్ల ఈ రోజు రూ. 122 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నాం. ఈ విధంగా భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదు. ఇది ఒక్కటే రాష్ట్రం.

(సభలో హర్షధ్వానాలు)

ఉదాహరణగా మెడికల్ కాలేజీలో 55 వేల రూపాయల ఫీజు. టోటల్ ఫీజు మేమే కడుతున్నాం. ఇంజనీరింగ్‌లో రూ.30 వేలు, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ., బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, ఆల్ రీసెర్చ్ కోర్సెస్ టోటల్ ఫీజు గవర్నమెంటే కడుతోంది. ఇలాంటి స్కీం భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఎక్కడా లేదు. కొన్ని రాష్ట్రాలలో ఉన్నా కూడా, కేంద్ర ప్రభుత్వంలో ఉన్నా కూడా దానికి ఆ ఫీజు మళ్ళీ చెల్లించాలి. ఇదేమో గ్రాంట్ మళ్ళీ చెల్లించేది లేదు. రిటన్ ఇచ్చేది లేదు. మీకొక ఫిగర్ చెపుతాను సంతోషపడాలి, ఆశ్చర్యపడాలి. ఏమిటంటే భారతదేశంలో ఇప్పుడు ఇంజనీరింగ్ సీట్స్ టోటల్ దేశంలో మైనారిటీస్‌కి సంబంధించి 16 వేల సీట్లు ఉన్నాయి. యూ.పి.లాంటి పెద్ద రాష్ట్రంలో 22,200. బీహార్ లాంటి పెద్ద రాష్ట్రంలో కేవలం 800. బెంగాల్ లాంటి రాష్ట్రంలో కేవలం 1,200. కర్ణాటకలో – 5,000; తమిళనాడులో – 2,500. అన్ని రాష్ట్రాలలో కలిపితే భారతదేశంలో ముస్లిమ్సు, మైనారిటీస్ ఇంజనీరింగ్ సీట్లు 16,000 సీట్లు ఉన్నాయి. కానీ మన రాష్ట్రానికి వచ్చేవరకు 4 % రిజర్వేషన్‌తో 4,500 మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ సీట్లు వస్తున్నాయి. దానితో సహా మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్, కాలేజీల్లో 12,000 సీట్లతో, ఈ రోజు 18,000 సీట్లకు ఇవాళ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంటే, ఫ్రీ ఎడ్యుకేషన్. కేవలం రూ.700 లకే ఇంజనీర్‌ని చేసిన ఘనత కేవలం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారికే దక్కుతుంది. హోల్ కంట్రీ పుట్ టు గెదర్ ఓన్లీ 16000 అయితే, కేవలం ఆంధ్రప్రదేశ్ ఒకటే రాష్ట్రం ఈవేళ 18,000 ఇంజనీర్స్‌కు మనం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం.

అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో మైనారిటీస్‌లో మంచిర్యాలలో ఎప్పుడూ 20 శాతం కంటే ఎక్కువ సీట్లు విద్యార్థులు రారు. మైనారిటీ పేరు మీద మైనారిటీ విద్యార్థులకు ఇవ్వడం లేదని కంప్లైంట్లు. బోధన్, ఖమ్మం లాంటి చాలా కాలేజీలలో మైనారిటీ విద్యార్థులు లేరనీ, నాన్ మైనారిటీ విద్యార్థులను వాళ్లు చేర్చుకోవడం లేదు. ఈ సంవత్సరం 100 శాతం మైనారిటీస్ విద్యార్థులకు సీటు దొరికింది, ఎందుకంటే మైనారిటీ విద్యార్థులకు ఫీజు అంతా ప్రభుత్వమే చెల్లిస్తున్నది. ఇవాళ ఒక 122 కోట్ల రూపాయలు కేవలం ఫీజు, మిగిలిన 80 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాము. మొత్తం 202 కోట్ల రూపాయలు మనము స్కాలర్‌షిప్ ఫీజు చెల్లించే గొప్ప కార్యక్రమమే కాకుండా, మనము మైనారిటీ విద్యార్థులకు ఐ.టి. ట్రైనింగ్ ఇవ్వాలి. హజ్ హౌస్‌లో ట్రైనింగ్ పెట్టాం. నాలుగు చోట్ల ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు ఐ.టి. ట్రైనింగ్ ఇవ్వడం, అలాంటి చాలా కార్యక్రమాలు మైనారిటీ స్కాలర్‌షిప్స్ విద్యారంగంలో చేస్తున్నాము.

నేను గౌరవ సభ్యులకు చెప్పేదేమంటే మా ఆన్‌లైన్ నెంబర్ బయట బుక్స్‌లో కూడా పెట్టాము. మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఉర్దూ మరియు తెలుగు భాషలు. ఇంకా ఇంగ్లీష్ ప్రింట్ కాలేదు. ఈ రెండు భాషలు ఉన్నాయి. దాంట్లో మేం నెంబర్ కూడా ఇవ్వడం జరిగింది. మీరు ఆ నెంబర్‌లో ప్రెస్ చేసి చూడవచ్చు. ఎంతమంది విద్యార్థులకు మేం స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము? Per day disbursement ఎంత జరుగుతున్నది? ఒకవేళ కొంచెం ఇబ్బంది ఉంటే తప్పకుండా నా దృష్టికి తీసుకురండి. మాకు సహకారం ఇవ్వండి. ఇంకా మీ దగ్గర ఏమైనా ఆలోచనలు, సూచనలు ఉంటే ఇవ్వండి. మనం కలసికట్టుగా చేద్దాం.

దేశంలో ఏ రాష్ట్రాలలో కూడా జరగని డెవలప్‌మెంట్ కార్యక్రమం మైనారిటీస్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారి ఆదేశాల వల్ల జరుగుతోంది. ఒకటే అర్థం చేసుకోండి. టి.డి.పి హయాంలో కేవలం 4 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఈ రోజు 209 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్. ఎంత వ్యత్యాసం ఉందో చూడండి. ఇలాంటి డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేశాం. గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సూచనలు అన్నీ వ్రాసుకొని డిపార్ట్‌మెంట్ వైజ్‌గా ఇంకా

ఇంకా ఈ డిపార్ట్‌మెంట్ ద్వారా విద్యార్థులకు సక్రమంగా సరైన సమయంలో ఈ స్కాలర్ షిప్స్ గానీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందేటట్లు చేస్తానని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి :- అధ్యక్షా, ఇప్పటికే ఈ డిస్కషన్ 3 రోజులు అయిపోయింది. ఇవాళ 5 నిమిషాలలో నలుగురు మంత్రులు. క్లారిఫికేషన్స్ ఇస్తే సరిపోతుంది.

جناب الطاف حیدر رضوی: چیرمین صاحب! پچھلی مرتبہ Fees Reimbursement کے تعلق سے جو doubt تھا، اس سلسلہ میں منسٹر صاحب سے میں ایک چھوٹا سا clarification چاہتا ہوں۔ Private Colleges جو Professional Colleges ہیں، ان میں بعض جگہ طلباء کی یہ شکایت ہے کہ انہیں امتحانات میں بیٹھنے نہیں دیا گیا ہے، اور ان کو ہال ٹکٹس نہیں دیے گئے۔ کالج کے management سے یہ پتہ چلا کہ reimbursement میں بعض جگہ کچھ تاخیر ہو رہی ہے۔ تو اس تعلق سے کیا منسٹر صاحب کوئی نوٹفکیشن جاری کر رہے ہیں جس میں طلباء کو امتحانات میں بیٹھنے کی اجازت دی جائے گی۔ گورنمنٹ کے commitment کے مطابق تاخیری سے کیوں نہ ہو، وہ fees reimbursement کرے گی، لیکن طلباء کا تعلیمی سال خراب ہونے کا جو اندیشہ ہے، اس کو دور کرنے کے لئے منسٹر صاحب کیا کریں گے، میں یہ جاننا چاہتا ہوں۔

(మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

శ్రీ చుక్కారామయ్య :-అధ్యక్షా, మీరు స్కాలర్ షిప్స్ పెట్టినందుకు చాలా అభినందనలు. కానీ నా ప్రశ్న ఏమిటంటే క్రమక్రమంగా మైనారిటీ స్టూడెంట్స్ తక్కువ అయిపోతున్నారు. ఈ 10 సంవత్సరముల లోపల ఏ ప్రొఫెషనల్ కాలేజీలలో అంటే మెడికల్ కాలేజీలలో ఎంతమంది ఉన్నారు, ఇంజనీరింగ్ కాలేజీలలో ఎంతమంది ఉన్నారు అనేది ఒక వైట్ పేపర్ మా ముందు, ప్రవేశపెట్టవలసిందని మైనారిటీ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం :- అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి నిన్న మీరు ప్రవేశపెట్టినప్పుడు మంత్రిగారు చెప్పినదాంట్లో బెస్ట్ స్కూల్స్ పథకం క్రింద చాలా మంది పిల్లలని ప్రైవేటు స్కూళ్ళల్లో గవర్నమెంట్ స్కూల్ పిల్లలని తీసుకువెళ్ళి చేరుస్తున్నారు. ఈ బెస్ట్ స్కూల్స్ పేరుతో ఉన్నటువంటి స్కూళ్ళకి ఇందులో బెస్ట్‌నెస్ ఏమీ లేదు? మేనేజ్ చేసుకుని లోకల్‌గా ఉన్న డీ.ఈ.ఓ.లని ఆ లిస్ట్‌లో వ్రాయించుకుని పరమ నాసి రకమైన చదువుని చెప్పడానికి మన దగ్గర పిల్లవాడికి 16వేల రూపాయలు కట్టించుకుని, వాళ్ళు అన్యాయం చేస్తున్నారు. ఇందులో మైనారిటీ పిల్లలు, ఎస్.టి. పిల్లలు అందరూ తీవ్రమైన అన్యాయానికి గురౌతున్నారు. ఆ రకమైనటువంటి స్కూళ్ళని ఎంపిక చేసే ప్రక్రియ ఏమిటి? అక్కడకి పంపించేటటువంటి పిల్లల యొక్క అకడమిక్ స్థాయి ఏ రకంగా ఉంది? వాళ్ళు ఏం చెబుతున్నారు అని పరిశీలించడానికి ఉన్నటువంటి వ్యవస్థ ఏమిటి? డబ్బులు వాళ్ళకి ఇచ్చేసి వాళ్ళని పంపించెయ్యడమా! గవర్నమెంట్ స్కూళ్ళలో బాగా చదువుకున్నటువంటి పిల్లలని ఉన్నట్టుండి సాయంత్రానికి వచ్చి కిడ్నాప్ చేసినట్టుగా ఎత్తుకువెళ్ళే పథకంలాంటిదిగా దీనిని ఉపయోగించుకుంటున్నారా? మనం డబ్బులు అయితే వాళ్ళకి పే చేస్తున్నాం కానీ, వాళ్ళు దానిని ఏ రకంగా వాడుతున్నారు? ఆ పిల్లలని ఏ రకంగా చూస్తున్నారు? చాలా ఘోరంగా ఆ పిల్లలని దూరంగా కూర్చో పెడుతున్నారు? మిగతా పిల్లలకంటే వేరుగా చూస్తున్నారు. ఎస్.సి., ఎస్.టి.లని ఎగతాళి చేస్తున్నారు. ఆ రకంగా వాళ్ళని అలా చేస్తుంటే వారి గురించి పట్టించుకునేటటువంటి వ్యవస్థ మాత్రం మన దగ్గర లేదు. దయ ఉంచి మంత్రిగారు అటువంటి వ్యవస్థ మీద కూడా మాట్లాడమని, వివరణ ఇవ్వమని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు :- అధ్యక్షా, మీ ద్వారా బీ.సీ. వెల్ఫేర్ మినిస్టర్ గారిని అడిగేది, బీ.సి. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇచ్చింది. సంతోషం. కానీ గుంటూరు జిల్లాలో అనేక డిగ్రీ కళాశాలల్లో బీ.సీ. విద్యార్థులకు ఫీజులు వసూలు చేశారు. వారికి తిరిగి ఇప్పించడంలో అక్కడ ఉన్న యంత్రాంగం విఫలమైంది. అది మీ దృష్టికి వచ్చిందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం 2006-07 సంవత్సరంలో 120 సమీకృత సంక్షేమ వసతి గృహాలు నిర్మిస్తామని చెప్పారు. 2007-08 సంవత్సరంలో 240 సమీకృత సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంటే ఇంతవరకు 360 సంక్షేమ సమీకృత హాస్టళ్ళని ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీంట్లో ఎన్ని ఇప్పటి వరకు నిర్మాణం చేశారు?

మొత్తం 5,324 ఎస్.సి, ఎస్.టి, బి.సి., హాస్టళ్ళలో 1,900 హాస్టళ్లు ప్రైవేటు బిల్డింగ్స్‌లో ఉన్నాయి. నాకు తెలిసిన సమాచారం ప్రకారం ఇంతవరకు ఒక సంవత్సరం నుంచి రెంట్ పే చెయ్యలేదు. విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కరెంటు బిల్లు కూడా కట్టిన పరిస్థితి లేదు. వీటన్నింటికీ బిల్లులు కట్టారా? కరెంటు బిల్లులు కట్టారా? రెంట్ కట్టారా? కట్టకపోతే ఎంత బకాయిలు ఉన్నాయి? కట్టకపోతే ఎంత సమయం లోపల కడతారు?

నిత్యావసర వస్తువుల ధరలు 300 శాతం పెరిగాయి. వీళ్లు మాత్రం మెస్ ఛార్జీలు 30 శాతం మాత్రమే పెంచారు. వీటికి అదనంగా పెంచే ఉద్దేశ్యం ప్రభుత్వం దృష్టిలో ఏమైనా ఉందా?

ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు సరికొత్త పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉండేందుకు బుక్ బ్యాంక్ పథకం ఒకటి పెట్టారు. దీనివల్ల ఒక్క పిల్లవాడు కూడా లబ్ధి పొందని మాట వాస్తవమా, కాదా?

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు :- అధ్యక్షా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి బాలికల ఎడ్యుకేషన్‌లో కొంచెం వెనుకబడిన మాట వాస్తవం. దానిని డెవలప్ చెయ్యడం కోసం ఈ సంక్షేమ హాస్టల్స్ ఏవైతే ఉన్నాయో ఏ.పి. రెసిడెన్షియల్ కానీ, ఎస్.సి. సొసైటీ నుంచి కానీ, ట్రైబల్ నుంచి బాలికలకు సంబంధించి అందరి శాఖల మంత్రులకు ప్రత్యేకించి బాలికలకు తీసుకునేటటువంటి సంక్షేమం కోసం మాకు ప్రయారిటీ ఎక్కువగా ఇవ్వాలని కోరుతున్నాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా స్కాలర్ షిప్‌లు ఇవ్వడం అనేటటువంటిది చాలా సంతోషించదగ్గ విషయం. మైనారిటీ దాంట్లో కూడా ఎంకరేజ్ చేసి స్కాలర్ షిప్‌లు ఇస్తామన్నారు. చిక్కొచ్చిన విషయం ఏమిటంటే స్కూళ్ళలో కానీ, కాలేజీల్లో కానీ టీచర్లు, లెక్చరర్ల కొరత తీవ్రంగా ఉంది అని చెప్పి నేను మంత్రిగారి దృష్టికి చాలా సార్లు తీసుకు వచ్చాను. ముఖ్యంగా లెక్కలు, సైన్సు టీచర్లు. అలాగే లెక్చరర్లలో కూడా కొరత ఉంది. స్కాలర్ షిప్‌లు ఇచ్చేది పిల్లలు కాలేజీలకు, బడులకు వచ్చి బాగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతోనే స్కాలర్‌షిప్‌లూ అవీ ఇస్తున్నాం. కానీ టీచర్లు లేకపోతే స్కాలర్ షిప్‌లు ఇచ్చి మనం ఆశించిన ప్రయోజనాన్ని పొందలేమనే ఉద్దేశ్యంతోనే మీ ద్వారా మంత్రిగారి ముందుకు తీసుకు వస్తున్నాను. స్టాఫ్‌ని సమకూర్చవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ :- అధ్యక్షా, మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్ గారికి చెప్పేది, సచార్ కమిటీ రిపోర్టులో స్పష్టంగా చెప్పింది హయ్యర్ లెవెల్స్ ఆఫ్ గవర్నమెంట్ అంటే సివిల్ సర్వీసెస్ గానీ, బ్యాంకింగ్ సర్వీసెస్ గాని. స్టేట్ లెవెల్ సర్వీసెస్‌లో ముస్లిం

యువత పార్టిసిపేషన్ చాలా తక్కువగా ఉంది. పాపులేషన్‌లో 12 శాతం ఉంటే ఈ ఎడ్యుకేషన్‌లో 4 శాతం కూడా లేదు. అందువల్ల వీటిని పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు కేటాయిస్తోంది. నిధుల కొరత లేదు. కానీ దురదృష్ట వశాత్తు గ్రౌండ్ లెవెల్లో సరిగా ఇంప్లిమెంట్ కావడం లేదు. ఈ మైనారిటీ కోచింగ్ సెంటర్స్‌లో ఎన్‌రోల్‌మెంట్ లేదు. నేను హైదరాబాద్‌లో ఉన్నటువంటి మైనారిటీ కోచింగ్ సెంటర్లో పాఠాలు చెప్పే టీచర్‌గా చెపుతున్నాను. అక్కడ ఎన్‌రోల్‌మెంట్ లేదు. సరైన శిక్షణ లేదు. ట్రైనింగ్ లేదు. అవకాశం లేదు. అక్కడ పాపం, ఎడ్యుకేషన్ పరంగా ముస్లిం యూత్ పెరుగుతున్నారు. గుంటూరులో కూడా అదే పరిస్థితి. చాలా చోట్ల అదే పరిస్థితి. సరైనటువంటి మేనేజ్‌మెంట్ లేదు. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో నిధులు పెడుతున్నారు. ఫండ్స్ స్కేర్సిటీ ఎక్కడా కూడా లేదు. అయినప్పటికీ దానిని ఇంప్లిమెంట్ చేయడానికి కొద్దిగా కష్టపడితే ప్రభుత్వం పెట్టేటటువంటి ఖర్చు నిజంగా ఉపయోగంగా ఉంటుంది. వారు గవర్నమెంట్ సర్వీసుల్లోకి వస్తారు. ఇప్పటికీ ముస్లిం యూత్ అత్యధికంగా ఇన్‌ఫార్మల్ సెక్టారులో అసంఘటిత రంగంలో ఉన్నారు. అందుకు కృషి చేయవలసిందిగా మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్‌ని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి :- 10వ తరగతి ఫీజులు కట్టేటప్పుడు 12,000 రూపాయల నుంచి లక్ష రూపాయలు చెయ్యాలనేటటువంటి ప్రతిపాదన అంగీకరించకుండా బలవంతంగా ఫీజులు కట్టించుకున్నారు. ఆ బలవంతంగా కట్టించిన ఫీజులు వైట్ కార్డ్ హోల్డర్స్ అందరికీ, అన్ని డిపార్ట్‌మెంట్స్ వాళ్ళకి మీరు రిఫండ్ చేస్తారా!

جناب محمد علی شبیر: جناب رضوی صاحب نے سوال کیا کہ کچھ کالجس حکومت کے احکامات کے خلاف طلباء سے فیس طلب کر رہے ہیں، اور نہ دینے کی صورت میں امتحانات میں بٹھانے سے انکار کر رہے ہیں۔ اس طرح کے کچھ cases گذشتہ بھی ہمارے پاس آئے۔ ہم نے یونیورسٹیز سے لیٹرس دلوائے، پھر اس کے بعد Higher Education Department سے دلوائے، اور اب ہم نے 11.11.2008 سے طلباء کو فیس دینا بھی شروع کردیا ہے۔ اگر آپ کے پاس کوئی specific case ہو، جس میں کوئی کالج والے حکومت کے احکامات کی خلاف ورزی کر رہے ہیں، تو ہم ضرور اس کالج کے خلاف ایکشن لیں گے، اور طلباء کو امتحانات میں بٹھائیں گے، اور ان کی فیس پوری ادا کریں گے۔

నాగేశ్వర్ గారూ, మాకు బ్రహ్మాండమైన సజెషన్ ఇచ్చినారు. **I respect** మీ సజెషన్‌కి. మనం ఇప్పుడు హయ్యర్ ఎడ్యుకేషన్‌కి **especially** మెడిసిన్ మరియు ఇంజనీరింగ్‌లో కంఫర్టబుల్‌గా 4 శాతం రిజర్వేషన్‌లో మైనారిటీ విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో విద్యార్థులకు ఫీజులు ఇస్తున్నాం. ఈ సారి సంఖ్య చాలా పెరిగింది. క్రిందటి సంవత్సరం 6 వేలు ఉంటే, ఈసారి 18 వేలు ఉన్నారు. కానీ ఐ.ఏ.ఎస్, ఐ.పీ.ఎస్. లాంటి సర్వీసుల్లో వాళ్ళ సంఖ్య పెరగలేదు. సెంటర్స్ కూడా ఉన్నాయి. చాలా బాగా చెబుతున్నారు. మీతో నేను పర్సనల్‌గా కూర్చొని, ఎందుకంటే మీరు వాళ్ళ సబ్జెక్ట్‌కి సంబంధించి లెక్చరర్‌గా, ప్రొఫెసర్‌గా మాట్లాడుతున్నారు. నేను మీ సజెషన్స్‌తో, ఏ విధంగా డెవలప్ చేయగలుగుతాము అనేది చూస్తాము. విద్యార్థులకు ఎన్‌రోల్ చేసి, ఈ రంగంలో కూడా తీసుకువచ్చేందుకు ఏమైనా ప్రయత్నాలు ఉంటే నేను తప్పనిసరిగా మీతో కోఆర్డినేషన్ చేసుకుని, మీ సలహాలు, ఇంకా ఇతరుల సలహాలు తీసుకుని ఈ రంగంలో కూడా కొంచెం ముందుకు వెళ్ళేటందుకు ప్రయత్నం చేస్తానని కూడా గౌరవ మిత్రులకు తెలియజేసున్నాను. ఇంకా వేరే మిత్రులు కూడా చెప్పినారు, ఎవరెవరు డబ్బులు తీసుకున్నారో అనేది. కొంతమంది 12 వేలు, ఒక లక్ష, కట్టేరని, అలాగే సర్టిఫికేట్లు లేట్‌గా సబ్‌మిట్ చేశారని. వాళ్ళకి డెఫినెట్‌గా రిటన్ ఇప్పిస్తాం. ఎందుకంటే ఇండివిడ్యువల్‌గా విద్యార్థి కాలేజీ మేనేజ్‌మెంట్‌కు ఫీజు పోయినపుడు ఆ విద్యార్థులు కంప్లైంట్ చేస్తే డబ్బులు ఒకే రోజు ఫుల్ ఎమౌంట్ ఇవ్వడం లేదు. వన్ థర్డ్ మేం ఇస్తున్నాం. కొన్ని డిపార్ట్‌మెంట్లు 50 శాతం ఇస్తున్నారు. అలాంటి చోట సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్ మేం పట్టుకొని అలాంటి విద్యార్థులకు వాళ్ళకు ఫీజు కట్టిన డబ్బులు ఎంతైతే ఉన్నదో అది రిటన్ ఇప్పించే ప్రయత్నం చేస్తానని కూడా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య :- నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు.

మ. 1.40

శ్రీ ఎమ్. ముఖేష్ గౌడ్ (వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి): అధ్యక్షా, గత రెండు రోజుల నుండి ఈ సబ్జక్టుపై 14 మంది సభ్యులు మాట్లాడడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ బి. మోహన్‌రెడ్డి : మైనారిటీ కాలేజీల్లో లెక్చరర్స్ లేరు. బి.సి.వెల్ఫేర్ మంత్రి గారు ఎట్లా సమాధానం చెపుతారు.

శ్రీ ఎమ్. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, గత మూడు రోజులుగా వారు మాట్లాడుతుంటే మేము విన్నాము. ఈ రోజు పూర్తి స్థాయిలో సమాధానం చెపుతాము. రాష్ట్రంలో బి.సి. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీ ఇంబర్స్ మెంట్, మెస్ ఛార్జీల కోసం గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల వారి సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పమనండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాబట్టి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి.

శ్రీ ఎమ్. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, అడిగిన దానికే కాదు. ఈ రోజు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని బి.సి.లకు స్కాలర్‌షిప్స్‌ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది.

(అంతరాయం)

ఆ ప్రభుత్వం చేసిన దానికి, మా ప్రభుత్వం చేసిన దానికి వ్యత్యాసం చెపుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : వారు ప్రశ్నలు అడిగారు. వాటికి సమాధానం చెప్పండి లేకపోతే కూర్చోండి.

శ్రీ ఎమ్. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, వారు మూడు రోజుల నుండి మాట్లాడారు. ప్రభుత్వం చేసిన పథకాల గురించి చెప్పాలి కదా. వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : కూర్చోండి. మినిస్టర్ ట్రైబల్ వెల్ఫేర్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (గిరిజన సంక్షేమ శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బాలసుబ్రహ్మణ్యం 'బెస్ట్ అవేలబుల్ స్కూల్స్'లో ఎక్కడ పడితే అక్కడ చేర్పించుకొంటున్నారని చెప్పారు. సరైన పద్ధతిలో జరగడం లేదని, డబ్బులు తీసుకొంటున్నారని అన్నారు. దీనికి ఒక పద్ధతి ఉంది. కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ ఉంటుంది. దాంట్లో డి.ఇ.ఓ. తదితరులు సభ్యులుగా ఉంటారు. వారు ఒక ఎగ్జామినేషన్‌ని పెట్టి, మెరిట్ కల్గిన విద్యార్థులను సెలక్ట్ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న స్కూల్స్‌లో, ఏ స్కూల్ అయితే బాగుందో ఆ స్కూల్‌ని మాత్రమే సెలక్ట్ చేస్తున్నారు. అటువంటి స్కూల్స్‌నే పంపిస్తారు.

రఘునాథరెడ్డి గారు మాట్లాడుతూ, పాఠశాలలకు బిల్డింగ్స్ లేవని, అద్దె భవనాల్లో నడుస్తున్నట్లు చెప్పారు. ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో 1302 ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. అందు 1083 గవర్నమెంట్ బిల్డింగ్స్‌లో ఉన్నాయి. మిగతా 91 మంజూరు చేశాము. పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మా దగ్గర కరెంటు బిల్స్ గానీ, రెంట్ గాని అప్ టు డేట్‌గా ఇస్తున్నాము. ఎక్కడైనా ఇవ్వలేదని స్పెసిఫిక్‌గా చెపితే 24 గంటల్లో చెల్లిస్తాము. చుక్కా రామయ్య గారు ఫర్నిచర్ లేదని చెప్పారు. రూ.8.32కోట్లని ఫర్నీచర్ నిమిత్తం కేటాయించాము. ఈ నెలలో టెండర్లను పిలుస్తున్నాము. మార్చి లోపు ఫర్నీచర్ కొని, వచ్చే విద్యా సంవత్సరానికి ఫేజ్డ్ మ్యానర్‌లో ఇస్తామని తెలియజేస్తున్నాను. జనరేటర్ల గురించి చెప్పారు. మా దగ్గర అన్ని చోట్లా జనరేటర్స్ ఉన్నాయి. రామిరెడ్డి గారు ఫీజు రీఫండ్ చేయాల్సిందిగా కోరారు. మా దగ్గర వారు కట్టుకొనే పద్ధతి లేదు, రిఫండ్ చేసే పద్ధతి లేదు. అంతా మేమే కడుతున్నాము. మోహన్ రెడ్డి గారు లెక్చరర్ల గురించి చెప్పారు. లెక్చరర్ల సమస్యల మా దగ్గర లేదు. ఎక్కడైనా ఖాళీగా ఉంటే గెస్ట్ లెక్చరర్స్‌ని పెట్టి, కాంట్రాక్ట్ లెక్చరర్లను పెట్టి సక్రమంగా చదువు సాగే విధంగా చర్యలు తీసుకొంటున్నాము.

శ్రీమతి పద్మజ గారు మాట్లాడుతూ, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం లేదని అన్నారు. అది కరెక్టు కాదు. ఇప్పటి వరకు 23 జిల్లాల్లో రూ.63.55లక్షలు రిలీజ్ చేశాము. ప్రత్యేకంగా, రెనెవల్ స్టూడెంట్స్‌కి రూ. 48 కోట్ల 31లక్షల48వేలు ఇప్పటికే 76063 మంది పిల్లలకు పంపిణీ చేశాము. ఫ్రెషర్స్‌కి ఆన్‌లైన్ కార్యక్రమం జరుగుతోంది. 86వేల మంది పిల్లల పేర్లను ఆన్‌లైన్ చేయడం జరిగింది. నాలుగు వేల మంది పిల్లలకు పేమెంట్ చేయడం జరిగింది. మిగతా వాటిని కూడా చేస్తాము. సర్వర్ యాక్సెప్ట్ చేయడం లేదు. అందువల్ల కొంత డిలే జరుగుతోంది. ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలనే ఆన్‌లైన్ సిస్టమ్ గవర్నమెంట్ పెట్టిందని తెలియజేస్తున్నాను. అనంతపూర్‌లో ఇప్పటికే ఒక కోటి 63లక్షల రూపాయలను రిలీజ్ చేయడం జరిగింది. అందు 94లక్షల74వేల రూపాయలు, 19937 మందికి పంపిణీ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని కూడా సభ్యురాలు అన్నారు. అది కరెక్టు కాదు. 2003-04వ సంవత్సరం నుండి నేటికి 48వేల పైచిలుకు విద్యార్థుల సంఖ్య పెరిగింది. బోగస్ విద్యార్థుల సంఖ్య తగ్గించినా, ఇంత మంది పిల్లల సంఖ్య పెరిగిందని తెలియజేస్తున్నాను. సమయం లేదు, కాబట్టి మిగతా విషయాల్లోకి పోవడం లేదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మోహన్‌రెడ్డి గారు లెక్చరర్ల గురించి చెప్పారు. కొన్ని కాలేజీల్లో మ్యాథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్ లెక్చరర్ల కొరత ఉంది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వీటి విషయంలో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పర్మిషన్ ఇవ్వాలి. లెక్చరర్లు లేకపోతే ఇబ్బంది అవుతుంది. ప్రభుత్వ పరిశీలనలో ఈ విషయం ఉంది. ఇప్పుడు డి.ఎస్.సి. ద్వారా టీచర్ల రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. చుక్కా రామయ్య గారు ఇంతకు ముందు మీరు చెప్పింది నాకు సరిగా అర్థం కాలేదు. మరో మారు చెపితే బాగుంటుంది.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఎమ్‌సెట్ పరీక్షకు మైనారిటీ విద్యార్థులు ఎంతమంది హాజరౌతున్నారని చూస్తే చాలా తక్కువ మంది విద్యార్థులు హాజరౌతున్నట్లు తెలిసింది. పది సంవత్సరాల నుండి ఎంత మంది మైనారిటీ విద్యార్థులు ఎమ్‌సెట్ పరీక్షకు హాజరయ్యారు. ఆ సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : ఆ వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. అయినా, నా దగ్గర ఉన్న సమాచారం ఇస్తాను. ఎమ్‌సెట్‌లో పోయిన సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య కేవలం ఇంజనీరింగ్‌లో ఆరు వేల మంది అడ్మిషన్స్ తీసుకొన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్ మరియు ఒక లక్ష రూపాయల కంటే ఇన్‌కం తక్కువ ఉన్న వారికి, ఎలిజిబిలిటీ ఇవ్వడం వల్ల ఇంజనీరింగ్ కాలేజీల్లో, మెడికల్ కాలేజీల్లో నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వడం వల్ల 188 స్టూడెంట్స్ అడ్మిషన్స్ తీసుకొన్నారు. మిగిలిన మైనారిటీ కాలేజీలన్నీ కలిపి 300లకు పైన విద్యార్థులకు ఎలిజిబిలిటీ వస్తుంది. సెంట్రల్ సర్వీసెస్‌లో తక్కువ ఉన్నాయి. కాబట్టి, Other professional courses లో గవర్నమెంట్ ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వడం వల్ల, ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్ చేయడం, ఈ రెంటి వల్ల వచ్చింది. మీరు చెప్పిన అంశాలపై నేను వ్రాసి వేరే సందర్భంలో మీకు అందజేస్తాను.

మ. 1.50

శ్రీ చుక్కా రామయ్య : మైనారిటీ మేనేజ్‌మెంట్ మైనారిటీ విద్యార్థులకు ఇవ్వడం లేదు. ఈ కాలేజీల్లో మైనారిటీ విద్యార్థులు ఎంత మంది ఉన్నారు?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : ఈ క్వశ్చన్‌కి అది సంబంధం లేదు. తరువాత ఇస్తాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : రామయ్యగార్ని పిలిచి మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : సరే. మాట్లాడతాను.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : అధ్యక్షా, గత మూడు రోజులుగా మేము మాట్లాడిన అంశాలపై మంత్రులు సమాధానం చెప్పడం లేదు. కేవలం నేడు మాట్లాడిన వారి ప్రశ్నలకే సమాధానాలు చెప్పేస్తే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : సభ అంతా ఆ విధంగానే అంగీకరించింది.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి) : అధ్యక్షా, బెస్ట్ అవేలబుల్ స్కూల్స్‌లో అడ్మిషన్స్ ప్రాతిపదిక ఏమిటని అడిగారు. ఈ స్కూల్స్‌లో అడ్మిషన్స్‌కి డిస్ట్రిక్ట్ లెవల్లో ఒక కమిటి ఉంది. దానికి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. డి.ఇ.ఓ. ఒక మెంబర్‌గా, జాయింట్ డైరెక్టర్ లేదా డెప్యూటి డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ లెవల్లో మెంబర్‌గా ఉంటారు. స్టేట్ లెవల్లో అయితే, కమీషనర్ సోషల్ వెల్ఫేర్, డైరెక్టర్ బి.సి. వెల్ఫేర్, డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్, సెక్రెటరీ, సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వారు కమిటి మెంబర్స్‌గా ఉంటారు. బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ జిల్లాలో 90శాతం పాస్ పర్సంటేజీ, గత ఐదు సంవత్సరాల ఉండి ఏ స్కూల్ అయితే 50 శాతం ఫస్ట్ క్లాస్ వచ్చేవో అటువంటి స్కూల్స్‌ని బెస్ట్ అవేలబుల్ స్కూల్స్‌గా నిర్ణయిస్తున్నాము. మన రాష్ట్రంలో కమిటి ఓరల్ మరియు రిటెన్ టెస్ట్‌ని కండక్స్ చేసి అడ్మిషన్స్ పారదర్శకంగా జరుపుతున్నాయనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

డైట్ ఛార్జెస్ విషయానికి వస్తే, వారు ఆరోపించినట్లు డైట్ ఛార్జీలు 30 శాతం కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి రాగానే మొట్టమొదటగా 20 శాతం పెంచారు. ఈ పెంపు ఏడు సంవత్సరాల తరువాత జరిగింది. మళ్లీ గత సంవత్సరం 30 శాతం నుండి 40 శాతానికి పెంచారు. మొత్తం 65 శాతం డెయిట్ ఛార్జీలను పెంచారు. దయచేసి ఈ విషయాలను సభ్యులు తెలుసుకోవాలని తెలియజేస్తున్నాను.

ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ విషయానికి వస్తే, 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ ఉన్నాయి. ఒక్కొక్కటి రూ. ఒక కోటి58లక్షలతో ఈ హాస్టల్స్‌ని మంజూరు చేయడం జరిగింది. 48 హాస్టల్స్‌లో కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీలు పురోగతిలో ఉన్నాయి. 68 హాస్టల్స్‌కి సంబంధించి టెండర్స్ ఫైనలైజేషన్ స్టేజ్‌లో ఉన్నాయి. లేట్ కావడానికి కారణం ఐదారు పర్యాయాలు టెండర్లను పిలిచినా కొన్ని ప్రాంతాల్లో టెండర్స్ వేసే వారు లేకపోవడం వల్ల ఆ ప్యాకేజీని కూడా తీసేశాము. చాలా హయ్యస్ట్ రేట్‌ని వారు కోట్ చేయడం వల్ల, ముఖ్యమంత్రి గారు వారికి ఇవ్వడానికి వీల్లేదని తిరస్కరించారు. మరలా టెండర్లను పిలిచాము. అవి ఫైనల్ స్టేజ్‌లో ఉన్నాయి. ఒక నాలుగింటికి సైట్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఆ నాలుగింటికి సైట్స్ ఐడెంటిఫై చేస్తున్నాము. మొత్తం 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ కి గాను 48 గ్రౌండ్ అయ్యాయి. 68 టెండర్ ఫైనలైజేషన్ స్టేజ్‌లో ఉన్నాయి. అవి కంప్లీట్ కాలేదు. ప్రోగ్రెస్‌లో ఉన్నాయని చెపుతున్నాను.

పదవతరగతి ఎగ్జామినేషన్ ఫీజు విషయం అడిగారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వైట్ కార్డ్ హోల్డర్స్‌కి రూ.75 వేల ఆదాయ పరిమితి, గ్రామీణ ప్రాంతాల్లో 60వేల రూపాయల ఆదాయ పరిమితి వారికి పరీక్ష ఫీజు ఎగ్జంప్షన్ ఇవ్వాలని file is under circulation. త్వరగా దాన్ని క్లియర్ చేయాల్సిన అవసరం ఉంది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ కి ఫైల్ వెళ్లింది. అది రాగానే దానిపైన చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెపుతున్నాము. ప్రయత్నం చేస్తామని చెపుతున్నాను. 12వేలు ఇన్‌కం పెంచడానికి ఫైలు సర్క్యులేషన్‌లో ఉంది.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : ఆల్‌రెడీ చెల్లించిన వారికి ఇస్తారా?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : పరిశీలన చేస్తాము. అన్ని సంక్షేమ హాస్టళ్లలో జనరేటర్లు కావాలని గౌరవ పెద్దలు రామయ్య గారు చెప్పారు. నాన్ కన్వెన్షనల్ ఎనర్జీని పట్టణ ప్రాంతాల్లో ఉన్న వసతి గృహాల్లో ఉపయోగించాలని చెప్పారు. ఒక పైలెట్ స్కీమ్‌గా తీసుకొని, మొట్ట మొదటగా రిమోట్ హాస్టళ్లలో తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రపోజల్స్ కూడా వచ్చాయి. నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ ఎం.డి. గారు, అవి ఎంత వరకు ఉపయోగపడతాయో ఎగ్జామిన్ చేయమని పంపించడం జరిగింది. ఎంత కాలం ఉపయోగపడతాయి, వీటికి సంబంధించిన రేటుని ఫిక్స్ చేసే తదితర విషయాలపై పంపించాము. అవి రాగానే పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని కొన్ని హాస్టల్స్‌లో ఈ సంవత్సరమే పెట్టాలన్న ఆలోచనకూడా ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఒక కమిట్‌మెంట్‌తో సాంఘీక సంక్షేమ శాఖ ప్రయత్నం చేస్తున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. DY.CHAIRMAN: Now ,the House is adjourned to meet again at 10 a.m. on Friday the 5th December 2008.

(Then the House adjourned at 1.55 P.M to meet again at 10 A.M. on Friday the 5th December 2008).